PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 45 సంచిక : 28 | విజయవాడ, శుక్రవారం 29 ఆగస్టు 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 29 August 2025 | Rs

గొర్రెలు, మేకల పెంపకందారుల కోసం

సామాజిక రక్షణ చట్టం అవసరం

- రాష్ట్ర బడ్జెట్‌లో రూ.10 వేల కోట్లు కేటాయించాలి
- జిఎంపిఎస్ రాష్ట్ర మహాసభ తీర్మానం
- రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుగా శ్రీరామ్, వెంకటరావు 3

విశాఖలో కబడ్డీ కూత

- ప్రొ కబడ్డీ సీజన్-12 ప్రారంభం నేటినుంచే..
- తెలుగు టైటాన్స్ × తమిళ్ తలైవాస్ మ్యాచ్‌తో షురూ 8

హైడ్రో ప్రాజెక్టు రద్దు చేయాలంటూ

కదంతొక్కిన ఆదివాసీలు

- బతుకులు జలసమాధి చేయొద్దంటూ భారీ ర్యాలీ, బహిరంగ సభ, తీర్మానం
- గిరిజనుల ఆందోళనతో ప్రజాభిప్రాయ సేకరణ సభను వాయిదా వేసిన ప్రభుత్వం 3

భారీ ర్యాలీలో పాల్గొన్న ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు సురేంద్ర, గంగరాజు, బాలదేవ్, ప్రజాప్రతినిధులు, ఆదివాసీలు

బషీర్‌బాగ్ విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభలో ప్రతిజ్ఞ చేస్తున్న వి.శ్రీనివాసరావు, కె.రామకృష్ణ, సిహెచ్.బాబూరావు, తదితర వామపక్ష నేతలు 2

బషీర్‌బాగ్ అమరుల స్ఫూర్తితో

విద్యుత్ ఉద్యమాలు

ట్రంప్ టారిఫ్‌లతో విలవిల

- రూ. 4 లక్షల కోట్ల ఎగుమతులపై ప్రభావం
- అమెరికా నుంచి నిలిచిపోయిన ఆర్డర్లు
- ఆగిన వస్త్ర పరిశ్రమ ఉత్పత్తి
- ప్రమాదంలో నాలుగు లక్షల ఉద్యోగాలు
- దిక్కుతోచని స్థితిలో రొయ్య రైతులు
- ఇది మేల్కొలుపు కావాలి : రఘురాం రాజన్

ప్రజాశక్తి - బిజినెస్ డెస్క్

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఏకపక్షంగా విధించిన అదనపు టారీఫ్‌ల ప్రభావం దేశంపై తీవ్రంగా పడుతోంది. బుధవారం ఉదయం నుండి 50 శాతం టారీఫ్‌లు అమలులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఆ టారీఫ్‌లు అమలులోకి వచ్చిన 24 గంటల్లోనే (గురువారం ఉదయానికి) అనేక రంగాలు తీవ్ర కుదుపునకు గురయ్యాయి. టెక్స్‌టైల్, ఆభరణాలు, ఆటోమొబైల్, సముద్ర ఉత్పత్తులు, ఫర్నీచర్, తోలు, సిరామిక్స్, కెమికల్స్, కార్పెట్స్ తదితర రంగాలకు మన దేశం నుండి ఎగుమతులు నిలిచిపోయాయి ఈ రంగాలకు అమెరికా నుండి ఆర్డర్లు నిలిచిపోయినట్లు సమాచారం. గురువారం సాయంత్రానికి గుజరాత్ సూరత్, తిరుప్పూర్, నోయిడాలోని వస్త్ర పరిశ్రమలలో ఉత్పత్తి ఆగిపోయింది. అభరణాలు, వజ్రాల తయారీదారులు నిలిచిపోయిన స్టాక్ విక్రయాలపై దృష్టి పెట్టడంతో తాత్కాలికంగా తయారీని తగ్గించారు. ప్రత్యామ్నాయ మార్కెట్లు చూడాలని ఈ రంగాలకు చెందిన వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇదే మాదిరి పరిస్థితి మరికొద్దిరోజులు కొనసాగితే దేశ వ్యాప్తంగా మూడు లక్షలమంది ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదముందని అంచనా! కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ వర్గాలు వెల్లడించిన సమాచారం మేరకు అధిక టారిఫ్‌లతో 48.2 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.4 లక్షల కోట్ల) విలువైన ఎగుమతులపై ప్రభావం పడింది. రోజులు గడిచే కొద్ది ఇది మరింతగా పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ పరిస్తితి భారత్‌కు మేల్కొలుపు కావాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) మాజీ గవర్నర్ రఘురాం రాజన్ అన్నారు. "ఏ ఒక్క వాణిజ్య భాగస్వామిపైనా ఎక్కువగా ఆధారపడ కూడదు. అమెరికా వాణిజ్యం, పెట్టుబడులు, ఫైనాన్స్ అన్నింటినీ ఆయుధంగా మలుచుకుంటోంది." అని ఆయన అన్నారు.

రంగం	ఉద్యోగ నష్టాలు..
టెక్స్‌టైల్, అప్పారెల్	1,50,000
రత్నాలు, అభరణాలు	1,00,000
తోలు, పాదరక్షలు	50,000
సముద్ర ఉత్పత్తులు	30,000
వాహన పరికరాలు	40,000
కెమికల్స్, సిరామిక్స్ తదితర	30,000
మొత్తం	4,00,000

రొయ్యలపై 60శాతం..

రొయ్యలపై ట్రంప్ అదనంగా 50 శితం టారీఫ్ విధిస్తే ఆచరణలో అది 60శాతానికి చేరింది. 50 శాతం టారిఫ్‌లకు అదనంగా 5.76 శాతం కౌంటర్‌వెయిలింగ్ డ్యూటీ, 3.96 శాతం యాంటీ డంపింగ్ డ్యూటీలు చెల్లించాల్సి ఉండటమే దీనికి కారణం. రాష్ట్రంలో ఈ రంగంపై 40 లక్షల మందిదాకా ఆధారపడి ఉన్నారు. దేశం మొత్తంలో 241 అక్వా ఎగుమతిదారులుంటే.. అందులో 171 మంది ఆంధ్రలోనే ఉన్నారు. అమెరికా టారిఫ్‌లతో పెట్టుబడి కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేదని వీరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యామ్నాయం చూపాలని, దేశీయ వినియోగం పెంచేలా చర్యలు తీసుకోవాలని వీరు కోరుతున్నారు.

వస్త్రపరిశ్రమపై తీవ్ర ప్రభావం

అధిక టారిఫ్‌లు వస్త్ర పరిశ్రమపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ప్రధానమంత్రి మోడీ సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. వస్త్ర పరిశ్రమ హబ్‌లుగా ఉన్న తిరుప్పూర్, సూరత్, నోయిడాలోని ఎగుమతి ఆధారిత టెక్స్‌టైల్, అప్పారెల్ యూనిట్లలో వాటి యాజమాన్యాలు తయారీని నిలిపివేశాయి. అమెరికాలో భారత ఉత్పత్తులు పోటీపడే పరిస్థితి లేదని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఐఇఒ) అభిప్రాయపడింది. భారతదేశ ఎగుమతుల అవకాశాలను ఇకపై వియత్నాం, బంగ్లాదేశ్ వంటి దేశాలు దక్కించుకోవచ్చని పేర్కొంది. భారత టెక్స్‌టైల్ ఎగుమతుల్లో మూడో వంతు ఒక్క అమెరికాకు వెళు తున్నాయి. అధిక టారిఫ్‌లు దాదాపు రూ.72వేల కోట్ల విలువ చేసే ఎగుమతులపై ప్రభావం చూపాయి.

భారత వాణిజ్యం - టారీఫ్‌ల కాటు

ఉత్పత్తులు	భారత ఎగుమతుల్లో అమెరికా వాటా	అమెరికా మొత్తం దిగుమతుల్లో భారతదేశం వాటా	సుంకం మినహాయింపు	ఎగుమతులపై ప్రభావం	ప్రభావం బిలియన్ డాలర్లలో
మూలధన వస్తువులు	18%	2%	No	అధిక	12
వస్త్రాలు	28%	9%	No	మధ్యస్థం	6
రత్నాలు, ఆభరణాలు	31%	13%	No	మధ్యస్థం	5
ఫార్మా స్యూటికల్స్	36%	6%	Yes	తక్కువ	0
స్మార్ట్ ఫోన్లు	33%	6%	Yes	తక్కువ	0
కెమికల్స్	14%	3%	No	అధిక	8
ఆహారం, పానియాలు	11%	2%	No	అధిక	6
ఆయిల్, గ్యాస్	6%	1%	Yes	తక్కువ	0
ఆటో	12%	1%	No	అధిక	4
ఇతరాలు	NA	NA		మధ్యస్థం	7
మొత్తం	18%	3%		మధ్యస్థం	48

డైమాండ్ పాలిషర్ల ఆదాయం 30 శాతం పతనం : క్రిసిల్

ట్రంప్ టారిఫ్‌లతో భారతీయ డైమండ్ పాలిషర్ల ఆదాయం 28-30 శాతం మిగతా 7లో

తక్షణమే ఉల్లి కొనుగోళ్లు

క్వింటా రూ.1200కు కొనాలని సిఎం ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రైతుల నుంచి ఉల్లి పంటను తక్షణమే కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్వింటా రూ.1,200 చొప్పున కొనుగోలు చేయాలన్నారు. ఉల్లి రైతులకు నష్టం రాకుండా చూడాలని, మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ నుంచి ఆ నష్టాన్ని భరించాలని చెప్పారు. కమ్యూనిటీ హాళ్లను అద్దెకు తీసుకుని పంటను ఆరబెట్టాలన్నారు. ఆరబెట్టిన ఉల్లిని రైతు బాజార్లకు తరలించి వినియోగదారులకు అందుబాటులోకి తేవాలన్నారు. ఉల్లికి రేటు వచ్చేంత వరకూ కమ్యూనిటీ హాళ్లలో నిల్వ చేసేందుకు రైతులకు అవకాశం కల్పించాలన్నారు. రైతులు నష్టపోకుండా, వినియోగదారులు ఇబ్బందిపడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని పంటల ధరల స్థిరీకరణ కోసం వేర్ హౌసింగ్ సదుపాయం కల్పించాలన్నారు. రాష్ట్రంలో ఉల్లి పంట దెబ్బతిన్న కారణంగా, మహారాష్ట్ర పంట ఎక్కువగా ఉన్న కారణంగా ధరల విషయంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు అధికారులు సిఎంకు వివరించారు. వచ్చే పది రోజుల్లో 5 వేల మెట్రిక్ టన్నుల ఉల్లి పంట చేతికి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్రంలో రైతు బజార్ల సంఖ్యను పెంచేందుకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. వీటిని మరింత అభివృద్ధి చేయాలన్నారు. మార్కెట్ యార్డుల్లోని 2 నుంచి 3 ఎకరాల భూమిని వినియోగించుకుని కొత్తగా ఆధునిక రైతు బజార్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మార్కెట్ యార్డుల్లో వేర్ హౌసింగ్, కోల్డ్ చైన్‌లను కూడా ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాల న్నారు. రైతులకు, వినియోగదారులకు ఉపయోగపడేలా మార్కెట్ యార్డ్ స్థలాలు వినియోగించాలని, ధరల నియంత్రణకు, ద్రవ్యోల్బణం పెరగకుండా ఈ చర్యలు ఉపకరిస్తాయని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మిన్నెపాలిస్ కేథలిక్ స్కూల్‌లో దుండగుడి కాల్పులు

- ఇద్దరు చిన్నారులు మృతి, నిందితుడు కూడా..

వాషింగ్టన్: అమెరికాలో మరోసారి కాల్పుల ఘటన కలకలం సృష్టించింది. మిన్నెసోటా మినియాపొలిస్‌లో ఓ క్యాథలిక్ స్కూల్‌లో జరిగిన కాల్పుల్లో ఇద్దరు చిన్నారులు మరణించారు. మరో 17 మందికి గాయాలు కాగా.. వారిలో 14 మంది పిల్లలున్నట్లు అధికారులు చెప్పారు. కాల్పులకు పాల్పడిన 23 ఏళ్ల యువకుడు కూడా హతమైనట్లు పోలీసులు తెలిపారు. స్కూల్ ప్రారంభమైన మూడోరోజే ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. ఆయుధాలతో స్కూలు వచ్చిన నిందితుడు విద్యార్థులు ప్రార్థన చేస్తుండగా చర్చి కిటికీల గుండా విచక్షణా రహితంగా కాల్పులు జరిపాడని పోలీసులు తెలిపారు. నిందితుడిని రాబిన్ వెస్ట్‌మ్యాన్‌గా గుర్తించినట్లు పేర్కొన్నారు. కాల్పులకు మూడు తుపాకులు వినియోగించాడని, వాటిని చట్టబద్ధంగానే కొనుగోలు చేశాడని వెల్లడించారు. అతనికి ఎలాంటి క్రిమినల్ చరిత్ర లేదన్నారు. కాల్పులకు గల కారణాలు ఇంకా తెలియరాలేదని, ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

తెలంగాణలో వర్షబీభత్సం

- ఉమ్మడి మెదక్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలు అతలాకుతలం
- కామారెడ్డిలో ఒక అంతస్తు ఎత్తులో వరద నీటి ప్రవాహం
- వరదలకు పది మంది మృతి!
- ప్రభావిత జిల్లాల్లో సిఎం ఏరియల్ సర్వే
- రంగంలోకి ఇండియన్ ఎయిర్ ఫోర్స్, ఆర్మీ

కామారెడ్డి జిల్లాలో వర్ష బీభత్సం

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

తెలంగాణలో వర్షం బీభత్సం సృష్టించింది. భారీ వర్షాలు, వరదలకు ఉత్తర తెలంగాణ జిల్లాలు నీట మునిగాయి. ఉమ్మడి మెదక్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలు అతలాకుతలమయ్యాయి. భారీ వర్షాల వల్ల పది మంది వరకు చనిపోయి ఉండొచ్చని, మరణాలపై ఇంకా స్పష్టత రాలేదని తెలంగాణ డిజిపి జితేందర్ తెలిపారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై పూర్తి అప్రమత్తంగా ఉన్నట్టు చెప్పారు. ఇప్పటి వరకు వరదల్లో చిక్కుకున్న దాదాపు రెండు వేల మందిని రక్షించినట్టు చెప్పారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్, ఆర్మీ సాయంతో రెండు హెలికాప్టర్ల ద్వారా బాధితులను రక్షించినట్టు ఆయన వివరించారు. రెండు వేల మంది సిబ్బందితో ఎన్‌డిఆర్‌ఎఫ్ ఏర్పాటు చేసి రెస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. సహాయక చర్యల కోసం డయల్ 100కు కాల్ చేయాలని సూచించారు. వరద ఉధృతికి రహదారులు కొట్టుకుపోయాయి. వరి, మొక్కజొన్న, పత్తి పంటలలు నీటి మునిగాయి. పలు ఇళ్లు నేలమట్టమయ్యాయి. మెదక్ జిల్లా హవేళీఘన్‌పూర్ మండలంలో వరదల్లో చిక్కి బెస్త సత్యనారాయణ (35), దామరంచ యాదాగౌడ్ (30) మృతి చెందారు. నందిగామలో కోళ్ల ఫారంలోకి నీరు చేరి పది వేల కోళ్లు మృత్యువాత పడ్డాయి. కామారెడ్డిలో ఒక అంతస్తు ఎత్తులో వరద నీరు ప్రవహించింది. ప్రాణాలు అరచేతిలో పట్టుకొని ఉన్నపళాన ఇళ్లు వదిలేసి ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. ఈ జిల్లాలోని రాజంపేట్‌లో వరద ప్రవాహానికి ఇంటిగోడ కూలి డాక్టర్ మృతి చెందారు. పలు కాలనీల్లో భవనాలు ఒక అంతస్తు వరకు నీట మునగడంతో మిగతా 7లో

డిఎస్సీ నియామక ప్రక్రియలో

గందరగోళం

- సెలక్షన్ జాబితా లేకుండానే సర్టిఫికేట్ల వెరిఫికేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

డిఎస్‌సి నియామక ప్రక్రియలో గందరగోళం నెలకొంది. రిజర్వేషన్ వర్గాల వారీగా కటాఫ్, రోస్టర్ ప్రకారం సెలక్షన్ లిస్ట్ ప్రకటించకపోవడం దీనికి కారణం. ఇప్పటి వరకు నిర్వహించిన వివిధ డిఎస్‌సిలలో వీటి ప్రకటన తరువాతే కౌన్సిలింగ్ ద్వారా నియామక ప్రక్రియ చేపట్టేవారు. ఇప్పుడు దానికి భిన్నంగా వ్యవహరిస్తుంటం చర్చనీయాం శంగా మారింది. పారదర్శకతను పాటించడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. కేవలం మెరిట్ జాబితా ప్రకారంగా మాత్రమే అభ్యర్థులకు కాల్ లెటర్లతో పాటు సర్టిఫికేట్ల వెరిఫికేషన్ కూడా నిర్వహిస్తున్నారు. దీంతో రోస్టర్ కటాఫ్ మార్కులు తెలియక అభ్యర్థులు ఆందోళన పడుతున్నారు. ఓపెన్ కేటగిరిలో, ఇతర రిజర్వేషన్ కేటగిరిల్లోని రిజర్వేషన్ అభ్యర్థులకు ఎంతవరకు పిలిచారో అనే సమాచారాన్ని అధికారులు గోప్యంగా ఉంచుతున్నారు. మెరిట్ జాబితాలో మార్కులలో ముందున్న అభ్యర్థుల కంటే వెనుక ఉన్న వారికి కాల్ లెటర్లు వెళ్లాయి. దీంతో ఎవరూ ఏ పోస్టులకు ఎంపికయ్యారు, ఏవరూ అనర్హత సాధించారో అనే సమాచారాన్ని తెలియ దడం లేదు. .సెలక్షన్ లిస్ట్ ప్రకటించక పోవడం, 77 జివో ప్రకారం రిజర్వేషన్లు పాటించక పోవడం, కేటగిరీ వారీగా కటాఫ్ మార్కులను కూడా పాఠశాల విద్యాశాఖ ప్రకటించకపోవడంతో నియామక ప్రక్రియపై అభ్యర్థుల్లో అనుమానాలు నెలకొన్నాయి. సెలక్షన్ లిస్ట్‌తో పాటు ఆయా కేటగిరీల వారీగా అన్ని సబ్జెక్టులకు కటాఫ్ మార్కుల జాబితాలను బహిర్గతం చేయాలని ఎపిటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి హృదయరాజు, చిరంజీవి రాష్ట్రప్రభుత్వాన్ని కోరారు.

సర్టిఫికేట్ల వెరిఫికేషన్ ముగిసే సమయంలో కాల్ లెటర్లు

అభ్యర్థులకు గురువారం సర్టిఫికేట్ల వెరిఫికేషన్ నిర్వహించిన పాఠశాల విద్యాశాఖ అందరికీ కాల్ లెటర్లను విడుదల చేయలేదు. ఈ నెల 26వ తేది నుంచి సుమారు 12వేల మందికే కాల్ లెటర్లు వారి వ్యక్తిగత లాగిన్‌లో పొందుపరిచింది. మిగిలిన వారి కాల్ లెటర్లను పొందుపరచలేదు. ఉర్దూ బాషా అభ్యర్థులకు కాల్ లెటర్లను అందించలేదు. దీంతో అభ్యర్థులంతా ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం సుమారు 4వేల మందికి కాల్ లెటర్లను వెబ్‌సైట్‌లో ఉంచామని మెగా డిఎస్సి-2025 కన్వీనర్ ఎస్వి కృష్ణారెడ్డి వెల్లడించారు. ఈ అభ్యర్థులకు శుక్రవారం కూడా సర్టిఫికేట్ల వెరిఫికేషన్ ఉంటుందని చెప్పారు.

సర్టిఫికేట్లు అందక నష్టపోతున్న అభ్యర్థులు

బిఇడి చివరి సంవత్సరం చదువుతున్న అభ్యర్థు లు కూడా కొంతమందికి డిఎస్సికి మిగతా 7లో

మహారాష్ట్ర-ఛత్తీస్‌గఢ్ బోర్డర్‌లో ఎన్‌కౌంటర్

- ముగ్గురు మహిళలు సహా నలుగురు మావోయిస్టులు మృతి

రాయ్‌పూర్ : మహారాష్ట్ర - ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని అటవీ ప్రాంతంలో బుధవారం ఎనిమిది గంటలపాటు జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మహిళలుసహా నలుగురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మావోయిస్టులు ఉన్నారన్న సమాచారం విశ్వసనీయ వర్గాల ద్వారా పోలీసులకు అందింది. దీంతో మహారాష్ట్ర పోలీసులు, సిఆర్‌పిఎఫ్‌కు చెందిన రెండు క్విక్ యాక్షన్ టీమ్‌లు (క్యూఎటిలు) గడ్చిరోలి - నారాయణ్‌పూర్ సరిహద్దుల్లో గల కోపార్శి అటవీ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. అదనపు ఎస్‌పి ఎం.రమేశ్ పర్యవేక్షణలో భారీ వర్షంలో జరిగిన ఈ ఆపరేషన్‌లో పోలీసులు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఘటనా స్థలం వద్ద పోలీసులు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. కేంద్రం తీసుకొచ్చిన ఆపరేషన్ కగార్‌లో భాగంగానే ఈ కాల్పులు జరిగినట్టు అధికారులు ధ్రువీకరించారు.

గుంటూరులో ప్రతిజ్ఞ చేస్తున్న వామపక్ష శ్రేణులు

కర్నూలు నివాళులర్పిస్తున్న వామపక్ష నాయకులు, కార్యకర్తలు

విశాఖలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ

విద్యుత్ భారాలపై మరో పోరాటం

- రాష్ట్ర వ్యాప్తంగా వామపక్షాల ఆధ్వర్యాన ప్రతిజ్ఞ
- మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపు

ప్రజాశక్తి – యంత్రాంగం

విద్యుత్ భారాలపై రాష్ట్ర వ్యాప్తంగా గురువారం ఆగ్రహం వ్యక్తమైంది. 'టిడిపి కూటమి ప్రభుత్వం కొనసాగిస్తోన్న మోడీ–అదానీ అనుకూల విద్యుత్ సంస్కరణలు, పెంచిన విద్యుత్ ఛార్జీలు, ట్రూఅప్ ఛార్జీలు, స్మార్ట్ మీటర్ల తదితర ప్రజా వ్యతిరేక విధానాలపై విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో పోరాడుతాం' అంటూ వామపక్ష నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ప్రతిజ్ఞ చేశారు. 25 ఏళ్ల క్రితం బషీర్‌బాగ్ విద్యుత్ పోరాటంలో అమరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామిలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తితో మరో విద్యుత్ పోరాటానికి సిద్ధమవుతున్నట్లు ప్రకటించారు. విద్యుత్ రంగాన్ని ఆదాయ వనరుగా ప్రభుత్వాలు మార్చుకోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రాలతోపాటు, రెవెన్యూ డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కేంద్రాలు, మండల కేంద్రాల్లోనూ ప్రతిజ్ఞ చేశారు. విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విద్యుత్తు అమరవీరుల సంస్మరణ ప్రతిజ్ఞ దినంలో మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రపంచ బ్యాంకు ఆదేశిత సంస్కరణలను అమలు చేస్తున్నాయని, విద్యుత్తు రంగాన్ని అదాని వంటి కార్పొరేట్లకు కట్టబెడుతూ ప్రజలపై పెనుభారాలు వేస్తున్నాయని తెలిపారు. నెల్లూరులో మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యుత్తు సంస్కరణల్లో భాగంగానే రాష్ట్రంలో స్మార్టు మీటర్లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందన్నారు. దీనివల్ల విద్యుత్తు బిల్లులు అదనంగా వస్తున్నాయని తెలిపారు. విద్యుత్ మీటర్ల ఏర్పాటును అందరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. అనకాపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం మాట్లాడుతూ బషీర్‌బాగ్ విద్యుత్ అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో స్మార్ట్‌మీటర్ల రద్దుకు పోరాటం కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో నిర్వహించిన కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలు పెంపునకు, స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా మరో విద్యుత్ పోరాటానికి ప్రజలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. సిపిఐ, ఎంసిపిఐ, ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు ప్రసంగించారు. ప్రకాశం జిల్లా ఒంగోలులో ప్రకాశం భవన్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి.రమాదేవి మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లను అనుమతించబోమని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టంగా ఎందుకు చెప్పలేకపోతోందని ప్రశ్నించారు. ఈ మౌనం వెనుక అదానీ ప్రయోజనాలు ఉన్నాయని ప్రజలకు అర్థం అవుతోందన్నారు. సూర్యఘర్ పథకం పేరిట కోట్లది రూపాయల డ్వాక్రా నిధులను మళ్లించే కుట్ర జరుగుతోందని తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు పగలగొట్టాలని యువగళం పేరుతో పిలుపునిచ్చిన లోకేష్ ఇప్పుడు మౌనంగా ఉండడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. సిపిఐ ఎంఎల్ నాయకులు పాల్గొన్నారు. గుంటూరులో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్, పల్నాడు జిల్లా నరసరావుపేటలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ తదితరులు ప్రసంగించారు. కడప అంబేద్కర్ సర్కిల్ వద్ద ప్రతిజ్ఞ చేశారు. అన్నమయ్య జిల్లా మదనపల్లెలో ధర్నా నిరసన కార్యక్రమం నిర్వహించారు. స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేయకపోతే విద్యుత్తు ఉద్యమం చేపడతామని సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ నేతలు హెచ్చరించారు. ఎస్‌యుసిఐ ఆధ్వర్యంలో కర్నూలు కలెక్టరేట్ ఎదుట ప్రతిజ్ఞ చేసి, నిరసన తెలిపారు. అనంతపురం, తిరుపతి, చిత్తూరు, బాపట్ల శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం, శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి, అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ, కూనవరం తదితర మండల కేంద్రాల్లో ప్రతిజ్ఞ చేశారు.

సంక్షేమ పథకాలకు ఫ్యామిలీ కార్డు

- పూర్తి వివరాలు అందులోనే
- త్వరలో పాపులేషన్ పాలసీ
- 'ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్' సమీక్షలో సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి–అమరావతి బ్యూరో

రాష్ట్రప్రభుత్వం ఆయా కుటుంబాలకు అందిస్తోన్న ప్రయోజనాలపై పారదర్శకంగా ఉండాలని, దీనికోసం ఫ్యామిలీ కార్డును తీసుకురావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థపై చంద్రబాబు సచివాలయంలో గురువారం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో అన్ని సంక్షేమ పథకాలను సంతృప్తి స్థాయిలో అందించాలని, అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించాలని తెలిపారు. ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ స్కోర్ కేటాయించాలని చెప్పారు. ఫ్యామిలీ కార్డు అందించి, ప్రభుత్వ పథకాలను అందులో పొందుపరచాలని, పూర్తి వివరాలు ఆ కార్డులు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. కుటుంబంలో ఎంతమంది ఉంటే వారందరికీ ఆ కార్డును ఇస్తే ఆధార్ కార్డు తరహాలో వారి అవసరాలకు ఉపయోగించుకుంటారని తెలిపారు. ఆ కుటుంబాలను ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రతీ కుటుంబ సంక్షేమం, కనీస అవసరాలు తెలుసుకునేలా క్షేత్రస్థాయిలో సమాచార వ్యవస్థను పటిష్ట పరచాలని అధికారులను ఆదేశించారు. త్వరలో పాపులేషన్ పాలసీని త్వరలో తీసుకొస్తామన్నారు. ప్రజలే ఆస్తి అని, వారి ద్వారానే రాష్ట్రాభివృద్ధి, దేశాభివృద్ధి అని తెలిపారు. జనాభా పెరిగితే సంపద పెరిగే రోజులు వచ్చాయని అన్నారు. ఇది కొనసాగాలంటే చక్కటి కుటుంబ వ్యవస్థ ఉండాలని తెలిపారు. ప్రభుత్వ పథకాల కోసం కుటుంబాలు విడిపోయే పరిస్థితి కొన్ని చోట్ల కనిపిస్తోందని, అలా జరగడం బాధాకరమన్నారు. దీని నివారణ కోసమే పాపులేషన్ పాలసీ తీసుకొస్తున్నామని చెప్పారు. అధికారులు ఆ దిశగా కసరత్తు చేయాలని ఆదేశించారు. ఉమ్మడి కుటుంబాలు ఉంటే పథకాలు రావనే ఆందోళన లేకుండా ఉండేందుకు అవసరమైతే ప్రభుత్వ సంక్షేమ పథకాలను రీ డిజైన్ చేస్తామన్నారు. లబ్ధిదారులకు మరింత మేలు చేకూర్చడంతో పాటు కుటుంబాలు విడిపోకుండా చూస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ తదితరులు పాల్గొన్నారు.

ఫాస్ట్‌ట్రాక్‌లో పారిశ్రామిక ప్రాజెక్టులు

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే పారిశ్రామిక ప్రాజెక్టులు ఫాస్ట్ ట్రాక్‌లో పూర్తి కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం రాష్ట్ర సచివాలయంలో జరిగింది. ఈ సమావేశంలో రూ.53,922 కోట్ల మేర పెట్టుబడులు పెట్టే 30 ప్రాజెక్టులను ఆమోదించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా 83,437 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని ఈ సందర్భంగా సిఎం అన్నారు. ఈ ప్రాజెక్టుల పురోగతిపై ఇక నుండి ప్రతినెలా సమీక్ష చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రాజెక్టులను క్షేత్రస్థాయిలో మంత్రులు కూడా పరిశీలించాలని కోరారు. రాష్ట్రంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని అమలు చేస్తున్నామని, అధికారులు కూడా అదే వేగంతో పనిచేయాలన్నారు. మహీంద్ర ఇవి వాహనాల ఉత్పత్తి ప్లాంటును ఎపిలో ఏర్పాటు చేసేలా తానే స్వయంగా సంప్రదింపులు జరుపుతున్నానని, దీనికి అనుగుణంగా అధికారులు స్పందించాలని చెప్పారు. వ్యవసాయ ఆధారితమైన రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ కీలకమని, వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడింపుతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఇవి ప్రధాన భూమిక పోషిస్తాయని చెప్పారు. హార్టికల్చర్ హబ్‌గా రాయలసీమతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.

రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లోనూ ఎంఎస్‌ఎంఇ పార్కుల ఏర్పాటు పూర్తి కావాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మూడు నెలల్లో అన్నినియోజవకర్గాల్లో పార్కులు అందుబాటులోకి రావాలని సూచించారు. ఆటోనగర్లలో రెడ్, ఆరెంజ్ కేటగిరీ పరిశ్రమలకు తదుపరి అనుమతులు రాకపోవడంపై సమీక్షించిన సిఎం దీనికి తగిన కార్యాచరణ చేయాలని తెలిపారు. తిరుమలలో కొండను ఆనుకుని హోటల్‌కు గతంలో స్థలం కేటాయించారని, పవిత్రతను దృష్టిలో పెట్టుకుని హోటల్ స్థలాన్ని మార్చామని, దీనిపై దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా పలు ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారు.

సచివాలయాలపై పర్యవేక్షణకు మూడంచెల వ్యవస్థ

- 2778 పోస్టుల భర్తీకి నిర్ణయం

ప్రజాశక్తి–అమరావతి బ్యూరో

గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థపై పర్యవేక్షణకు మూడు అంచెల విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ మేరకు గ్రామ, వార్డు సచివాలయాల శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో 2778 పోస్టులను భర్తీ చేయాల్సి ఉండగా, 1785 పోస్టులను డిప్యుటేషన్ / ఔట్ సోర్సింగ్ విధానంలో భర్తీ చేయనున్నట్లు, మరో 993 కొత్త పోస్టులు సృష్టించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో గ్రామవార్డు సచివాలయాల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర సచివాలయం, డైరెక్టరేట్ స్థాయిలో ఇందు కోసం ఫంక్షనల్ అసిస్టెంట్ పేరుతో12 పోస్టులను మంజూరు చేశారు. జిల్లా స్థాయిలో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో 2,231 పోస్టులను మంజూరు చేశారు. జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల అధికారి, సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్, టెక్నికల్ కోఆర్డినేటర్, జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ సబ్ ఆర్డినేట్, మండల గ్రామ, వార్డు సచివాలయాల అధికారి, జూనియర్ అసిస్టెంట్ పోస్టులు మంజూరు చేశారు. నగరాలు, పట్టణాల్లో మరో 535 పోస్టులను మంజూరు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల శాఖ డైరెక్టర్ రూపొందించిన ప్రతిపాదనలను పరిశీలించిన అనంతరం ఈ మూడంచెల వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు.

అమెరికా సుంకాలపై కేంద్రం స్పందించాలి

- ఎపి ఛాంబర్స్ విజ్ఞప్తి

ప్రజాశక్తి – అమరావతి బ్యూరో

రొయ్యల ఎగుమతులపై అమెరికా 50 శాతం సుంకాల విషయంలో కేంద్రం జోక్యం చేసుకోవాలని ఎపి ఛాంబర్స్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.భాస్కరరావు, బి.రాజశేఖర్ కోరారు. ఈ మేరకు కేంద్రమంత్రి జితిన్‌రామ్‌మాంఝీ వాణిజ్య పరిశ్రమలశాఖ మంత్రి పియూష్ గోయల్‌కు వారు లేఖ రాశారు. రొయ్యల దిగుమతిపై అమెరికా వేసిన సుంకాలతో ఏర్పడిన సంక్షోభాన్ని పరిష్కరించడానికి తక్షణమే విధానపరమైన, ఆర్థికపరమైన జోక్యం చేసుకోవాలని ఈ లేఖలో ఎపి ఛాంబర్స్ కోరింది. ఇప్పటికే ఉన్న కాంటర్వైలింగ్ డ్యూటీ, యాంటి డంపింగ్ సుంకాలకు ఇది అదనమని పేర్కొన్నారు. ప్రపంచంలోనే సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల్లో దేశం రెండోస్థానం ఉందని పేర్కొన్నారు. 2023–24 ఆర్థిక సంవత్సరంలో రూ.60,523 కోట్ల విలువైన ఎగుమతులు చేసిందని వివరించారు. అమెరికా సుంకాల వల్ల దేశంలోనే అతిపెద్ద రొయ్యల ఎగుమతిదారుగా ఉన్న రాష్ట్రం తీవ్రంగా నష్టపోతుందని వివరించారు. 2.8 కోట్ల మంది జీవనంపై ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. 1ఈ నేపథ్యంలో అనేక సంస్థాగత సవాళ్లను కేంద్రానికి ఛాంబర్స్ ప్రతినిధులు వివరించారు. అలాగే పలు సూచనలూ చేశారు. దేశంలో రొయ్యల వినియోగాన్ని ప్రోత్సహించే ప్రచారం చేయాలని కోరారు.

ప్రత్యామ్నాయ మార్కెట్ల కోసం స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు, ప్రాధాన్యతా వాణిజ్య ఒప్పందాలను తక్షణమే అమల్లోకి తీసుకురావాలని కోరారు. యుకె, ఇయు, దక్షిణ కొరియా, మధ్యప్రాచ్యం, రష్యా, చైనా వంటి కొత్త ఎగుమతిస్థానాలకు విస్తరించాలని సూచించారు. సమస్యలను రోజువారీగా పరిష్కరించడానికి భాగస్వాములతో ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. సుంకం ఖర్చులను తగ్గించేందుకు డ్యూటీ డ్రాబ్యాక్, రవాణా సబ్సిడీలు అందించాలని కోరారు. ఆర్థిక ఒత్తిడిని తగ్గించేందుకు ఎగుమతి రుణ సౌకర్యాలు, వడ్డీ రాయితీతో కూడిన సులభ రుణాలు, వర్కింగ్ క్యాపిటల్ పరిమితులు పెంచాలని అన్నారు. చిన్న, మధ్య తరహా ఆక్వా రైతులకు ప్రత్యక్ష ఆర్థికసాయం అందించాలని సూచించారు. ప్రత్యామ్నాయ దేశాల్లోని కొనుగోలుదారులతో బి2బి సంబంధాలను సులభతరం చేయాలని కోరారు. సుంకం ప్రభావం వల్ల దేశంలో లక్షలాదిమంది ఆక్వా రైతులు, కార్మికుల జీవనోపాధి ప్రమాదంలో పడిందని తెలిపారు. విధానపరమైన జోక్యం చేసుకోకపోతే ఆక్వా ఎగుమతుల్లో భారతదేశం ప్రపంచ పోటీతత్వాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తెలిపారు. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేసుకుని కేంద్రం వేగంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

విశాఖలో 'సేనతో సేనాని' ప్రారంభం

- తొలిరోజు జనసేన లెజిస్లేటివ్, రాష్ట్ర కార్యవర్గంతో పవన్ సమావేశం
- మూడు తీర్మానాలు ఆమోదం

ప్రజాశక్తి– గ్రేటర్ విశాఖ బ్యూరో, ఎంవిపి.కాలనీ విలేకరి

పార్టీ లెజిస్లేటివ్ సమావేశంలో మాట్లాడుతున్న పవన్ కల్యాణ్

విశాఖ వేదికగా మూడు రోజులపాటు 'సేనతో సేనాని' పేరిట జరగనున్న జనసేన రాష్ట్రస్థాయి విస్తృత సమావేశాలు గురువారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు బీచ్‌రోడ్డులోని బే వ్యూ హోటల్ దీనికి వేదికైంది. పార్టీ లెజిస్లేటివ్, రాష్ట్ర కార్యవర్గంతో ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ సుదీర్ఘంగా చర్చించారు. జనసేన ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తోన్న నియోజకవర్గాల్లో చేపడుతున్న పార్టీ కార్యక్రమాలపై ఆరా తీశారు. పార్టీ సంస్థాగత నిర్మాణంపై చర్చించారు. గత ప్రభుత్వ హయాంలో తాను విశాఖ వచ్చినప్పుడు అప్పటి ప్రభుత్వం సృష్టించిన అడ్డంకులు, నోవాటెల్ హోటల్‌లో నిర్బంధం, పార్టీ నాయకుల ప్రతిఘటన తదితర విషయాలను ఆయన గుర్తుచేసుకున్నారు. ఆ రోజు రాత్రి బీచ్ రోడ్డులో ఓ మహిళ తన మూడేళ్ల బిడ్డతో అర్ధరాత్రి సమయాన సంఘీభావంగా కూర్చున్న విషయాన్ని పవన్ పార్టీ ప్రజాప్రతినిధుల వద్ద ప్రస్తావించారు. సమావేశంలో పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్, మంత్రులు కందుల దుర్గేష్, పార్లమెంట్ సభ్యులు బాలశౌరి, ఉదయ్ శ్రీనివాస్, శాసనమండలి సభ్యులు నాగబాబు, పి.హరిప్రసాద్, జనసేన శాసన సభ్యులు పాల్గొన్నారు.

సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో యలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ కూటమి విడిపోతుందనే దుష్ప్రచారాన్ని నమ్మొద్దని, దేశ, రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమి కలిసి నడుస్తుందని, రాష్ట్ర భవిష్యత్తు కోసం అన్ని పార్టీలకూ విలువ ఇచ్చి ముందుకు వెళతామని నాయకులంతా పవన్‌కు హామీ ఇచ్చారని తెలిపారు. సోషల్ మీడియాలో మహిళలపై పోస్టులు పెడుతూ ఇబ్బందులకు గురిచేయడంపై అసెంబ్లీలో ప్రస్తావించాలని, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, మహిళల భద్రత అంశాలపై నాదెండ్ల మనోహర్ ప్రతిపాదించిన తీర్మానాలను తొలిరోజు ఆమోదించామన్నారు. ప్రజాప్రతినిధులంతా వారానికి ఒకరోజు పూర్తిగా పార్టీకి సమయం కేటాయించాలని, భవిష్యత్తులో కార్యకర్తల ఇంట్లో వారానికి ఒకరోజు రాత్రి బస చేసే దిశగా పవన్ కార్యాచరణ రూపొందిస్తున్నారని తెలిపారు. ఉక్కు ప్రైవేటీకరణను అడ్డుకున్నామని, రూ.11,400 కోట్ల ప్యాకేజీ కేంద్రం నుంచి రావడానికి పవన్, చంద్రబాబులే కారణమని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలపై సమాధానం దాటవేశారు. సుగాలి ప్రీతి విషయంలో తమ పార్టీ పోరాటం ఫలితంగానే కేసు ముందుకు వెళ్లిందని, ఆ కేసును ముందుకు వెళ్లనీయకుండా నాడు వైసిపి అడ్డుకుందని తెలిపారు.

ఎంఎల్‌ఎలకు పవన్ స్ట్రాంగ్ వార్నింగ్?

పార్టీ లెజిస్లేటివ్ సమావేశంలో పలువురు ఎమ్మెల్యేలకు పవన్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చినట్లు తెలుస్తోంది. సమావేశం ప్రారంభానికి ముందు అందరి నుంచీ పవన్ సెల్‌ఫోన్లు తీసుకుని తన వద్ద ఉంచుకున్నారని సమాచారం. ఇంటెలిజెన్స్ నివేదికలను పవన్ తనతో పట్టుకుని వచ్చినట్లు పార్టీ నేతల మధ్య చర్చ సాగింది. తాను, తూర్పుగోదావరి జిల్లా పి.గన్నవరం ఎమ్మెల్యేలు మినహా మిగతా అందరు ఎమ్మెల్యేలపైనా తీవ్రమైన అవినీతి ఆరోపణలు ఉన్నట్టు, దందాలు సాగిస్తున్నట్టు సమాచారం తనకు ఉందని ఆయన హెచ్చరించినట్టు తెలుస్తోంది. ఈ సందర్భంగా ఒక ఎంఎల్‌ఎ లేచి 'మొన్నటి ఎన్నికల్లో రూ.కోట్లు ఖర్చు చేశాం. ఆ మాత్రం పనులు చేసుకుంటున్నాం' అని సమాధానం చెప్పగా, ఇలాగైతే పార్టీ నాశనానికి కారకులవుతారని, పార్టీ క్రమశిక్షణా చర్యలకు గురికావొద్దని పవన్ హెచ్చరించినట్టు భోగట్టా.

ఉక్కును నిర్వీర్యం చేయడానికే విభాగాలకు టెండర్లు

- టిడిపి నాయకుల బూటకపు ప్రచారం ఆపాలి
- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు

ప్రజాశక్తి – కలెక్టరేట్ (విశాఖపట్నం)

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను నిర్వీర్యం చేసి ప్రైవేటుకు అప్పగించేందుకే కర్మాగారంలోని 34 విభాగాలకు ఇఒఐల పేరిట టెండర్లు పిలిచారని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్లాంట్‌పై ఇప్పటికైనా టిడిపి నాయకుల బూటకపు ప్రచారం ఆపాలని డిమాండ్ చేశారు. ప్లాంట్‌లో కాంట్రాక్టు, పర్మినెంట్, ఆఫీసర్ల పనులను, అన్ని విభాగాలను ప్రైవేటుపరం చేస్తున్నారా ? లేదా ? అని సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కర్మాగారంలోని పనులన్నీ 34 మంది కాంట్రాక్టర్లకు అప్పగించి, వారి నుంచి మరో పెద్ద ప్రైవేట్ కంపెనీకి కట్టబెట్టే కుట్ర జరుగుతోందని విమర్శించారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ఆధునికమైన, ఆటో మేషన్ స్టీల్‌ప్లాంట్ అని, ఇక్కడ ఉన్న నైపుణ్యం కలిగిన కార్మికులు దేశంలో మరెక్కడా లేరని పేర్కొన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ప్రస్తుతం వెయ్యి మంది కాంట్రాక్టర్లు ఉన్నారని, వారిని తగ్గించడానికే 34 విభాగాలు చేస్తున్నామని టిడిపి నాయకులు ప్రచారం చేయడం అవాస్తమని తెలిపారు. ప్లాంట్‌లో రిజిస్టర్డ్ కాంట్రాక్టర్లు 400 మందిలో 200 మంది మాత్రమే వివిధ పనుల్లో ఉన్నారని పేర్కొన్నారు. కార్మికులెవరూ పనులు చేయడం లేదని, రెండు వేల మంది ఏ పనీ చేయకుండా జీతాలు తీసుకొనే గెస్ట్ కార్మికులుగా ఉన్నారని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ అభాండాలు వేస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయమై సిబిఐతో దర్యాప్తు చేయాలని ఛాలెంజ్ చేయగానే ఆ మాట మార్చారని వివరించారు. దేశంలో ఏ స్టీల్‌ప్లాంట్‌లో లేని బయోమెట్రిక్ పద్ధతి విశాఖ స్టీల్‌లోనే ఉందని తెలిపారు. ఒక్కో కార్మికుడు ఒక్క గంట కూడా పని నుంచి తప్పించుకోవడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. పదేళ్ల నుంచి కొత్త కార్మికుల రిక్రూట్‌మెంట్ లేదని పేర్కొన్నారు. విఆర్‌ఎస్, రిటైర్‌మెంట్ల వల్ల ఐదు వేల మంది తగ్గిపోవడంతో విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఉన్న కార్మికులపై పనిభారం పెరిగిందని, ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇంత జరుగుతున్నా కార్మికులను రిక్రూట్ చేయాలని ఎంపి శ్రీభరత్ ఎందుకు పార్లమెంట్‌లో ప్రశ్నించలేకపోతున్నారని, కేంద్రం నేటికీ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరించబోమని ప్రకటించలేదని తెలిపారు. అటువంటప్పుడు విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ కాదని విశాఖ ఎంపి శ్రీ భరత్ ప్రకటనకు విలువేమిటని నిలదీశారు. సెప్టెంబరు 10 నుంచి ఇతర రాష్ట్రాల నుంచి కాంట్రాక్టర్లను, కార్మికులను డంపింగ్ చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, దీనిని కూడా ప్రశ్నించకుండా టిడిపి నాయకులు రాష్ట్ర ప్రజలను మోసగించాలని తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని పేర్కొన్నారు. విశాఖ స్టీల్‌కు లాభాలు వస్తే సెయిల్‌లో విలీనం చేస్తామని టిడిపి నాయకులు చెబుతున్నారని, లాభాలు రావాలంటే సొంత ఇనుప గనులను కేంద్ర ప్రభుత్వం కేటాయించాలి లేదా సెయిల్‌లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ఈ రెండింటి కోసం ఎంపి నోరుమెదపటం పేర్కొన్నారు. టిడిపి నాయకత్వం ఇప్పటికైనా విశాఖ స్టీల్‌కు సొంతగనుల కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని, బయట నుంచి బడా కాంట్రాక్టర్లను పిలిచే టెండర్లు నిలిపివేయాలని, తొలగించిన కార్మికులను తక్షణం విధుల్లోకి తీసుకోవాలని నర్సింగరావు డిమాండ్ చేశారు.

బషీర్‌బాగ్ అమరుల స్ఫూర్తితో విద్యుత్ ఉద్యమాలు

- వామపక్ష పార్టీల పిలుపు

ప్రజాశక్తి–అమరావతి బ్యూరో

బషీర్‌బాగ్ అమరవీరుల పోరాట స్ఫూర్తితో విద్యుత్ భారాలు, స్మార్ట్ మీటర్లపై ఉద్యమాన్ని కొనసాగించాలని వామపక్ష పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. విజయవాడలోని లెనిన్ సెంటర్‌లో బషీర్ బాగ్ అమరవీరుల సంస్మరణ సభ – ప్రతిజ్ఞ దినాన్ని గురువారం వామపక్షాల ఆధ్వర్యాన నిర్వహించారు. తొలుత విద్యుత్ అమరవీరులు బాలస్వామి, రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డిల చిత్రపటాలకు సిపిఎం, సిపిఐ, ఇతర వామపక్ష నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కూటమి ప్రభుత్వ విద్యుత్ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్ర సిఎంగా ఉన్న చంద్రబాబు తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా హైదరాబాదులో విద్యుత్ ఉద్యమం జరిగిందన్నారు. నాటి దమనకాండకు ముగ్గురు బలయ్యారని, 43 మంది గాయాల పాలయ్యారని తెలిపారు. నాడు ఐటి, నేడు ఐటి ఎంట్రప్రెన్యూర్ అంటూ బాబు ప్రజలను మోసం చేస్తున్నట్లు చెప్పారు. విద్యుత్ సంస్కరణల పేరుతో ప్రజలపై ఛార్జీల భారం మోపుతున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో విద్యుత్ చార్జీలను పెంచబోమని, స్మార్ట్ మీటర్లను పగలగొట్టండని చెప్పిన బాబు అధికారంలోకి వచ్చి, అదే విధానాన్ని అవలంభించడం సిగ్గు చేటన్నారు. విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ వల్ల ప్రజలకు ఎటువంటి ప్రయోజనం లేదన్నారు. కార్పొరేట్ సంస్థలకు, ప్రభుత్వానికి అనుకూలంగా పని చేయడానికే ఈ సంస్థ ఉందని పేర్కొన్నారు. మాజీ సిఎం జగన్ అడుగుజాడల్లోనే ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నడుస్తున్నారని తెలిపారు.

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ.. 25 ఏళ్ల కిందట ఏ ఉద్యమం చేసి విజయం సాధించామో, తిరిగి అదే ఉద్యమం ఇప్పుడు చేయాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. ప్రతిపక్షంలో ఉండగా అదానీ విద్యుత్ ఒప్పందాలను, స్మార్ట్ మీటర్లను వ్యతిరేకరించిన టిడిపి, ఇప్పుడు అధికారం చేపట్టిన అనంతరం వాటిని రద్దు చేయకుండా కొనసాగించడాన్ని తప్పుబట్టారు. రాష్ట్ర ప్రజలపై 25 ఏళ్లపాటు రూ.1.10 లక్షల కోట్ల భారం పడుతుందని తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్రంలో విద్యుత్ యూనిట్ రూ.14 చెల్లించాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ.. ప్రజలపై విద్యుత్ భారాన్ని మోపుతున్న కూటమి ప్రభుత్వానికి పోరాటంతోనే తగిన బుద్ధి చెప్పాలన్నారు. స్మార్ట్ మీటర్ల బిగించడానికి ఇళ్లకు ఎవరైనా వస్తే వ్యతిరేకించాలని సూచించారు. ఎట్టిపరిస్థితిలో స్మార్ట్ మీటర్లు బిగించేందుకు అంగీకరించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి.సత్తిబాబు, సిపిఐ నాయకులు జి.కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ప్రజానాట్యమండలి కళాకారులు ఉద్యమ గీతాలను ఆలపించారు. కళారూపాలను ప్రదర్శించారు. సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు అక్కినేని వనజ, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, సిపిఎం (ఎంఎల్) న్యూ డెమొక్రసీ నాయకులు పోలారి, ఎంసిపిఐ నాయకులు ఖాదర్ బాషా, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ నాయకులు హరనాథ్, ఇతర వామపక్ష పార్టీల నాయకులు ఈ కారక్రమంలో ప్రసంగించారు.

సిఐటియు కార్యాలయంలో ప్రతిజ్ఞ

సిఐటియు రాష్ట్ర కార్యాలయంలో విద్యుత్ అమరవీరుల ప్రతిజ్ఞా దినం జరిగింది. యూనియన్ అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు అధ్యక్షతన విజయవాడలో గురువారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్రప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు, ఉపాధ్యక్షులు వి ఉమామహేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ బేరర్లు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణికి తప్పని డోలి కష్టాలు

ప్రజాశక్తి– చింతపల్లి (అల్లూరి జిల్లా)

డోలిలో తరలిస్తున్న కుటుంబీకులు

అల్లూరి జిల్లా చింతపల్లి మండలం బలపం పంచాయతీ పరిధిలోని కుడుముల సుత్తిపల్లి గ్రామానికి రోడ్డు సౌకర్యం లేకపోవడంతో నిండు గర్భిణీని గ్రామస్తులు డోలిమోతపై కోరుకొండ హాస్పిటల్‌కు తరలించారు. సుమారు ఎనిమిది కిలోమీటర్ల దూరం రోడ్డు సౌకర్యం లేక పోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. తమ గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించాలని ఎన్నోసార్లు జిల్లా స్థాయి అధికారులకు విజ్ఞప్తి చేసినా స్పందనా ఫలితం లేకుండా లేదని స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించి రహదారి సమస్యను పరిష్కరించాలని వారు కోరారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న రైతుసంఘం నాయకులు, రైతులు

ఎరువుల కోసం రైతుల నిరసన

ప్రజాశక్తి – పార్వతీపురం (పార్వతీపురం మన్యంజిల్లా)

రైతులకు సరిపడా ఎరువులను సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ ఎపి రైతు సంఘం ఆధ్వర్యాన పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్ వద్ద రైతులు, గురువారం ధర్నా చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.కృష్ణమూర్తి మాట్లాడుతూ జిల్లాలో యూరియా, ఎరువుల కొరత చాలా ఎక్కువగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. యూరియా కొరతతో రైతులు తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారని, ప్రభుత్వం అందించే యూరియా సరిపోకపోవడంతో ప్రైవేట్ మార్కెట్లలో అధిక ధరలకు కొనుగోలు చేసుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వం యూరియా కొరతను కప్పిపుచ్చేందుకు యూరియా, డిఎపిలకు బదులు నానో యూరియా, డిఎపి, ఎరువులు, గుళికలు కొనుక్కోవాలని రైతులపై ఒత్తిడికి గురిచేస్తున్నారని, ఇది చాలా అన్యాయమని తెలిపారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ రైతులకు బలవంతంగా ఎరువులను అంటగట్టే వారిపై చర్యలు చేపడతామని, రైతుల ఇష్ట ప్రకారమే ఎరువులు కొనుగోలు చేయాలన్నారు. మరికొన్ని రోజుల్లో మూడో దఫా ఎరువులు రానున్నాయని, ఆ సందర్భంలో రైతులందరికీ సరిపడా ఎరువులు సరఫరా చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి.లక్ష్మునాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు బంటు దాసు, ఆర్.రాము, రెడ్డి రమణమూర్తి, శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

క్యూలైన్లో సొమ్మసిల్లిన వృద్ధురాలు

ఎరువుల కోసం అన్నదాతలకు కష్టాలు తప్పడం లేదు. విజయనగరం జిల్లా గజపతినగరం మండలంలోని కెంగువ గ్రామంలో గురువారం రైతు సేవా కేంద్రం వద్ద 75 ఏళ్ల అంబాల చిన్నాలమ్మ అనే వృద్ధురాలు క్యూలైన్‌లో నిల్చొని ఒక్కసారిగా సొమ్మసిల్లి పడిపోవడంతో అక్కడే ఉన్న రైతులు సపర్యలు చేశారు. 800 మంది రైతులు ఉన్న ఈ గ్రామానికి కేవలం 60 యూరియా బస్తాలు మాత్రమే కేటాయించడంతో తీవ్ర రద్దీ నెలకొంది. వాటి కోసం గంటల కొద్దీ లైన్‌లో నిల్చోడంతో వృద్ధురాలు సొమ్మసిల్లింది. చాలాసేపు లైన్‌లో ఉన్న తరువాత ఎరువులు అయిపోయాయని అధికారులు చెప్పడంతో రైతులు నిరాశతో వెనుదిరిగారు.

విజయవాడలో డ్రగ్స్ స్వాధీనం

- పోలీసుల అదుపులో ఇద్దరు విద్యార్థులు

ప్రజాశక్తి – విజయవాడ అర్బన్

విజయవాడలో మరోసారి డ్రగ్స్ రవాణా కలకలం సృష్టించింది. విజయవాడలో తరచూ డ్రగ్స్ ఆనవాళ్లు దొరకడం స్థానికులను ఆందోళన కలిగిస్తోంది. ఈ ఏడాది ఇప్పటికే మూడుసార్లు వివిధ సందర్భాల్లో డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు తాజాగా గురువారం తెల్లవారుజామున ఎండిఎంఎ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. విశాఖపట్నానికి చెందిన అర్జల శ్రీ వాత్సవ్, బి.హవిలా అన్న ఇద్దరు విద్యార్థుల నుండి 19 గ్రాముల ఎండిఎంఎను మాచవరం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

బెంగళూరు నుండి విశాఖపట్నానికి ....

విశాఖపట్నంలో ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న ఇద్దరు విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈజీ మనీ కోసం డ్రగ్స్ సప్లై చేయాలని విశాఖపట్నం నుండి బెంగళూరు డ్రగ్స్ కొనుగోలు చేసేందుకు వెళ్లారు. అక్కడ సుమారు లక్ష రూపాయల విలువైన 19 గ్రాముల ఎండిఎంఎ డ్రగ్స్ కొనుగోలు చేసుకుని తిరుగు ప్రయాణం ప్రైవేటు ట్రావెల్స్‌లో విశాఖపట్నం వెళుతుండగా ఈగల్ టీమ్‌కు వచ్చిన పక్కా సమాచారంతో విజయవాడలోని మహానాడు రోడ్డు జంక్షన్ వద్ద గురువారం తెల్లవారుజామున 3:30 గంటలకు బస్సు చెక్ చేసి వీరిని అదుపులోకి తీసుకున్నారు. పూర్తిస్థాయి తనిఖీల అనంతరం వీరి వద్ద 19 గ్రాముల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం వీరిద్దరిని మాచవరం పోలీసులు అదుపులోకి తీసుకుని పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నారు.

ఉగ్ర లింకుల అనుమానంపై నూర్‌మహమ్మద్ విచారణ

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఉగ్ర లింకులున్నట్టు అనుమానాలున్న నూర్‌మహమ్మద్‌ను ధర్మవరం పోలీసులు కస్టడీలోకి తీసుకుని గురువారం విచారించారు. పాకిస్తాన్‌కు చెందిన కొన్ని సోషియల్ మీడియా గ్రూపుల్లో సభ్యుడిగానున్న నూర్‌మహమ్మద్‌ను గత వారం ఎన్ఐఎ అధికారులు అరెస్ట్ చేసి ధర్మవరం పోలీసులకు అప్పగించారు. అప్పటి నుంచి కదిరి సబ్ జైలులో ఉన్న నూర్‌మహమ్మద్‌ను పోలీసులు కస్టడీకి కోరారు. కస్టడీకి కోర్టు అనుమతించిన నేపథ్యంలో గురువారం ఆయనకు పోలీసులు విచారించారు. నూర్‌మహమ్మద్‌తో సన్నిహితంగా మెలిగినట్టు అనుమానిస్తున్న తాడిపత్రికి చెందిన పర్వీన్ అనే మహిళను కూడా అదుపులోకి తీసుకుని విచారించారు. వారి కార్యకలాపాలు ఏమిటన్న దానిపై పోలీసులు విచారించినట్లు సమాచారం. ఈ విచారణ శుక్రవారం నాటికి పూర్తి చేసి అదే రోజు మధ్యాహ్నం 12 గంటలకు కోర్టులో హాజరుపరచాల్సి ఉంది. ఈ విచారణలో ఏయే అంశాలు వెలుగులోకి వచ్చాయన్నది తెలియాల్సి ఉంది.

పండుగలను రాజకీయాలకు వాడుతున్నారు

- వైసిపి నాయకులు మల్లాది విష్ణు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పండుగలను కూడా రాజకీయాలకు వాడుకోవడం చంద్రబాబుకు అలవాటు అయిందని వైసిపి నాయకులు మల్లాది విష్ణు అన్నారు. గురువారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పీఠాధిపతులకు ఇచ్చిన భూములను వెనక్కు తీసుకున్నారని అన్నారు. చంద్రబాబు హయాంలోనే తిరుపతి, సింహాచలంలో తొక్కిసలాట జరిగిందని అన్నారు. అలాంటి చంద్రబాబు హిందూ ధర్మం గురించి మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. రాష్ట్రంలో ఆధ్యాత్మికశోభ వర్ధిల్లాలని గట్టిగా నమ్మిన మనిషి జగన్ అని పేర్కొన్నారు.

శ్రీవారి సేవలో ఎన్‌డిఎ కూటమి రాష్ట్రపతి అభ్యర్థి

ప్రజాశక్తి -తిరుమల

తిరుమల శ్రీవారిని ఎన్‌డిఎ కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి, మహారాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్ దర్శించుకున్నారు. ఆయన రెండు రోజులు తిరుమల తిరుపతిలో పర్యటించారు. టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు శేషవస్త్రంతో గవర్నర్ రాధాకృష్ణన్‌ను సత్కరించి, తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం తిరుచానూరు అమ్మవారిని రాదాకృష్ణన్ దర్శించుకున్నారు. ఆయనతో పాటు రాష్ట్ర మంత్రి నారాయణ, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఉన్నారు. పర్యటన ముగించుకుని గురువారం తిరుగు ప్రయాణమయ్యారు.

గొర్రెలు, మేకల పెంపకందారుల కోసం

సామాజిక రక్షణ చట్టం అవసరం

- రాష్ట్ర బడ్జెట్‌లో రూ.10 వేల కోట్లు కేటాయించాలి
- జిఎంపిఎస్ రాష్ట్ర మహాసభ తీర్మానం
- రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుగా శ్రీరామ్, వెంకటరావు

మహాసభల ముగింపు ఉపన్యాసం చేస్తున్న చేతివత్తిదారుల రాష్ట్ర సమన్వయ కమిటీ కన్వీనర్ మున్నూరు భాస్కరయ్య

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ఆంధ్రప్రదేశ్ గొర్రెలు, మేకల పెంపకం కోసం రూ.10 వేల కోట్లు కేటాయించి.. గొర్రెలు-మేకల పెంపకందారుల కోసం సామాజిక రక్షణ చట్టం తేవాలని జిఎంపిఎస్ రాష్ట్ర మహాసభ తీర్మానం చేసింది. ఆంధ్రప్రదేశ్ గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం (జిఎంపిఎస్) రాష్ట్ర 7వ మహాసభలు ఒంగోలులో ఈ నెల 26, 27 తేదీల్లో రెండు రోజుల పాటు కాపు కల్యాణ మండపంలో ఘనంగా జరిగింది. నూతన కమిటీ ఎన్నిక, తీర్మానాలను గురువారం రాష్ట్ర కమిటీ ప్రకటించింది. సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంటా శ్రీరామ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పివి ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ మున్నూరి భాస్కరరావు ముగింపు ఉపన్యాసం చేశారు. రాష్ట్రంలో గొర్రెలు, మేకల సంక్షేమానికి బడ్జెట్‌లో రూ.1000 కోట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మహాసభల్లో జిఎంపిఎస్ ప్రకాశం జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు పెంపకందారుల సమస్యల పరిష్కారం కోసం పలు కీలక తీర్మానాలు ప్రవేశ పెట్టగా మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించిన్నట్లు కమిటీ వెల్లడించింది.

మహాసభ తీర్మానాల ముఖ్యాంశాలు..

- ప్రతి గ్రామంలో మేత భూములు, తాగునీటి వసతులు కల్పించి వలసలు నివారించాలి.
- ప్రైవేట్ మార్కెట్లో జరుగుతున్న దోపిడీని అరికట్టి ప్రభుత్వమే మార్కెట్ సౌకర్యం కల్పించాలి.
- ఎక్స్‌గ్రేషియా పథకం పునరుద్ధరించి, గొర్రెల బీమా పథకాన్ని ఉచితంగా అమలు చేయాలి.
- మేక లేదా గొర్రె చనిపోతే తక్షణ నష్టపరిహారం రూ.10 వేలు ఇవ్వాలి. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 50 ఏళ్ళ పైబడిన పెంపకందారులకు పెన్షన్ మంజూరు చేయాలి
- ఉపాధి హామీ ద్వారా 90 శాతం సబ్సిడీతో షెడ్లు నిర్మించాలి.
- రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న పశువైద్యులు, ఆర్‌బికెలలో సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.
- ప్రతి పెంపకందారునికి 50 శాతం సబ్సిడీతో రూ.5 లక్షల రుణం అందించాలి.
- రూ.15 వేల విలువగల మేలు రకం విత్తన పొట్టేలు 50శాతం సబ్సిడీతో అందించాలి.
- ప్రాథమిక సహకార సంఘాలకు 5 నుంచి 25 ఎకరాల భూములు కేటాయించాలి. ఆక్రమణదారులపై చర్యలు తీసుకుని పశువుల మేత భూములను కాపాడాలి.
- ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలి.
- రాష్ట్రంలో ఉన్న 56 కుల కార్పొరేషన్లకు నిధులు కేటాయించి, ప్రత్యేకంగా యాదవ, కురుమ కార్పొరేషన్ల ద్వారా గొర్రెలు-మేకల అభివృద్ధికి నిధులు కేటాయించాలి..
- రాష్ట్ర బడ్జెట్‌లో రూ.10 వేల కోట్లు కేటాయించాలి.
- బిసి కార్పొరేషన్, ఎపి గొర్రెలు మేకల అభివృద్ధి సహకార ఫెడరేషన్ రుణాలతో కలిపి పెంపకందార్లకు రూ.2.20 లక్షల చొప్పున రుణం అందించాలి.
- ఎన్‌సిడిసి రుణాల్లో రెండో విడత విడుదల చేసిన రూ.88 కోట్లు వెంటనే ఖర్చు చేయాలి. మూడో విడత రూ.120 కోట్లు త్వరితగతిన విడుదల చేయాలి.

రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులుగా గంటా శ్రీరామ్, పూసపాటి వెంకట్రావు ఎన్నిక

గంటా శ్రీరామ్

పూసపాటి వెంకటరావు

సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా గంటా శ్రీరామ్, కార్యదర్శిగా పూసపాటి వెంకట్రావు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కిలారి పెద్దబ్బాయి (ప్రకాశం), ఎవి కృష్ణారావు (ఏలూరు), పాపిన సాంబమూర్తి (శ్రీకాకుళం), సహాయ కార్యదర్శులుగా తోట తిరుపతిరావు (ప్రకాశం), దాసరి జనార్ధన్ (తిరుపతి), గోకాడ దేవుడునాయుడు (అనకాపల్లి), కురవ రాముడు (కర్నూలు), కమిటీ సభ్యులుగా కె.ఈశ్వర్‌రావు, ఆర్.అచ్యుతరావు, పి.పోతురాజు, పివి.ఆంజనేయులు, ఎం.శేషు, డి.శ్రీనివాస్ ఎన్నుకోబడ్డారు. రాష్ట్ర కమిటీకి 17 మందిని సభ్యులను ఎన్నుకున్నారు.

గొర్రెల మేకల పెంపకందార్లకు రక్షణ సంక్షేమ చట్టం

- ముఖ్యమంత్రికి వి. శ్రీనివాసరావు లేఖ
- సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గొర్రెల, మేకల పెంపకందార్ల సమస్యలు పరిష్కరించాలని, రక్షణ, సంక్షేమచట్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి ఆయన గురువారం లేఖ రాశారు. రాష్ట్రంలో గొర్రెలు, మేకలు జీవాల రూపంలో 3.5 కోట్ల వరకూ ఉన్నాయని, వీటిపై 42 లక్షల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని తెలిపారు. వారికి సరైన రక్షణ వసతులు లేక నానా అవస్థలు పడుతున్నారని, వీటితోపాటు భౌతికదాడులకు, దౌర్జన్యాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. గొర్రెలు, మేకలు దొంగతనానికి గురవుతున్నాయని వివరించారు. ఎదురు తిరిగితే తప్పుడు కేసులు బనాయిస్తున్నారని, 2025 ఏప్రిల్ గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం పుసులూరులో పట్టపగలే పెంపకందారుణ్ణి హత్య చేస్తే ఇప్పటి వరకూ ఆ కేసుకు అతీగతి లేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో అనేకచోట్ల కట్టేసి కొట్టిన సంఘటనలూ ఉన్నాయని, ఇటువంటి దాడులు నిరోధించేందుకు కర్నాటక రాష్ట్రం సంప్రదాయ సంచార పశువుల కాపురుల బిల్లు 2025ను తీసుకువచ్చిందని వివరించారు. పశువుల కాపరుల సంక్షేమాన్ని ప్రోత్సహించడం, వారిపై దారుణ నేరాలను నిరోధించడం లక్ష్యంగా దాన్ని తీసుకువచ్చారని వివరించారు. రాష్ట్రంలో కూడా ఈ రకమైన దాడుల నుండి రక్షణ కల్పించాలంటే కర్నాటకలో మాదిరిగా సామాజిక సంక్షేమ రక్షణ చట్టం తక్షణమే తీసుకురావాలని కోరారు. వర్షాకాలం కావడంతో అంటు వ్యాధులు ప్రబలి గొర్రెలు, మేకలు మృత్యువాత పడుతున్నాయని, దీనివల్ల పెంపకందార్లు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. డీవార్మింగ్ మందులు, నాణ్యమైన టీకాలు అందుబాటులో లేవని, కనీసం రెండుసార్లు వీటిని ఉచితంగా అలందించాలని కోరారు. షెడ్లు నిర్మాణానికి సబ్సిడీ 70 శాతం నుండి 90 శాతం పెంచాలని, ప్రతి పెంపకం దారుడికి 50 శాతం రాయితీతో రూ.5 లక్షల రుణం అందించాలని కోరారు. పశు నష్టపరిహార పథకం పునరుద్ధరణకి అన్ని జీవాలకు ఉచితంగా బీమా చేసి ఒక్కో దానికి రూ.10 వేలు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. మేలురకం పొట్టేళు ఇవ్వాలని, జిఓ 559, 1016 ప్రకారం 25 ఎకరాలు స్థలం కేటాయించి ఊరుమ్మడి మేత భూములు కాపాడాలని తెలిపారు. ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని, గొర్రెలు, మేకలకు తాగునీటి తొట్టెలు నిర్మించాలని, అలాగే వృత్తుల్లో ఉన్నవారికి, 50 సంవత్సరాలు నిండిని వారికి పెన్షన్ మంజూరు చేస్తామన్న ఎన్నికల హామీ అమలు చేయాలని కోరారు. రైతు సేవా కేంద్రాల్లో ఖాళీగా ఉన్న పశువైద్య సిబ్బంది పోస్టులు తక్షణమే భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చొరవ చూపాలని కోరారు.

మొక్కజొన్న తోటను ధ్వంసం చేసిన ఏనుగులు

ప్రజాశక్తి - కొమరాడ (పార్వతీపురం మన్యం జిల్లా)

ఏనుగుల గుంపు సంచారంతో రైతులు ఆర్థికంగా చితికిపోతున్నారు. ఆరుగాలం రైతన్నలు కష్టపడి పండించుకున్న పంటలకు ఏనుగుల గుంపు రూపంలో తీవ్ర నష్టం వాటిల్లుతోంది. పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలంలోని కోటిపాం పంచాయతీ పరిధిలో 9 ఎకరాల భూమిని గుమడ గ్రామానికి చెందిన చిప్పాడ గౌరునాయుడు కౌలుకు తీసుకుని జొన్న, పత్తి సాగు చేస్తున్నాడు. మంగళ, బుధవారాలు ఆయన పంట పొలాల్లో ఏనుగులు గుంపు తిష్టవేసి పూర్తిగా పంటలను ధ్వంసం చేశాయి. గుమడకు చెందిన గరుగుబిల్లి శంకరరావు ఎకరా పొలం కౌలుకు తీసుకొని ఆ పొలంలో పత్తి పంట వేశాడు. ఏనుగుల బీభత్సం వల్ల పత్తి పంట కూడా నాశనమైంది. దీంతో కౌలు రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేల రూపాయలు మదుపులు పెట్టి వ్యవసాయం చేస్తే పంట చేతికి వచ్చిన సమయంలో ఇలా ఏనుగులు వచ్చి నాశనం చేయడంతో తాము అప్పుల ఊబిలో కూరుకుపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఏనుగుల వల్ల నష్టపోయిన పంటలకు ప్రభుత్వం, అటవీశాఖ అధికారులు పరిహారాలు చెల్లించాలని, లేకుంటే తమకు ఆత్మహత్యలే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఏనుగులు ధ్వంసం చేసిన మొక్కజొన్న పంటను చూపుతున్న రైతులు

'హైడ్రో'ను రద్దు చేయాలంటూ కదంతొక్కిన ఆదివాసీలు

బతుకులు జలసమాధి చేయొద్దంటూ భారీ ర్యాలీ, బహిరంగ సభ, తీర్మానం

గిరిజనుల ఆందోళనతో ప్రజాభిప్రాయ సేకరణ సభను వాయిదా వేసిన ప్రభుత్వం

ప్రజాశక్తి- హుకుంపేట (అల్లూరి జిల్లా)

తమ బతుకులను జలసమాధి చేసే హైడ్రో పవర్ ప్రాజెక్టును రద్దు చేయాలంటూ అల్లూరి జిల్లా హుకుంపేట మండలం బూర్జ పంచాయతీ పరిధిలోని 14 గ్రామాల ప్రజలు ఒక్కటై గురువారం గొంతెత్తారు. జుంబువలస జంక్షన్ మూడు రోడ్ల కూడలిలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. అనంతరం మజ్జివలస వరకూ సంప్రదాయ ఆయుధాలతో ర్యాలీ నిర్వహించారు. 'ఆదివాసీల జోలికొస్తే ఖబడ్దార్' అంటూ పెద్ద పెట్టున నినదించారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు అనుమతులు రద్దు చేయాలని తీర్మానించారు. స్థానిక సర్పంచ్ పాంగి మొత్తి, ఎంపిటిసి సభ్యులు మజ్జి హరి ఆధ్వర్యంలో జుంబువలసలో జరిగిన బహిరంగ సభకు ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షులు టి.కృష్ణారావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర మాట్లాడుతూ ఏజెన్సీలో ఐదో షెడ్యూల్ ప్రాంతంలో రాజ్యాంగ హక్కులను, పీసా, అటవీ హక్కుల చట్టం, 1/70 చట్టాన్ని ఉల్లంఘించి ప్రైవేట్ సంస్థలకు హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణానికి వేల ఎకరాల అటవీ, జిరాయితీ భూములను కేటాయించడాన్ని తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బూర్జ పంచాయతీలో ప్రతిపాదించిన హైడ్రో పవర్ ప్రాజెక్టు స్థానిక ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి దారి తీస్తోందన్నారు. ప్రజల జీవనోపాధి, పచ్చని అడవులు, సాగు భూములను నాశనం చేసే ఈ ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని తేల్చిచెప్పారు. ప్రాజెక్టు పేరిట గిరిజనులను మోసం చేయడం తగదన్నారు. కంపెనీల లాభాల కోసం గిరిజనుల ప్రాణాలను బలి తీసుకుంటారా? అంటూ ప్రశ్నించారు. అనుమతి లేకుండా సర్వేలు జరపడం, ప్రజాభిప్రాయం అడగకపోవడం ప్రజాస్వామ్యాన్ని అవమానపరచడమేనని తెలిపారు. బూర్జ పంచాయతీలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి వేసిన సర్వే రాళ్లను పగలగొట్టాలని పిలుపునిచ్చారు. అనంతగిరి జెడ్‌పిటిసి సభ్యులు డి.గంగరాజు మాట్లాడుతూ అదాని, ఇతర కార్పొరేట్ కంపెనీల కోసం ఆదివాసీలను బలిచేయొద్దన్నారు. ఆదివాసీలను అడవి నుంచి గెంటివేసే ప్రయత్నాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మానుకోవాలని, పెదకోట, గుజ్జెలి, చిట్టంపాడు ప్రాంతంలో హైడ్రో ప్రాజెక్టుల ఏర్పాటుకు విడుదల చేసిన జిఒ 51ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పి.బాలదేవ్ మాట్లాడుతూ హుకుంపేట మండల వాసులంతా హైడ్రో పవర్ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధమవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అదాని, నవయుగ సంస్థలకు అనుమతులు ఇచ్చి గ్రామాల్లో గుట్టుచప్పుడు కాకుండా సర్వేలు చేసి రాళ్లను పాతుతోందని, వీటిని విరమించుకోకుంటే తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.

కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వి.లక్ష్మణరావు, నాయకులు దూరు కృష్ణమూర్తి, కె.రామారావు, సోమన్న, టోకూరు చర్పంచ్ కిల్లో మొస్య, సివేరి కొండలరావు, బూర్జ ఉప సర్పంచి లక్ష్మి, మజ్జివలస యువత కృష్ణంరాజు, సురేష్ కుమార్, వరుణ్, పరశురాం పాల్గొన్నారు.

కాగా, రాష్ట్ర ప్రభుత్వం హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి మజ్జివలస గ్రామంలో గురువారం గ్రామ సభకు పూనుకోగా 14 గ్రామాల నుంచి ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ భారీగా గిరిజనులు తరలివస్తున్నారని తెలిసి ప్రజాభిప్రాయ సేకరణ సభను తాత్కాలికంగా వాయిదా వేసింది.

'ఉక్కు'పై టిడిపి కూటమి అబద్ధపు ప్రచారం తగదు

- జనసేన సమావేశాల్లో 'ప్లాంట్' రక్షణపై వైఖరి తెలియజేయాలి
- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె లోకనాథం

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌పై టిడిపి కూటమి నాయకుల అబద్ధపు ప్రచారాన్ని ఆపాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె లోకనాథం డిమాండ్ చేశారు. విశాఖలోని జగదాంబ వద్దగల ఎన్‌పిఆర్ భవనంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ కుట్రలను కేంద్రం తీవ్రతరం చేసిందన్నారు. ప్లాంట్‌లో ఇప్పటికే 32 విభాగాలను ప్రయివేటుకు కట్టబెట్టేందుకు పూనుకుందన్నారు. ప్రయివేటీకరణ చేయడం లేదని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, విశాఖ ఎంపి శ్రీభరత్ చెబుతున్నారని, యూనియన్లు, కొంతమంది కార్మికులు పనిగట్టుకొని ప్రచారం చేస్తున్నారంటూ వారు ఆరోపణలు చేయడం దారుణమన్నారు. ఆ ప్రకటనలను తక్షణం వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ చేయడంలేదని ప్రధాని మోడీ ఎందుకు ప్రకటన చేయడం లేదని ప్రశ్నించారు. ఎంపి శ్రీభరత్, రాష్ట్ర ఎంపిలు కేంద్ర ఉక్కు శాఖ మంత్రివద్దకు వెళ్లి స్టీల్‌ప్లాంట్‌కు సొంతగనులు అడగకుండా ప్రయివేట్ ఆర్సెలార్ మిట్టల్‌కు సొంతగనులు కేటాయించాలని కోరిన విషయాన్ని గుర్తుచేశారు. డిపి, నాన్ డిపిల పేరుతో కార్మికుల్లో విభజన ఎందుకు తెస్తున్నారని ప్రశ్నించారు. స్టీల్‌ప్లాంట్‌ను రక్షించే విధంగా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు వ్యవహరించాలని డిమాండ్ చేశారు. విశాఖలో మూడు రోజుల పాటు జనసేన సమావేశాలు జరుగుతున్నాయని, వాటిలో ప్లాంట్ రక్షణ కోసం ఆ పార్టీ ఏ వైఖరి తీసుకుంటుందో తెలియజేయాలని కోరారు. పార్టీ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం జగ్గునాయుడు మాట్లాడుతూ ప్లాంట్‌ను రక్షించలేక కార్మికులపైన, కార్మిక సంఘాలపైన దుష్ప్రచారానికి పల్లా శ్రీనివాసరావు పాల్పడడాన్ని తీవ్రంగా ఖండించారు. యూనియన్ నాయకులు డబ్బులు తీసుకొని ఉద్యోగాలు వేయించారని, కార్మికులు సరిగ్గా పనిచేయడం లేదని పదే పదే ప్రకటించడం సరైందికాదన్నారు. వైజాగ్ ప్లాంట్ పరిరక్షణకు నిలబడకుండా ఆర్సెలార్ మిట్టల్‌కోసం నిలబడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. మీడియా సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి కుమార్, బి జగన్, వి కృష్ణారావు పాల్గొన్నారు.

తిరుమల-మెడికవర్ ఆస్పత్రిలో ఎపిలోనే తొలిసారిగా టెలీ సర్జరీ

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

రాష్ట్రంలో తొలిసారిగా టెలీ సర్జరీ జరిగింది. ఈ రికార్డును విజయనగరంలోని తిరుమల - మెడికవర్ ఆసుపత్రి ఎమ్‌డి డాక్టర్ కె.తిరుమల ప్రసాద్ సొంతం చేసుకున్నారు. ఈ మేరకు స్థానిక ఎస్‌విన్ హోటల్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మారుతున్న సాంకేతిక యుగంలో వైద్యరంగం కొత్త పుంతలు తొక్కుతోందన్నారు. ఇందులో భాగంగా ఆధునిక వైద్యసేవల్లో రోబోటిక్, టెలీ సర్జరీలు కొద్దికాలం క్రితమే అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఇందులో రోబోటిక్ సర్జరీలు ఇప్పటి వరకు 50 వరకూ తాను చేశానని చెప్పారు. రోబోటెక్‌లో రెండేళ్ల అనుభవం ఉందన్నారు. టెలీ సర్జరీలు మాత్రం రాష్ట్రంలో ఇప్పటి వరకు నమోదు కాలేదన్నారు. తమ ఆసుపత్రిలో చేరిన బొబ్బిలి మండలం పెంట గ్రామానికి చెందిన 48 ఏళ్ల మహందాత అనే రైతుకు ఈనెల 27న అత్యవసరంగా సేవలు అందించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆ సమయంలో తాను ఢిల్లీలో ఉండడంతో అదే నగరంలోని గుర్గాప్‌లోని ఎస్ఎస్ఐ ప్రధాన కార్యాలయం నుంచి విజయనగరం ఆపరేటింగ్ థియేటర్‌లోని రోబోటిక్ పరికరాలను హై-స్పీడ్ సెక్యూర్ డిజిటల్ కనెక్షన్ ద్వారా మార్గనిర్దేశం చేసినట్లు తెలిపారు. తొలిసారిగా రెండువేల కిలోమీటర్ల దూరం నుంచి నిర్వహించిన ఈ సర్జరీ విజయవంతం కావడం తనకు ఎంతో ఆనందం కలిగించిందని తెలిపారు. ఇది తనకు ఎంతో అనుభవాన్ని, ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. ఈ సర్జరీలో ఇటు విజయనగరంలోని ఆసుపత్రి వైద్యులతో పాటు ఎస్ఎస్ఐ వైద్య బృందం కూడా ఎంతో సహకరించినట్లు తెలిపారు. శాస్త్ర సాంకేతిక వ్యవస్థ అభివృద్ధి చెందిన క్రమంలో రోగి అత్యవసర పరిస్థితుల్లో ఉన్నప్పుడు వైద్యులు దూరంగా ఉన్నప్పటికీ టెక్నాలజీ ద్వారా టెలీ సర్జరీలు చేయవచ్చని వివరించారు. దీనివల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు ఎక్కడో ఉన్న స్పెషలిస్టులు వచ్చి పరీక్షించే వరకు నిరీక్షించాల్సిన అవసరం లేకుండా తగిన వైద్యం అందించవచ్చన్నారు. సమయాన్ని, ప్రయాణ ప్రయాసలను ఈ టెక్నాలజీ తగ్గిస్తుందని వివరించారు. ముఖ్యంగా రోగులకు తక్కువగా మాత్రమే రక్తం పోవడం, తక్కువ నెప్పితో వైద్యం చేయవచ్చని చెప్పారు. సాధారణ సర్జరీలతో పోలిస్తే లోపాలు తక్కువగా ఉంటాయనడంలో సందేహం లేదన్నారు. రోగి కూడా త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

ఢిల్లీ నుంచి విజయనగరంలోని తిరుమల -మెడికవర్ ఆస్పత్రిలో రోగికి రోబోటిక్ ద్వారా సర్జరీ చేస్తున్న డాక్టర్ తిరుమల ప్రసాద్

మహిళలకు ఉచిత ప్రయాణం లాభదాయకం

- ఆర్‌టిసి జోనల్ చైర్మన్ పూల నాగరాజు

ప్రజాశక్తి - కడప అర్బన్

ఆర్‌టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ఆర్థికంగా లాభదాయకమని ఎపిఎస్‌ఆర్‌టిసి జోనల్ చైర్మన్ పూల నాగరాజు పేర్కొన్నారు. ఎపిఎస్‌ఆర్‌టిసి కడప జోనల్ నూతన కార్యాలయాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ సూపర్‌సిక్స్‌లో భాగంగా అమలుచేసిన స్త్రీశక్తి పథకం సూపర్ హిట్ అయ్యిందని తెలిపారు. ఈ పథకం అమలుకు సహకరించిన ఆర్‌టిసి అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఆర్‌టిసి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని సహాయ సహకారాలు అందిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణా అధికారి గోపాల్‌రెడ్డి, డిప్యూటీ చీఫ్ పర్సనల్ మేనేజర్ గజలక్ష్మి, డిప్యూటీ సిఇఒ పివి రమణారెడ్డి, పర్సనల్ ఆఫీసర్ ధనలక్ష్మి, ఇన్‌ఛార్జి విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ ధర్మతేజ, అధికారులు, ఆఫీస్ సిబ్బంది, అన్ని యూనియన్ల అసోసియేషన్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

ఫ్లిప్‌కార్ట్-ఎస్‌బిఐ కో బ్రాండెడ్ క్రెడిట్ కార్డు విడుదల

హైదరాబాద్ : ఎస్‌బిఐ కార్డ్, ఇ కామర్స్ వేదిక ఫ్లిప్‌కార్ట్ సంయుక్తంగా 'ఫ్లిప్‌కార్ట్ ఎస్‌బిఐ క్రెడిట్ కార్డ్'ను విడుదల చేశాయి. ఈ కార్డుతో ఫ్లిప్‌కార్ట్, మింత్రా, షాపీ్స, క్లియర్‌ట్రిప్‌లో అనేక ఆఫర్లను, క్యాష్‌బ్యాక్‌లను పొందవచ్చని ఇరు సంస్థలు పేర్కొన్నాయి. ఈ కార్డుతో చేసే వ్యయాల ద్వారా మింత్రాలో 7.5 శాతం, ఫ్లిప్‌కార్ట్, షాప్సీ, క్లియర్‌ట్రిప్‌లో 5 శాతం చొప్పున క్యాష్‌బ్యాక్ పొందవచ్చని ఎస్‌బిఐ కార్డు పేర్కొంది. "ఈ కార్డు ఇ-కామర్స్ వినియోగదారులకు సీమ్‌లెస్, రివార్డింగ్ అనుభవాన్ని అందిస్తుందని ఎస్‌బిఐ కార్డ్ సిఇఒ సలీల పాండే పేర్కొన్నారు. ఇది లక్షలాది కుటుంబాలకు విలువను అందిస్తుందని ఫ్లిప్‌కార్ట్ సిఇఒ కల్యాణ్ కృష్ణమూర్తి అన్నారు.

JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITY ANANTHAPUR-515 002 (A.P.) INDIA.

TENDER NOTICE

1 NIT No. 3/Third Call/JNTUA/Exam.Br./Printing Stationery Materials/2025, Date: 28.08.2025.

Tenders are invited from reputed firms for the **"Designing, Printing & Supply of Examination Stationery Materials viz. Answer Booklets, Practical Answer Booklets, Reinforced Covers, Graph Sheets for the Examination Branch, JNT University Anantapur, Ananthapuramu (3rd Call).** For details visit the AP e-procurement portal https://tender.apeprocuement.gov.in or www.jntua.ac.in with **Tender ID No: 840027**

Sd/-REGISTRAR

ఫారం - ఎ

బహిరంగ ప్రకటన

[ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టీ బోర్డు ఆఫ్ ఇండియా (ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ క్రింద]

మెసర్స్ వి.ఆర్.కమోడిటీస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క ఋణదాతల సమాచారం కొరకు

	సంబంధిత వివరములు	
1.	కార్పొరేట్ డెటార్ పేరు	మెసర్స్ వి.ఆర్.కమోడిటీస్ ప్రైవేట్ లిమిటెడ్
2.	కార్పొరేట్ డెటార్ నమోదు తేదీ	26-11-2019
3.	కార్పొరేట్ డెటార్ క్రింద ఇన్‌కార్పొరేషన్/ నమోధిత అథారిటీ	రిజిస్ట్రర్డు ఆఫ్ కంపెనీస్ - విజయవాడ
4.	కార్పొరేట్ డెటార్ యొక్క కార్పొరేట్ ఐడెంటిటీ నెంబరు/లిమిటెడ్ లయబిలిటీ ఐడెంటిఫికేషన్ నెంబరు	U52100AP2019PTC113509
5.	కార్పొరేట్ డెటార్ నమోదిత కార్యాలయం మరియు ప్రిన్సిపల్ (ఏదేని)కార్యాలయం చిరునామా :	**ప్రస్తుత రిజిస్టర్డు ఆఫీస్ అడ్రస్ :** సర్వే నెం. 133/7 శ్రీ షిర్డీ సాయి వెటర్నరీ కాలనీ, హనుమంతవాక, గ్రౌండ్ ఫ్లోర్, ప్లాట్ నెం. 166, విశాలాక్షినగర్, గవర్నమెంట్ డెయిరీ ఫామ్, విశాఖపట్నం, విశాఖపట్నం (అర్బన్), ఆంధ్రప్రదేశ్, ఇండియా-530040. **పాత రిజిస్టర్డు ఆఫీస్ అడ్రస్ :** 9-30-4, బాలాజీనగర్, సిరిపురం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530003. **కార్పొరేట్ ఋణగ్రహీత యొక్క ఖాతాల పుస్తకాలు ఇక్కడ నిర్వహించబడతాయి :** 6-3-652/K/16/4, నాల్గవ అంతస్తు, కౌటిల్య కాంప్లెక్స్, సోమాజిగూడ, హైదరాబాద్, నాంపల్లి, తెలంగాణ, ఇండియా-500082
6.	కార్పొరేట్ డెటార్ కు సంబంధించి దివాల ఉత్తర్వు ప్రారంభ తేదీ	**25-08-2025 (తేది.25-08-2025 నాటి ఆర్డర్ కాపీని 26-08-2025న తయారుచేసి మరియు స్వీకరించారు)**
7.	దివాలా తీర్మానం ప్రాసెస్‌కు సుమారుగా ముగింపు తేదీ.	21-02-2026
8.	మధ్యంతర దివాలా పరిష్కార నిపుణునిగా వ్యవహరిస్తున్న దివాలా నిపుణుల యొక్క పేరు మరియు నమోదిత నెంబరు.	CA ఇమ్మానేని చైతన్యకిరణ్ IBBI Reg No: IBBI/IPA-002/IP-N01257/2023-24/14280
9.	బోర్డుతో నమోదైన ప్రకారం మధ్యంతర దివాలా పరిష్కార నిపుణుల యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్ ఐడి	#40-26-22, మొహిద్దిన్ స్ట్రీట్, చంద్రమౌళిపురం, BSNL టెలిఫోన్ ఎక్స్చేంజ్ ఎదురుగా, ఎం.జి.రోడ్, విజయవాడ, ఎన్.టి.ఆర్. జిల్లా, ఆంధ్రప్రదేశ్-520010 cimmaneni@outlook.com
10.	మధ్యంతర దివాలా పరిష్కార నిపుణులకు ఉత్తర ప్రత్యుత్తరముల కొరకు ఉపయోగించబడు చిరునామా మరియు ఇ-మెయిల్ ఐడి	#40-26-22, మొహిద్దిన్ స్ట్రీట్, చంద్రమౌళిపురం, BSNL టెలిఫోన్ ఎక్స్చేంజ్ ఎదురుగా, ఎం.జి.రోడ్, విజయవాడ, ఎన్.టి.ఆర్. జిల్లా, ఆంధ్రప్రదేశ్-520010 cirp.vrcommodities2025@gmail.com
11.	క్లెయిమ్స్ దాఖలు కొరకు ఆఖరు తేది	09-09-2025
12.	మధ్యంతర దివాలా పరిష్కార నిపుణులచే నిర్ధారించబడిన సెక్షన్ 21లోని సబ్ సెక్షన్ (6ఎ) యొక్క నిబంధన (బి) ఋణదాతల యొక్క వర్గీకరణ	ప్రస్తుతం తరగతులు ఏవీ గుర్తించబడలేదు
13.	ఒక్కొక్క క్లాస్‌లో ఋణదాతల యొక్క అధీకృత ప్రతినిధులుగా వ్యవహరిస్తున్న మధ్యంతర దివాలా నిపుణులుగా గుర్తించబడిన వారిపేర్లు (ఒక్కొక్క క్లాస్‌లో మూడు పేర్లు)	ప్రస్తుతం తరగతులు ఏవీ గుర్తించబడలేదు
14.	(ఎ) సంబంధిత ఫారములు మరియు (బి) అధీకృత ప్రతినిధుల వివరములు లభ్యమగు ప్రదేశం	వెబ్ లింక్ : https://ibbi.gov.in/en/home/downloads ప్రస్తుతం తరగతులు ఏవీ గుర్తించబడలేదు

ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా **మెసర్స్ వి.ఆర్.కమోడిటీస్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క కార్పొరేట్ దివాలా పరిష్కార ప్రక్రియ ప్రారంభించుటకు **25-08-2025న (తేది.25-08-2025 నాటి ఆర్డర్ కాపీని 26-08-2025న తయారుచేసి మరియు స్వీకరించారు)** నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ వారు ఉత్తర్వులు జారీచేసినారు.

ఎంట్రీ నెం.10, పైన తెలిపిన చిరునామా వద్ద ఇంటెరిమ్ రిజల్యూషన్ ప్రొఫెషనల్‌కు తేది. **09-09-2025**న లేదా ఆలోగా రుజువులతో తమ క్లెయిమ్స్ దాఖలు చేయవలసినదిగా **మెసర్స్ వి.ఆర్.కమోడిటీస్ ప్రైవేట్ లిమిటెడ్** క్రెడిటార్లను కోరబడుచున్నారు.

ఫైనాన్షియల్ క్రెడిటార్లు వారి క్లెయిములను ఎలక్ట్రానిక్ విధానం ద్వారా మాత్రమే రుజువులతో దాఖలు చేయవలెను. ఇతర క్రెడిటార్లు అందరూ స్వయంగా లేదా తపాలా ద్వారా లేదా ఎలక్ట్రానిక్ విధానంలో రుజువులతో క్లెయిములు దాఖలు చేయవచ్చును.

ఎంట్రీ నెం.12లో నమోదైనట్లుగా ఒక తరగతికి చెందిన ఒక ఆర్థిక ఋణదాత వారి అధీకృత ప్రతినిధిని ఎంట్రీ నెం. 13లో నమోదైన ముగ్గురు దివాల నిపుణుల మధ్య వారి ఇష్టానుసారముగా తెలియజేస్తూ ఫారం - CA (పేర్కొన్న తరగతిని) తరగతిలోని అధీకృత ప్రతినిధిగా వ్యవహరిస్తున్నట్లుగా తెలియజేయబడును. ఋణదాతల తరగతి ప్రస్తుతం గుర్తించబడనందున ఈపేరా వర్తించదు.

తప్పుడు సమాచారం లేదా అసంబద్ధ సాక్ష్యములు దాఖలు చేసినచో జరిమానాలు విధించబడును.

సం/- CA ఇమ్మానేని చైతన్యకిరణ్
ఇంటెరిమ్ రిజల్యూషన్ ప్రొఫెషనల్
మెసర్స్ వి.ఆర్.కమోడిటీస్ ప్రైవేట్ లిమిటెడ్
IBBI Reg No: IBBI/IPA-002/IP-N01257/2023-2024/14280
AFA No: AA2/14280/02/300626/203886
ICSI IIP జారీచేసిన AFA చెల్లుబాటు 30-06-2026 వరకు

తేది. : 29-08-2025
ప్రదేశం : విజయవాడ

ఫారం ఎ

బహిరంగ ప్రకటన

(దివాలా మరియు దివాలాబోర్డ్ ఆఫ్ ఇండియా (ఇన్‌సాల్వెన్సీ రీసోల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్) రెగ్యులేషన్స్, 2016 యొక్క రెగ్యులేషన్ 6 క్రింద)

మెసెర్స్.కల్లం బ్రదర్స్ కాటన్ ప్రైవేట్ లిమిటెడ్ క్రెడిటార్ల దృష్టికి

	సంబంధిత వివరాలు	
1.	కార్పొరేట్ రుణగ్రహీత పేరు	మెసెర్స్.కల్లం బ్రదర్స్ కాటన్స్ ప్రైవేట్ లిమిటెడ్
2.	కార్పొరేట్ రుణగ్రహీత యొక్క విలీనం తేది	27.03.2003
3.	కార్పొరేట్ రుణగ్రహీత అధికారం క్రింద విలీనం/ నమోదు చేయబడింది	కంపెనీల రిజిస్ట్రార్- విజయవాడ
4.	కార్పొరేట్ రుణగ్రహీత యొక్క కార్పొరేట్ గుర్తింపు నంబర్/లిమిటెడ్ లయబిలిటీ గుర్తింపు నంబర్	CIN: U17111AP2003PTC040726
5.	కార్పొరేట్ రుణగ్రత యొక్క నమోదిత కార్యాలయం మరియు ప్రధాన కార్యాలయం (ఏదైనా) చిరునామా	డో.నం.160బి, ధూళిపాళ్ల గ్రామం, సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్, ఇండియా-522414.
6.	కార్పొరేట్ రుణగ్రతకి సంబంధించి దివాలా ప్రారంభమైన తేది	06.08.2025
7.	దివాలా తీర్మానం ప్రక్రియ మూసివేసే అంచనా తేది	02.02.2026 (సిఐఆర్‌పి అనగా... 06.08.2025 ప్రారంభ తేది నుండి 180 రోజులు)
8.	వృత్తిసంబంధమైన తీర్మానం మధ్యంతరంగా వ్యవహరించే వృత్తిసంబంధమైన దివాలా పేరు మరియు నమోదు సంఖ్య	చిల్లలె రాజేష్ IBBI/IPA-001/IP-P00699/2017-2018/11226
9.	బోర్డ్‌తో నమోదుకాబడిన మధ్యంతర వృత్తిసంబంధమైన తీర్మానం చిరునామా మరియు ఇ-మెయిల్	బి-725, పశ్చిమ ప్లాజా, ఓ.యు.కాలనీ, హెచ్.ఎస్.దర్గా, హైదరాబాద్-500 008, తెలంగాణ. chillalerajesh@yahoo.co.in
10.	మధ్యంతర వృత్తిసంబంధమైన తీర్మానంతో ఉత్తర ప్రత్యుత్తరాలకు ఉపయోగించుటకు చిరునామా మరియు ఇ-మెయిల్	బి-725, పశ్చిమ ప్లాజా, ఓ.యు.కాలనీ, హెచ్.ఎస్.దర్గా, హైదరాబాద్-500 008, తెలంగాణ. kbc.cirp@gmail.com
11.	దావాలు దాఖలు చేయుటకు చివరి తేది	11.09.2025
12.	రుణదాతల తరగతులు, ఏవైనా, మధ్యంతర తీర్మానం వృత్తిసంబంధమైన వాటి ద్వారా తెలిసినవి, సెక్షన్ 21 యొక్క సబ్-సెక్షన్ (6ఎ) యొక్క క్లాస్ (బి) క్రింద	Not Applicable
13.	క్లాస్‌లో రుణదాతల యొక్క అధీకృత ప్రతినిధిగా వ్యవహరించి దివాలా నిపుణులుగా గుర్తించిన పేర్లు (ప్రతి తరగతి కొరకు మూడు పేర్లు)	Not Applicable
14.	సంబంధిత ఫారాలు మరియు అధీకృత ప్రతినిధుల వివరాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి :	Website https://www.ibbi.gov.in/home/downloads

సిపి (ఐబి) నం.2/7/ఎఎమ్‌ఆర్/2025 లో వైడ్ ఆర్డర్ తేదిన మెసెర్స్.కల్లం బ్రదర్స్ కాటన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కార్పొరేట్ ఇన్‌సాల్వెన్సీ రెజల్యూషన్ ప్రాసెస్‌ను ప్రారంభించాలని నేషనల్ కంపెనీ లా ట్రిబ్యూనల్ అమరావతి బెంచ్ ఆదేశించినట్లు నోటీసు ఇవ్వబడింది.

మెసెర్స్.కల్లం బ్రదర్స్ కాటన్స్ ప్రైవేట్ లిమిటెడ్ రుణదాతలను ఇక్కడ పిలువడమేమనగా ఎంట్రీ నం. 10కి ఎదురుగా ఉండి చిరునామాగా పేర్కొన్న ఇంటెరిమ్ రెజల్యూషన్ ప్రొఫెషనల్‌కు 11.09.2025న లేదా అంతకు ముందే వారి దావాల రుజువులను దాఖలు చేయుటకు కోరడమైనది.

ఆర్థిక రుణదాతలు తమ క్లెయిమ్‌లను ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా మాత్రమే రుజువుతో సమర్పించాలి. ఇతర రుణదాతలు వ్యక్తిగతంగా, పోస్ట్ లేదా ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా రుజువుతో క్లెయిమ్‌లను సమర్పించవచ్చు.

ఎంట్రీ నం. 12 కి ఎదురుగా జాబితా చేయబడిన తరగతికి చెందిన ఆర్థిక రుణదాత, ఫారం సిఎ లో తరగతికి (తరగతిని పేర్కొనండి) అధీకృత ప్రతినిధిగా వ్యవహరించడానికి ఎంట్రీ నం. 13 కి ఎదురుగా జాబితా చేయబడిన ముగ్గురు దివాలా నిపుణుల నుండి తన ఎంపికను సూచించాలి.

క్లెయిమ్ యొక్క తప్పుడు లేదా తప్పుదారి పట్టించే రుజువులను సమర్పిస్తే జరిమానాలు విధించబడతాయి.

సం/-
రాజేష్ చిల్లలె
ఇంటరిమ్ రిసొల్యూషన్ ప్రొఫెషినల్
IBBI/IPA-001/IP-P00699/2017-2018/11226
కల్లం బ్రదర్స్ కాటన్స్ ప్రైవేట్ లిమిటెడ్

తేది : 29.08.2025
ప్రదేశం : హైదరాబాద్

సంపాదకీయం

ప్రకృతి వైపరీత్యాలు

గత కొంతకాలంగా పలు రాష్ట్రాల్లో అనూహ్యంగా భారీ వర్షాలు పడి, జన జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. గంటల వ్యవధిలోనే అత్యధిక వర్షపాతం నమోదై, ఆకస్మిక వరదలు ముంచెత్తుతున్నాయి. వాగులూ వంకలూ, నదీనదాలూ ఉప్పొంగి, తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీ, హర్యానా, జమ్ము కాశ్మీర్, తెలంగాణ తదితర రాష్ట్రాల్లో అధిక వర్షాలు నమోదయ్యాయి. పెద్దఎత్తున ఆస్తినష్టం, ప్రాణనష్టం సంభవించాయి. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, జమ్ము కాశ్మీర్‌లలో ఏటవాలు భూభాగాల్లోని నిర్మాణాలూ, నివాసాలూ చూస్తుండగానే జల ప్రవాహంలో కొట్టుకుపోయాయి. ఉత్తరాఖండ్‌లోని ధారావి పట్టణం చాలా భాగం ఉనికిలో లేకుండా పోయింది. జమ్ము కాశ్మీర్లో కొండ చరియలు విరిగిపడి, 32 మంది వరకూ వైష్ణోదేవి యాత్రికులు దుర్మరణం చెందారు. గడిచిన 40 రోజుల్లో దేశం మొత్తమ్మీద భారీ వర్షాలూ, వరదలు కారణంగా సుమారు వెయ్యి మంది ప్రాణాలు కోల్పోయారు. రహదారులు, వంతెనలు, భవనాలు, పంటలూ అస్తవ్యస్తమయ్యాయి. వేల కోట్ల ఆస్తినష్టం జరిగింది.

ప్రతి ఏటా వర్షాలూ వరదలూ రావడం సాధారణమే అయినప్పటికీ – వాతావరణంలో ఇంత అపసవ్యత, అస్తవ్యస్తత ఎందుకు సంభవిస్తోంది? కురిస్తే అధిక వర్షం, లేకుంటే ఉష్ణతాపం ఎందుకు సర్వ సాధారణ దృశ్యంగా మారిపోతోంది? ఇలాంటి అంశాలను శాస్త్రీయంగా కనుక్కొని, పరిష్కార మార్గాలను అన్వేషించాలి. అంతర్జాతీయ వాతావరణ నిపుణుల అధ్యయనం ప్రకారం ... పర్యావరణ రక్షణ వ్యవస్థలు కొన్ని దశాబ్దాలుగా దారుణంగా దెబ్బతిన్నాయి. దాని ఫలితమే వాతావరణంలో ఇంత అస్తవ్యస్తత. అంచనాకు అందని అతి, అనావృష్టుల వైపరీత్యం! దక్షిణాసియా దేశాలైన చైనా, భారత్, పాకిస్తాన్‌లో మునుపెన్నడూ లేని విధంగా ప్రకృతి విపత్తులు సంభవిస్తున్నాయి. ఒకే ప్రాంతంలో క్లౌడ్ బరస్ట్ సంభవించి, అధిక వర్షపాతం నమోదవ్వడం; ఆకస్మిక వరదలు ముంచెత్తటం కనిపిస్తోంది. పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా మాన్సూన్ టర్ఫ్ (రుతుపవన పీడన రేఖ) నెమ్మదిగా దక్షిణ దిశగా కదలటమే దీనికి కారణమని వాతావరణ శాస్త్రవేత్తల పరిశీలన. తీవ్రంగా ఎండలు కాయడం, ఆ వెంటనే అధిక పీడనం ఏర్పడి భారీ వర్షపాతం సంభవించటం సాధారణ ప్రక్రియగా మారిపోయిందని చెబుతున్నారు. అడవుల నరికివేత, ఉష్ణోగ్రతల పెరుగుదల పర్యవసానంగా నియంత్రణలో లేని అస్థిరమైన వాతావరణం ఏర్పడుతుందని వివరిస్తున్నారు. పర్యావరణ సమతుల్యతను పునరుద్ధరించటం, పరిరక్షించటం మాత్రమే ఈ సమస్య పరిష్కారానికి ఏకైక మార్గం.

అభివృద్ధి, ఆధునీకరణ పేరిట అధిక లాభాలను గుంజుకోవటానికి అడవుల మీద, ప్రకృతి వనరుల మీదా కార్పొరేట్లు చాలా కాలంగా కన్నేశారు. వారికి అనుగుణంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ పర్యావరణానికి హాని చేసే విధంగా అటు గిరి అడవులను, ఇటు మడ అడవులను పెట్టుబడిదారులకు అప్పగించే విధానాలను అవలంబిస్తున్నాయి. ఈశాన్య రాష్ట్రాల్లో వందలాది విద్యుత్ ప్రాజెక్టులు, విలాస రిసార్టులూ నదీ ప్రవాహ మార్గాలపై నిర్మితమయ్యాయి. బాక్సైట్, లేటరైట్ తవ్వకాల పేరిట దట్టమైన అడవులను కార్పొరేట్ల పరం చేయటానికి పాలకులు చట్టాలకు పాతరేసి మరీ తలుపులు తెరుస్తున్నారు. అడవులను, నదులను, ప్రకృతి వనరులను చిన్నాభిన్నం చేసే విధ్వంసక విధానాలనే అభివృద్ధి నమూనాలుగా బొంకుతూ, అడ్డొచ్చిన రైతులపై, గిరిజనులపై, ప్రజాసంఘాలపై నిర్బంధకాండ సాగిస్తున్నారు.

ప్రకృతిలోని చెట్టూ చేమా, నింగీ నేలా, ఏరూ నీరూ భూమ్మీద నివసించే అందరివీ. వాటిని ఏ కొందరికో విచక్షణా రహితంగా ధారాదత్తం చేస్తే సహజ రక్షిత వ్యవస్థలు నాశనమవుతాయి. ప్రకృతి వైపరీత్యాలు ముంచుకొస్తాయి. కాబట్టి, పాలకులు ప్రజలను, ప్రకృతిని పరిగణనలోకి తీసుకొని, విధానాలను రూపొందించాలి. సమగ్రమైన పర్యావరణ పరిరక్షణ విధానాన్ని రూపొందించి, కచ్చితంగా అమలు చేయాలి. నివాసాలు నీట మునిగితే, ప్రజలు ప్రాణాలు కోల్పోతే– అదేదో దైవలీల అని, పాప ప్రక్షాళన అని ఉత్తరాఖండ్ మంత్రి ఒకరు క్రూర పరిహాసం చేశారు. కార్పొరేట్లు ప్రకృతి వనరులను ధ్వంసం చేస్తుంటే – ఆ నిజాన్ని గ్రహించకుండా మతవాదులు ప్రజలను కర్మ సిద్ధాంతాల్లో ముంచెత్తుతారు. వీరిద్దరి బంధమే ప్రజలకు, పర్యావరణానికి పెను ప్రమాదమన్న నిజాన్ని ప్రతి ఒక్కరూ గుర్తెరగాలి.

మహనీయుల మాట

విప్లవం పెట్టుబడిదారులకు వ్యతిరేకంగానా? అదే కీలకాంశం. ఎందుకంటే పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా విప్లవం తేకుండా శాంతి నెలకొల్పడం, త్వరగా యుద్ధం ముగించడం సాధ్యం కావు. ఇప్పుడు రెండే ప్రయత్నాలు మిగిలాయి. సర్వనాశనమైపోవడమా? లేక పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా విప్లవం తేవడమా?

- వి.ఐ. లెనిన్

విశ్లేషణ

ప్రధాని నోట చరిత్ర వక్రీకరణ

ఎం.ఎ. బేబి

డెబ్బై తొమ్మిదవ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి మోడీ ఎర్రకోట బురుజుల మీద మన జాతీయ జెండాను ఎగురవేసి జాతినుద్దేశించి ప్రసంగించారు. విచిత్రంగా ఈ అధికారిక కార్యక్రమాన్ని అడ్డం పెట్టుకుని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్.ఎస్.ఎస్)ను ఎనలేని రీతిలో కీర్తించారు. ఆర్.ఎస్.ఎస్ నూరేళ్లపాటు ఈ దేశానికి చేసిన సేవలు అసమానం, ఇది ఒక సువర్ణాధ్యాయం అని ప్రకటించారు.

దేశానికి ఆర్.ఎస్.ఎస్ చేసిన సేవలను శ్లాఘించడానికి స్వాతంత్ర్య దినోత్సవ సంబరాన్ని ఎంచుకోవడం సరికాదు. ఆర్.ఎస్.ఎస్ బాకా పత్రిక ఆర్గనైజర్ 1947 ఆగస్టు 14 సంచిక సంపాదకీయంలో మన త్రివర్ణ పతాకాన్ని తీవ్రంగా కించపరిచే రాతలు రాసింది. మన జాతీయ జెండాను అవమానించడానికి నిస్సిగ్గుగా ప్రయత్నించింది. 'అదృష్టం తలుపు తట్టి అధికారంలోకి వచ్చిన వాళ్లు మన చేతుల్లో త్రివర్ణ పతాకాలు ఉంచుతారు. కానీ వాటిని అసలైన హిందువులు ఎవరూ గౌరవించరు. సొంతం చేసుకోరు. మూడు అంకెలంటేనే అరిష్టం. అలాంటిది మూడు రంగుల జెండా సమాజం మీద చెడు ప్రభావం వేస్తుంది. దేశానికి హాని చేస్తుంది' అని ఆర్.ఎస్.ఎస్ అధికారిక పత్రిక ప్రకటించింది. అలాంటిది ఏ ఆర్.ఎస్.ఎస్ అయితే మన జాతీయ జెండాను ఇన్నాళ్లూ తీవ్రంగా ద్వేషిస్తూ వచ్చిందో అదే మువ్వన్నెల జెండాను ఎగురవేసి అదే ఆర్.ఎస్.ఎస్ గురించి మోడీ గొప్పలు చెప్పడం ఉంది చూశారూ! ఇంతకు మించిన వైపరీత్యం మరొకటి ఉండదు.

'జాతికి సేవ చేస్తూ నూరేళ్లపాటు సాగించిన ఈ ప్రయాణంలో తమ వంతు పాత్ర పోషించిన స్వయం సేవకులు అందరినీ ఈ సందర్భంగా గౌరవంగా గుర్తు చేసుకుంటున్నా. వారి సేవలు మనకు స్ఫూర్తిగా నిలుస్తాయి.' అని పేర్కొన్నారు మోడీ. ఆర్.ఎస్.ఎస్ మన దేశానికి చేసిన సేవలను స్వయానా ప్రధాని మోడీయే జాతికి గుర్తు చేసే ప్రయత్నం చేశారు కాబట్టి...ఇప్పుడు యావత్ దేశం ఆర్.ఎస్.ఎస్ చేసిన 'సోకాల్డ్' సేవలను ఒకసారి మననం చేసుకోవడం అవసరం. ఆర్.ఎస్.ఎస్ సిద్ధాంతవేత్త, ఆ సంస్థ రెండో 'సర్ పంఘ్ చాలక్' అయిన ఎం.ఎస్. గోల్వాల్కర్ అయితే బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడి స్వయం సేవకులు తమ శక్తియుక్తులను వ్యర్థం చేసుకోవద్దని పిలుపునిచ్చాడు. అదీ స్వాతంత్ర్య పోరాటం పెనువెల్లువలా సాగుతున్న నేపథ్యంలో బ్రిటిష్ వలస పాలన వ్యతిరేక పోరాటం నుండి ఆర్.ఎస్.ఎస్ దూరంగా ఉంటూ వచ్చిందనేది బహిరంగ సత్యమే. ఇదీ ఆర్.యస్.యస్ దేశానికి చేసిన గొప్ప సేవ.

1921లో అహ్మదాబాద్‌లో జరిగిన ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఎ.ఐ.సి.సి) సమావేశంలో సంపూర్ణ స్వరాజ్యాన్ని డిమాండ్ చెయ్యాలని ప్రతిపాదించిన మౌలానా హజరత్ మెహానీ ఒక కమ్యూనిస్టు. ఎనిమిదేళ్ళ తర్వాత లాహోర్‌లో జరిగిన ఎ.ఐ.సి.సి సదస్సు 'సంపూర్ణ స్వరాజ్యాన్ని' కోరుతూ ఒక తీర్మానం ఆమోదించింది. దరిమిలా జవహర్‌లాల్ నెహ్రూ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించాడు. 1930 జనవరి 26వ తేదీని స్వాతంత్ర్య దినోత్సవంగా పరిగణిస్తూ భారతీయులు అందరూ త్రివర్ణ పతాకాన్ని ఎగురవెయ్యాలని ఎ.ఐ.సి.సి పిలుపునిచ్చింది. కానీ ఆర్.యస్.యస్ వ్యవస్థాపకుడు, తొలి సర్‌సంఘ్ చాలక్ అయిన కె.బి.హెడ్గెవార్ మాత్రం అదే జనవరి 26న 'కాషాయ ధ్వజాన్ని' ఎగురవేసి తమ భక్తి ప్రపత్తులు చాటుకోవాలని ఆర్.యస్.యస్ శాఖలన్నింటినీ ఆదేశిస్తూ 1930 జనవరి 21న ఒక సర్క్యులర్ జారీ చేశాడు. దీన్ని బట్టే మన త్రివర్ణ పతాకం పట్ల ఆర్.యస్.యస్ విముఖత ఈనాటిది కాదనీ, మన దేశానికి స్వాతంత్ర్యం రాక పూర్వకాలం నుండీ ఆర్.యస్.యస్‌కు ఈ జబ్బు ఉన్నదని మనం అర్థం చేసుకోవచ్చు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత యాభై ఏళ్ళపాటు నాగపూర్‌లోని ఆర్.యస్.యస్ ప్రధాన కార్యాలయం మీద ఏనాడూ జాతీయ జెండాను ఎగురవేయలేదు.

అఖిల భారత హిందూ మహాసభ నాయకుడు వినాయక్ దామోదర్ సావర్కర్‌ను ఇదే సంఘ్ పరివారం 'వీర' సావర్కర్‌గా ప్రస్తుతించి, గొప్ప స్వాతంత్ర్యోద్యమ నాయకుడిగా చలామణి చేస్తున్నది. అయితే ఆ 'వీరుడు' తొలినాళ్ళలో తాను స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని తప్పు చేశానని పశ్చాత్తాప పడ్డాడు. 'మిక్కిలి దయగల బ్రిటిష్ ప్రభుత్వం' తనను దారి తప్పిన కొడుకుగా పరిగణించి ఖైదు నుండి విడుదల చేస్తే ఇకముందు ఎన్నడూ స్వాతంత్ర్య ఉద్యమంలో పాలుపంచుకోనని వేడుకున్నాడు. ఆ మేరకు తన మాటా నిలబెట్టుకున్నాడు. 'క్విట్ ఇండియా' పిలుపును హిందూ మహాసభ బహిరంగంగానే వ్యతిరేకించడమే కాక ఆ 'పిలుపు'ను బహిష్కరించమని కోరింది. ఇటువంటి ద్రోహ చరిత్రగల సావర్కర్ చిత్ర పటాన్ని 2003లో నాటి ప్రధాని వాజ్‌పేయి మన దేశ అత్యున్నత చట్ట సభ అయిన పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ఆవిష్కరించారు. మోడీ ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసి ఈ దఫా అదే సావర్కర్ చిత్రాన్ని...జాతి పిత మహాత్మా గాంధీ, మన జాతీయ పతాక చిత్రాలకన్నా పైన నిలబెట్టింది. స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియచెబుతూ కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖల సామాజిక మాధ్యమం అయిన 'ఎక్స్'లో ఈ మేరకు ఒక ట్వీట్‌ను పోస్టు చేసింది.

మహాత్మా గాంధీ బ్రిటిష్ వలస పాలకులకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసి పలుమార్లు జైలు శిక్షను అనుభవిస్తే, సావర్కర్ జైలు నుండి విడుదల చెయ్యమని కోరుతూ వలస పాలకులకు పలుమార్లు క్షమాభిక్ష పిటిషన్‌లు పెట్టుకున్నాడు. గాంధీజీ హత్యకు పాల్పడిన వారిలో ఇదే సావర్కర్ కూడా ఒక ముద్దాయిగా వున్నాడు. గాంధీని తుపాకితో కాల్చింది నాథూరామ్ గాడ్సే అయినప్పటికీ, అతను సావర్కర్ తీవ్రవాద భావజాలాన్ని పుణికి పుచ్చుకున్నవాడు. ఆర్.యస్.యస్ తో సంబంధ బాంధవ్యాలు ఉన్న మనిషి. అయినా మోడీ ప్రభుత్వం ఈ దేశానికి ఆర్.యస్.యస్, సావర్కర్‌లు స్వాతంత్ర్యం ప్రసాదించారని జనాన్ని నమ్మించేందుకు ప్రయత్నిస్తున్నది. ఈ రకంగా చరిత్రను అడ్డగోలుగా వక్రీకరించి తిరగ రాసే ధోరణి దేశవ్యాప్తంగా నడుస్తున్నది.

నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్.సి.ఇ.ఆర్.టి) అనేది మన దేశంలో నాణ్యమైన పాఠశాల విద్యను పెంపొందించేందుకు ఉద్దేశించిన స్వయం ప్రతిపత్తి గల సంస్థ. అటువంటి సంస్థ గత కొంత కాలంగా పాఠ్యాంశాలను పాలక ప్రభుత్వ సైద్ధాంతిక భావజాలానికి అనుగుణంగా మార్పులు చేస్తూ వస్తున్నది. చరిత్ర పాఠం నుండి అర్యుల వలస సిద్ధాంతాన్ని తప్పించింది. చారిత్రక వాస్తవాలను వక్రీకరించడం, సామాజిక శాస్త్ర పాఠ్యాంశాలలో (పర) మత అసహనాన్ని పెంచడం, ప్రత్యేకించి మొఘలుల పరిపాలనా కాలంలో ఇటువంటి ధోరణులను ఏర్చికూర్చడం వంటి తప్పుడు పనులకు పాల్పడుతున్నది. ఆంగ్లేయులతో జరిగిన నాలుగు మైసూర్ యుద్ధాల్లో పాల్గొన్న టిప్పు సుల్తాన్, హైదర్ అలీ వంటి కీలకమైన స్వాతంత్ర్య సమరయోధుల గురించిన ప్రస్తావనలను పాఠ్యాంశాల నుండి తొలగించింది. రాజనీతి శాస్త్రం, చరిత్ర పాఠ్యాంశాల నుండి బాబ్రీ మసీదు విధ్వంసం, గుజరాత్ మారణకాండ, సమకాలీన రాజకీయాల్లో హిందూత్వ వంటి అంశాలను తప్పించేసింది. కాని భారతదేశ విభజన గురించి మాత్రం తరచూ గుర్తు చేస్తుంటారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ప్రధాని మోడీ కూడా అదే అంశాన్ని ప్రస్తావించారు.

అలాగే భారతదేశ ఆర్థిక వ్యవస్థ గురించి, తన ప్రభుత్వం ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసిన తీరు గురించి ప్రపంచ దేశాలు చాలా విశ్వాసం వ్యక్తం చేశాయని మోడీ చెప్పుకొచ్చారు. ఇందుకు తగ్గ గణాంక ఆధారాలు లేకున్నా మన దేశ ఆర్థిక వ్యవస్థ భేషుగ్గా ఉందని చెప్పుకొచ్చిన ప్రధాని...అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల ప్రభావం గురించి మాట మాత్రంగా కూడా ప్రస్తావించలేదు. ఎట్టి పరిస్థితిలోనూ అమెరికా ఒత్తిడికి తలొగ్గకుండా దేశ ఆర్థిక సార్వభౌమత్వాన్ని కాపాడుకుందామని కనీసం ఈ సందర్భంగానైనా ప్రధాని ప్రకటిస్తారని ప్రజలు ఆకాంక్షించారు. కానీ ప్రధాని ప్రజల ఆకాంక్షలను వమ్ము చేశారు. 'ఐక్యతకు కట్టుబడి ఉండడం మన ఉమ్మడి లక్ష్యం కావాలి. మన ఐక్యతను ఏ శక్తీ దెబ్బ తియ్యలేదు' అంటూ ముగింపులో ప్రకటించారు. కానీ ఈ దేశ ప్రజానీకంలో చీలికలు సృష్టించడానికి, ప్రతేకించి పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడి తదనంతర పరిణామాల సందర్భంగా తన స్వంత పార్టీ మనుషులు, అనుబంధ సంఘాలు పోషించిన విద్వేషపూరిత పాత్ర గురించి మౌనం పాటించారు.

ఇది మన నయా భారతం. అసలు ఉనికిలో లేని చరిత్రను సృష్టించి, దానిని మన ఘన చరిత మీద బలవంతంగా రుద్ది మసకబార్చాలని ప్రయత్నిస్తున్నారు. సత్యాన్ని సమాధి చేయాలని తీవ్రంగా ప్రయత్నాలు జరుగుతున్న నేపథ్యంలో అదే సత్యాన్ని తిరిగి ప్రజలకు తెలియజెప్పడం ప్రతి భారతీయుడి కర్తవ్యం. ఆర్.యస్.యస్ భావజాలాన్ని వ్యతిరేకించిన వారిని అణిచివేయాలనే ఆర్.యస్.యస్ నిరంకుశ ప్రణాళికను అమలు చేయడానికి అవసరమైన సైతం మోడీ ప్రభుత్వం రూపొందించే ప్రయత్నంలో ఉన్నది. కాబట్టి మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడానికి మనమంతా అప్రమత్తంగా ఉండాలి.

(వ్యాసకర్త సిపియం ప్రధాన కార్యదర్శి)

★

ఆర్.ఎస్.ఎస్ సిద్ధాంతవేత్త, ఆ సంస్థ రెండో 'సర్ పంఘ్ చాలక్' అయిన ఎం.ఎస్. గోల్వాల్కర్ అయితే బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడి స్వయం సేవకులు తమ శక్తియుక్తులను వ్యర్థం చేసుకోవద్దని పిలుపునిచ్చాడు. అదీ స్వాతంత్ర్య పోరాటం పెనువెల్లువలా సాగుతున్న నేపథ్యంలో బ్రిటిష్ వలస పాలన వ్యతిరేక పోరాటం నుండి ఆర్.ఎస్.ఎస్ దూరంగా ఉంటూ వచ్చిందనేది బహిరంగ సత్యమే. ఇదీ ఆర్.యస్.యస్ దేశానికి చేసిన గొప్ప సేవ.

అలాగే భారతదేశ ఆర్థిక వ్యవస్థ గురించి, తన ప్రభుత్వం ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసిన తీరు గురించి ప్రపంచ దేశాలు చాలా విశ్వాసం వ్యక్తం చేశాయని మోడీ చెప్పుకొచ్చారు. ఇందుకు తగ్గ గణాంక ఆధారాలు లేకున్నా మన దేశ ఆర్థిక వ్యవస్థ భేషుగ్గా ఉందని చెప్పుకొచ్చిన ప్రధాని...అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల ప్రభావం గురించి మాట మాత్రంగా కూడా ప్రస్తావించలేదు. ఎట్టి పరిస్థితిలోనూ అమెరికా ఒత్తిడికి తలొగ్గకుండా దేశ ఆర్థిక సార్వభౌమత్వాన్ని కాపాడుకుందామని కనీసం ఈ సందర్భంగానైనా ప్రధాని ప్రకటిస్తారని ప్రజలు కాంక్షించారు. కానీ ప్రధాని ప్రజల ఆకాంక్షలను వమ్ము చేశారు.

అసలు ఉనికిలో లేని చరిత్రను సృష్టించి, దానిని మన ఘన చరిత మీద బలవంతంగా రుద్ది మసకబార్చాలని ప్రయత్నిస్తున్నారు. సత్యాన్ని సమాధి చేయాలని తీవ్రంగా ప్రయత్నాలు జరుగుతున్న నేపథ్యంలో అదే సత్యాన్ని తిరిగి ప్రజలకు తెలియజెప్పడం ప్రతి భారతీయుడి కర్తవ్యం.

వ్యాఖ్య

ప్రజాస్వామ్యానికి ప్రమాదం 130వ రాజ్యాంగ సవరణ

వి. రాంభూపాల్

పార్లమెంట్ సమావేశాల్లో పహల్గాం ఉగ్ర దాడి, ట్రంప్ సుంకాల పెంపు, ఉపరాష్ట్రపతి ఆకస్మిక రాజీనామా, ముఖ్యంగా బీహార్‌లో 65 లక్షల మంది ఓటర్ల తొలగింపు వంటి కీలక అంశాలు మోడీ ప్రభుత్వాన్ని ఇరకాటంలోకి నెట్టాయి. కేంద్ర పాలకులు జవాబు చెప్పుకోవలసి వచ్చింది. ప్రతిపక్షాల విమర్శలకు ప్రజల్లో వస్తున్న సానుకూలతలను గమనించిన ప్రభుత్వం ఆగస్టు 12నే ఉభయ సభలను నిరవధికంగా వాయిదా వేయాలనుకున్నది. ఆ తర్వాత ఏం జరిగిందో గానీ, ఆగస్టు 20 వరకు సమావేశాలను కొనసాగించారు. పార్లమెంటు వాయిదా పడటానికి ఒక రోజు ముందు 19వ తేది రాత్రి బాగా పొద్దుపోయిన తర్వాత కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఎజెండాలో లేని 130వ రాజ్యాంగ సవరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. 'ప్రజా ప్రయోజనాలు, సంక్షేమం, సుపరిపాలన' పేరుతో ఈ బిల్లును ప్రతిపాదించారు. దీని ప్రకారం కనీసం ఐదు సంవత్సరాల శిక్ష విధించదగిన విషయాలలో 30 రోజుల పాటు జైలులో ఉన్న ముఖ్యమంత్రులు, మంత్రులు, ప్రధానమంత్రి ఆ పదవుల నుండి తొలగించబడతారు. ఈ సవరణ చట్టంగా మారాలంటే పార్లమెంటులో 2/3 వంతు ఆమోదం అవసరం. లోక్‌సభలో బిజెపి కి సాధారణ మెజారిటీ కూడా లేదు. ఈ ప్రతిపాదనను చట్టంగా మార్చడానికి ఎన్‌డిఎ కూటమి పార్టీలతో పాటు ప్రతిపక్షాల నుండి కొందరి మద్దతు పొందాలి. బిల్లు ఆమోదం అవుతుందా కాదా అన్నది పక్కన బెడితే ప్రతిపక్షాల నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిరపరచేందుకు, దేశ ఫెడరల్ వ్యవస్థను దెబ్బ తీసేందుకు ఈ బిల్లు తెస్తున్నారని ప్రతిపక్షాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. వారు నేరగాళ్ళు, అవినీతిపరులు కాబట్టి ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నారని దేశ ప్రధాని, కేంద్ర హోంమంత్రి, వారి అనుంగ మీడియా ప్రతిపక్షాలపై ఎదురు దాడికి దిగాయి.

ఎదుటి వారికే నీతులు

గత పదకొండు సంవత్సరాలుగా ప్రజాస్వామ్యానికి గోతులు తవ్వుతున్నవారే దేశానికి నీతులు చెబుతున్నారు. ఈ కాలంలో జాతీయ ఎన్నికల కమిషన్ ఎన్నడూ లేనంతగా అప్రదిష్టపాలయింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్, సిబిఐ, ఆదాయ పన్ను శాఖల దుర్వినియోగం, ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలలో గవర్నర్ల తీరు, సార్వజనీన ఓటు హక్కు, పౌరసత్వం, పౌర స్వేచ్ఛ, చట్టసభల నిర్వహణ ఇలా ఒకటేమిటి అన్ని ప్రజాస్వామ్య విలువలకు పాతరేస్తున్నారు. ప్రతిపక్షాలను, వాటి నేతలను తీవ్రంగా దెబ్బ తీయడం కోసం తెచ్చిన 130వ రాజ్యాంగ సవరణ బిల్లుకు నేరమయ, అవినీతి అడ్డుకట్ట అనేది ఒక ముసుగు మాత్రమే. రాజకీయాల్లో నేరగాళ్ళను, అవినీతిపరులను అరికట్టాలంటే అందరికంటే ముందుగా అత్యధిక మంది బిజెపి ఎంపీ, ఎమ్మెల్యేలను అరెస్టు చేయాల్సి వుంటుంది. ఎందుకంటే ప్రస్తుత పార్లమెంట్ సభ్యుల్లో 63 మంది బిజెపి ఎంపీలు తీవ్రమైన క్రిమినల్ కేసుల్లో వున్నట్లు వారి అఫిడవిట్‌లలో పేర్కొన్నారు. ఇందులో అత్యధికం అంటే 34 మంది ఉత్తరప్రదేశ్‌కు చెందిన వారే. అలాగే దేశంలో 1,200 మంది ఎమ్మెల్యేలు ఐదు సంవత్సరాల కంటే ఎక్కువ జైలు శిక్ష పడే కేసుల్లో ఉన్నారు. ఇందులో కూడా ఉత్తరప్రదేశ్‌దే అగ్రస్థానం. ఆ రాష్ట్ర ఎమ్మెల్యేలలో 154 మందిపై తీవ్రమైన క్రిమినల్ కేసులు వున్నాయి. కేంద్ర ప్రభుత్వానికి కీలక మద్దతుదారులుగా వున్న తెలుగుదేశం ఎమ్మెల్యేలలో 61 శాతం మంది కేసుల్లో వున్నారు. తన నలుపు తాను కానక లోకానికి నీతులు చెబుతున్నారు.

ప్రతిపక్షాలపై దాడి

పదకొండు సంవత్సరాల బిజెపి పాలనలో 11 రాష్ట్రాల్లో ఎన్నికల్లో గెలిచినా ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలను కొనడం లేదా కేసులను చూపి బెదిరించడం ద్వారానే అధికారాన్ని హస్తగతం చేసుకున్నది. ఈ కాలంలో కేంద్ర సంస్థలు ప్రతిపక్ష పార్టీల నేతలను వెంటాడుతూనే వున్నాయి. ప్రస్తుత ముఖ్యమంత్రులు, రాష్ట్ర మంత్రులు సుదీర్ఘ కాలం జైలు శిక్షకు గురయ్యారు. మోడీ ప్రభుత్వ లెక్కల ప్రకారం 2015–2025 మధ్య ప్రతిపక్ష రాజకీయ నాయకులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇ.డి) 193 కేసులు నమోదు చేసింది. ఆ వెంటనే మోడీ మీడియా కేసులకు గురయిన నాయకుల వ్యక్తిత్వాన్ని, ఆ పార్టీల విశ్వసనీయతను దెబ్బ తీసే విధంగా టీవీల్లో చర్చలు, పత్రికల్లో విశ్లేషణలు చేశాయి. అయితే వాస్తవం ఏమిటంటే ఈ 193 కేసుల్లో కేవలం 2 కేసులలో మాత్రమే దోషులుగా నిర్ధారితమయ్యారు. అంటే నేరం రుజువైంది కేవలం 1 శాతం మాత్రమే. ఈ కాలంలో ముఖ్యమంత్రులు కేజ్రీవాల్, శిబు సోరెన్ లతో సహా రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు అనేకమంది అరెస్టు అయ్యారు. ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక ప్రకారం, 2014 నుండి ఇప్పటి వరకు 12 మంది ప్రతిపక్ష మంత్రులు జైలులో ఉన్నారు. వీరిలో ఎక్కువ మంది 30 రోజులకు పైగా జైలులో ఉన్నారు. 2014లో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి 95 శాతం ఇ.డి కేసులు ప్రతిపక్ష నాయకులపైనే నమోదయ్యాయని ఆ పత్రిక నివేదిక తెలిపింది. 2014 నుండి 2022 సెప్టెంబర్ మధ్య, 121 మంది ప్రముఖ నాయకులు ఇ.డి రాడార్ పరిధిలోకి వచ్చారని, వారిలో 115 మంది ప్రతిపక్ష నాయకులు ఉన్నారని ఆ పత్రిక తెలిపింది. 2014లో నరేంద్ర మోడీ తొలిసారిగా ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుండి అవినీతి కేసుల్లో కేంద్ర సంస్థల దర్యాప్తును ఎదుర్కొంటున్న ప్రతిపక్షానికి చెందిన 25 మంది ప్రముఖ రాజకీయ నాయకులు, బిజెపి లోకి చేరారు. వీరిలో 23 మంది నాయకులు దర్యాప్తు సంస్థల కేసుల నుండి ఉపశమనం పొందారని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నివేదిక తెలిపింది. ప్రతిపక్ష నాయకులు పార్టీ మారి బిజెపిలో లేదా ఎన్డీఏకు మద్దతు ఇచ్చే ఇతర పార్టీలలో చేరినప్పుడు 'కేసులు' రహస్యంగా మాయమైన సంఘటనలు అనేకం ఉన్నాయి.



కొత్త బిల్లు అమల్లోకి వస్తే ?

పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన 130వ రాజ్యాంగ సవరణ బిల్లు అమల్లోకి వస్తే, ముఖ్యమంత్రిని లేదా మంత్రిని నామినేట్ చేసిన అధికార పార్టీతో ఎటువంటి సంప్రదింపులు లేకుండానే మంత్రివర్గం నుండి తొలగించవచ్చు. అంతేకాకుండా, మోపబడిన క్రిమినల్ చర్య నుండి నిర్దోషిగా విడుదలైతే ఆ వ్యక్తి తిరిగి పదవిలోకి వస్తాడని ఎటువంటి హామీ ఇందులో లేదు. ఇంకా, చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం (ఉపా) వంటి కొన్ని చట్టాల కింద అరెస్టు చేసిన వారికి 5 సంవత్సరాలకు కూడా బెయిల్ రాని కఠోర వాస్తవాలను చూస్తున్నాము. ప్రస్తుతం జైళ్లలో మగ్గుతున్న వారిలో 90 శాతం మంది విచారణలో వున్న ఖైదీలే. ఈ కొత్త బిల్లు ప్రధాన మంత్రి పదవిని కూడా జవాబుదారీగా చేస్తుంది కదా అని అమాయకంగా బిజెపి నేతలు ప్రచారం చేస్తున్నారు. ఇ.డి, సిబిఐ వంటి దర్యాప్తు సంస్థలపై ప్రధానమంత్రికి పూర్తి అధికారం ఉన్నందున, ఆ సంస్థలు ఎప్పుడైనా ప్రధాన మంత్రిపైన లేదా ఆయన పార్టీకి చెందిన ముఖ్యమంత్రులు, మంత్రుల పైన కేసులు నమోదు చేయగలవని ఆశించగలమా?

ప్రజాస్వామ్యానికి ప్రమాదం

130వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రజాస్వామ్యానికి తీవ్ర ప్రమాదాన్ని తెస్తుంది. కోర్టులు చేసే నేర నిరూపణలతో సంబంధం లేకుండా నేరారోపణ, అరెస్టులు, జైల్లో వున్న రోజుల ప్రాతిపదికన అనర్హత వేటు వేయడం సహజ న్యాయ సూత్రాలకే విరుద్ధం. వ్యక్తులపై సులభంగా అభియోగాలు మోపడం, అరెస్టు చేయడం, నిర్బంధించడం, బెయిల్ రాకుండా అడ్డుకోవడం జరుగుతున్న నేటి పరిస్థితుల్లో ఈ బిల్లు ఖచ్చితంగా రాజకీయ ప్రత్యర్థులను, ఆయా పార్టీలను తుడిచిపెట్టడానికి ఒక ఆయుధంగా మారుతుంది. పార్లమెంటరీ, న్యాయపరమైన అధికారాలను ఇది నియంత్రిస్తుంది. కేంద్రానికి అపరిమిత అధికారాలను కట్టబెడుతుంది. నేరారోపణకు గురైన వ్యక్తి హక్కులను నేరం రుజువు కాకముందే కాలరాస్తుంది. అధికారాల విభజనను ఇది అతిక్రమిస్తుంది. ఇప్పటికే కొనసాగుతున్న రాజకీయ దుర్వినియోగాన్ని చట్టబద్ధం చేస్తుంది.

బీహార్‌లో లక్షల ఓట్లు తొలగించిన సర్ విధానాన్ని దేశమంతా అమలు చేయ ప్రయత్నం, పౌరసత్వ సమస్య, రాజ్యాంగ సంస్థల దుర్వినియోగం, 130వ రాజ్యాంగ సవరణ కేంద్ర ప్రభుత్వ నయా ఫాసిస్టు విధానాల అమలులో భాగంగా జరుగుతున్నాయి. ఇండియా వేదిక పక్షాన పోటీ చేస్తున్న ఉపరాష్ట్రపతి అభ్యర్థిపై జరుగుతున్న వ్యక్తిగత దాడి కూడా ఇందులో భాగమే. ప్రాంతీయ పార్టీలకు అత్యంత ప్రమాదకరమైన బిల్లును మన రాష్ట్రంలోని టిడిపి, వైసిపి పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాలి. ఆ పార్టీల ముఖ్య నాయకులపై వున్న కేసులను ఆధారం చేసుకుని ఇప్పటికే రాష్ట్ర అభివృద్ధితో, రాష్ట్ర రాజకీయాలతో కేంద్రం ఆడుకుంటున్నది. ప్రస్తుత బిల్లు చట్టం అయితే తమ పరిస్థితి ఏమిటో ఆయా పార్టీల నేతలు, వారి అనుయాయులు ఆలోచించాలి. ప్రజాస్వామ్యానికి, ఫెడరల్ స్ఫూర్తికి వ్యతిరేకమైన ఈ బిల్లుకు వ్యతిరేకంగా ప్రజాతంత్ర వాదులతో కలిసి ఉద్యమించాలి.

/ వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు /

“ 130వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రజాస్వామ్యానికి తీవ్ర ప్రమాదాన్ని తెస్తుంది. కోర్టులు చేసే నేర నిరూపణలతో సంబంధం లేకుండా నేరారోపణ, అరెస్టులు, జైల్లో వున్న రోజుల ప్రాతిపదికన అనర్హత వేటు వేయడం సహజ న్యాయ సూత్రాలకే విరుద్ధం. వ్యక్తులపై సులభంగా అభియోగాలు మోపడం, అరెస్టు చేయడం, నిర్బంధించడం, బెయిల్ రాకుండా అడ్డుకోవడం జరుగుతున్న నేటి పరిస్థితుల్లో ఈ బిల్లు ఖచ్చితంగా రాజకీయ ప్రత్యర్థులను, ఆయా పార్టీలను తుడిచిపెట్టడానికి ఒక ఆయుధంగా మారుతుంది. పార్లమెంటరీ, న్యాయపరమైన అధికారాలను ఇది నియంత్రిస్తుంది. కేంద్రానికి అపరిమిత అధికారాలను కట్టబెడుతుంది. నేరారోపణకు గురైన వ్యక్తి హక్కులను నేరం రుజువు కాకముందే కాలరాస్తుంది. అధికారాల విభజనను ఇది అతిక్రమిస్తుంది. ఇప్పటికే కొనసాగుతున్న రాజకీయ దుర్వినియోగాన్ని చట్టబద్ధం చేస్తుంది. ”

కేంద్ర శాసనశాఖ అదనపు కార్యదర్శిగా కొడారి విజయ్ కుమార్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర శాసన శాఖ అదనపు కార్యదర్శిగా తిరుపతికి చెందిన కొడారి విజయ్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు అపాయింట్మెంట్ కమిటీ ఆఫ్ క్యాబినెట్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. విజయ్ కుమార్ 2001లో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో ఇండియన్ లీగల్ సర్వీస్‌లో సహాయ శాసన సలహా-దారుగా ఎంపికై వివిధ హోదాలలో పనిచేసి ప్రస్తుతం పదోన్నతిపై అదనపు కార్యదర్శిగా నియమితులయ్యారు. విజయ్ కుమార్ గ్రామ న్యాయాలయాల చట్టం- 2008, జాతీయ ఆహార భద్రతా చట్టం-2013, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014, వేతన స్మృతి-2020, పారిశ్రామిక సంబంధాలు స్మృతి-2020 తదితర చట్టాలు, 2014 నుండి 2018 మధ్య వివిధ రద్దు, సవరణ చట్టాల రూపకల్పనలో ముఖ్యపాత్ర పోషించారు.

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Lenin Center, Governorpet, Vijayawada-520002 (A.P.)

E-Procurement Short Tender Notice (Third Call)

NIT No. 11/ MAU61-USIOHB(OTH)/139/2025-HB/3rd call Dt.28.08.2025.
Name of Work:"Providing Comprehensive Annual Maintenance Contract to VRV and Split based Mitsubishi Make Air Conditioning Units installed in the buildings of the High Court (Main building and Annexe building) of Andhra Pradesh Nelapadu, Amaravati"- Estimate Cost Rs.1,80,000/-
The bid can be downloaded on AP e-procurement portal from **29.08.2025** to **02.09.2025** up to **14.00 Hrs**. Due date for submission of Bid **02.09.2025** up to **15.00 Hrs**, Technical bid opening **02.09.2025 @16.00Hrs**. For further details please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in**
Sd/- Commissioner, APCRDA, Vijayawada.

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS + DEPOSITS Translating Dreams into Reality
మంగళగిరి బ్రాంచి, రిజిష్టర్డ్ కార్యాలయం : 29/1, డి.నెం.ఎఫ్-427 & 428, అంకమ్మ ప్లాజా, 1వ అంతస్తు, 8వ వార్డు, తెనాలి రోడ్డు, ఫోన్ : 7625079244, ల్యాండ్‌లైన్: 08645-234589.
E-mail: mangalagiri@canfinhomes.com CIN: L85110KA1987PLC008699.

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం ప్రకటన
[Under Provision to Rule 9(1) of Security Interest (Enforcement) Rules]
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 9(1) సదుపాయము క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్స్‌కు తనఖా పెట్టిన క్రింద తెలిపిన స్థిరాస్తిని **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్, మంగళగిరి బ్రాంచి** యొక్క అధీకృత అధికారి నిర్మాణాత్మకంగా స్వాధీనము చేసుకొని **ది.19-09-2025** తేదిన **"ఎక్కడ ఎలా ఉన్నదో, ఏది ఎలా ఉన్నదో మరియు ఏదైతే ఎలా ఉన్నదో అది అలానే"** ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారిచే **శ్రీ గోది గౌతమ్ మరియు శ్రీ గోది వైకుంట లక్ష్మి** వార్లను **ది. 28-08-2025** నాటికి **రూ.34,12,172/-** (అక్షరాలా ముప్పై నాలుగు లక్షల పన్నెండు వేల నూట డెబ్భై రెండు రూపాయలు మాత్రమే) వసూలు కొరకు, తదుపరి వడ్డీ మరియు ఇతర అన్ని ఛార్జీలతో సహా.

రిజర్వు ధర: రూ.22,10,000/- (అక్షరాలా ఇరవై రెండు లక్షల పది వేల రూపాయలు మాత్రమే) మరియు **ధరావత్తు సొమ్ము ధర: రూ.2,21,000/-** (అక్షరాలా రెండు లక్షల ఇరవై ఒక్క వేల రూపాయలు మాత్రమే) గా నిర్ణయించడమైనది.

స్థిరాస్తి వివరములు
షెడ్యూల్-ఏ: ఎన్‌టిఆర్ జిల్లా, ఎస్ఆర్ఓ విజయవాడ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విజయవాడ గ్రామ భాగంలో ఉన్న సర్వే నెం. 59/1హెచ్ లోని 172.59 చదరపు గజాల నివాస స్థలంకు **హద్దులు: తూర్పు:** గారపాటి సుబ్బారావు గారి స్థలం, **పడమర:** కె.వి.ఎస్. శాస్త్రి గారి స్థలం, **ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** ఇతరుల స్థలం.
షెడ్యూల్-బి: ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ గ్రామ భాగంలో సర్వే నెం. 59/1హెచ్ లో ఉన్న మొత్తం 172.59 చదరపు గజాల విస్తీర్ణంలో 28 చదరపు గజాలు లేదా 23.41 చదరపు మీటర్ల అవిభాజ్య మరియు నిర్దేశించబడని స్థలం వాటాలో శ్రీ సాయి రెసిడెన్సీలోని రెండవ అంతస్తులో ప్లింత్ ఏరియా 900 చదరపు అడుగులు సాధారణ ప్రదేశాలు సహా, పార్కింగ్ ఏరియా 80 చదరపు అడుగులు గల ఫ్లాట్ నెం. 301కు **హద్దులు: తూర్పు:** ఖాళీ స్థలం, **పడమర:** ఖాళీ స్థలం, **ఉత్తరం:** ఖాళీ స్థలం, **దక్షిణం:** కామన్ కారిడార్ మరియు లిఫ్ట్.
తెలిసిన భారాలు: లేవు.
అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనలను అధికారిక వెబ్‌సైట్ కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వద్ద లభించును.(**https:www.canfinhomes.com/searchAuction.aspx**) ను రిఫర్ చేయండి. ఈ-వేలంలో పాల్గొనడానికి లింకు కొరకు **www.bankeauctionwizard.com**

తేది: 28-08-2025 **అధీకృత అధికారి**
ప్రదేశము: మంగళగిరి **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS + DEPOSITS Translating Dreams into Reality
మంగళగిరి బ్రాంచి, రిజిష్టర్డ్ కార్యాలయం : 29/1, డి.నెం.ఎఫ్-427 & 428, అంకమ్మ ప్లాజా, 1వ అంతస్తు, 8వ వార్డు, తెనాలి రోడ్డు, ఫోన్ : 7625079244, ల్యాండ్‌లైన్: 08645-234589.
E-mail: mangalagiri@canfinhomes.com CIN: L85110KA1987PLC008699.

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం ప్రకటన
[Under Provision to Rule 9(1) of Security Interest (Enforcement) Rules]
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 9(1) సదుపాయము క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్స్‌కు తనఖా పెట్టిన క్రింద తెలిపిన స్థిరాస్తిని **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్, మంగళగిరి బ్రాంచి** యొక్క అధీకృత అధికారి నిర్మాణాత్మకంగా స్వాధీనము చేసుకొని **ది.19-09-2025** తేదిన **"ఎక్కడ ఎలా ఉన్నదో, ఏది ఎలా ఉన్నదో మరియు ఏదైతే ఎలా ఉన్నదో అది అలానే"** ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారిచే **శ్రీ జోష్యబట్ల వరుణ్ కుమార్ మరియు శ్రీమతి జోష్యబట్ల స్వప్న** వార్లను **ది. 28-08-2025** నాటికి **రూ.51,39,945/-** (అక్షరాలా యాభై ఒక్క లక్షల ముప్పై తొమ్మిది వేల తొమ్మిది వందల నలభై ఐదు రూపాయలు మాత్రమే) వసూలు కొరకు, తదుపరి వడ్డీ మరియు ఇతర అన్ని ఛార్జీలతో సహా.

రిజర్వు ధర: రూ.18,00,000/- (అక్షరాలా పద్దెనిమిది లక్షల రూపాయలు మాత్రమే) మరియు **ధరావత్తు సొమ్ము ధర: రూ.1,80,000/-** (అక్షరాలా ఒక్క లక్ష ఎనభై వేల రూపాయలు మాత్రమే) గా నిర్ణయించడమైనది.

స్థిరాస్తి వివరములు
ఐటమ్ నెం.1: కృష్ణాజిల్లా, గుంటుపల్లిలో ఉన్న ఆర్ఎస్ నెం. 238/1 లోని 4737.4 చదరపు గజాల విస్తీర్ణంలో 46.07 చదరపు గజాల అవిభాజ్య వాటాకు **హద్దులు: తూర్పు:** కొంత వరకు రోడ్డు, కొంత వరకు పచ్చపట్ల చంద్రశేఖరరావు గారి స్థలం, **దక్షిణం:** మరుపూడి విష్ణువర్ధనరావు మరియు ఇతరుల స్థలం, **పడమర:** మరుపూడి సుదర్శన ఆంజనేయులు & సన్స్ వారి స్థలం, **ఉత్తరం:** మరుపూడి అన్నపూర్ణాదేవి మరియు ఇతరుల స్థలం.
ఐటమ్ నెం.2: అంజనా గ్రీన్ పార్క్ లోని నాల్గవ అంతస్తులో ప్లింత్ ఏరియా 855 చదరపు అడుగులు, కామన్ ఏరియా 114 చదరపు అడుగులు మరియు కారు పార్కింగ్ నెం. 1 యొక్క విస్తీర్ణం 100 చదరపు అడుగులు గల ఫ్లాట్ నెం. 518 కి **హద్దులు: తూర్పు:** కామన్ కారిడార్ మరియు ఖాళీ స్థలం, **దక్షిణం:** ఖాళీ స్థలం, **పడమర:** కామన్ కారిడార్, **ఉత్తరం:** ఖాళీ స్థలం. **తెలిసిన భారాలు: లేవు.**
అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనలను అధికారిక వెబ్‌సైట్ కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వద్ద లభించును.(**https:www.canfinhomes.com/searchAuction.aspx**) ను రిఫర్ చేయండి. ఈ-వేలంలో పాల్గొనడానికి లింకు కొరకు **www.bankeauctionwizard.com**

తేది: 28-08-2025 **అధీకృత అధికారి**
ప్రదేశము: మంగళగిరి **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**

ఛత్తీస్‌గఢ్‌లో భారీ వరదలు

- 8 మంది మృతి
- హిమాచల్ ప్రదేశ్, కేరళ, జమ్ముకాశ్మీర్‌లోనూ కుంభవృష్టి

న్యూఢిల్లీ : దేశంలో అనేక ప్రాంతాల్లో భారీ వర్షాలు, వరదలు విజృంభిస్తున్నాయి. ఛత్తీస్‌గఢ్ బస్తర్ డివిజన్‌లో వరదల కారణంగా ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రాంతంలో గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఆకస్మిక వరదలు సంభవించాయని, అనేక ప్రాంతాలు మునిగిపోయాయని అధికారులు తెలిపారు. రెండు వేల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు చెప్పారు. బస్తర్ ప్రాంతంలోని బస్తర్, దంతెవాడ, బీజాపూర్, సుక్మా జిల్లాల్లో ఎనిమిదిమంది మరణించారని, 96 పశువులు మృతి చెందాయని రెవెన్యూ మంత్రి రామ్‌వర్మ ధృవీకరించారు. 495 ఇళ్లు, 16 కల్వర్టులు, వంతెనలు దెబ్బతిన్నాయని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి ప్రస్తుతం దక్షిణ కొరియా పర్యటనలో ఉన్నారు. అక్కడ నుంచే అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, అవసరమైన సహాయం అందించాలని ఆదేశించారు.

కేరళలోనూ వర్షాలు తీవ్రమయ్యాయి. భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడటం, జలదిగ్బంధనం, ఆకస్మిక నీటిమట్టాలు పెరగడం వంటి ఘటనలు చోటు చేసుకున్నాయి. శుక్రవారం కూడా కేరళలోని అనేక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఎర్నాకుళం, త్రిస్సూర్, కోజికోడ్, వయనాడ్, కన్నూర్, కాసరగోడ్ అనే ఆరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. పతనంతిట్ట, ఇడుక్కి, పాలక్కడ్, మలప్పురం అనే జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. జమ్మూకాశ్మీర్‌ను భారీ వర్షాలు అతలాకుతులం చేస్తున్నాయి. కొండచరియలు విరిగిపడటంతో ఉధంపూర్-రాంబన్ బెల్ట్‌లో జాతీయ రహదారి వరుసగా మూడోరోజు కూడా మూసివేసినట్లు అధికారులు తెలిపారు. జమ్మూకాశ్మీర్‌లో వర్షాల కారణంగా మరణించినవారి సంఖ్య 41కు చేరుకుంది. మాతా వైష్ణోదేవి ఆలయానికి వెళ్లే మార్గంలో కొండచరియలు విరిగిపడిన ప్రమాదంలో మరణించిన వారి సంఖ్య 34కు పెరిగింది. మరో 14 మంది శ్రీ మాతా వైష్ణో దేవి నారాయణ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

హిమాచల్ ప్రదేశ్‌లోనూ భారీ వర్షాలు పడుతున్నాయి. కొండచరియలు విరిగిపడటంతో బనాల వద్ద చండీగఢ్-మనాలీ హైవేను మూసివేశారు. కులు జిల్లాలో బియాస్ నది వరద ఉధృతికి కొంత భాగం కొట్టుకుపోయింది. పంజాబ్‌లో ఎనిమిది జిల్లాలు వరద గుప్పిట్లో ఉన్నాయి. వరద ప్రాంతాల్లో చిక్కుకున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి రాష్ట్ర, కేంద్ర దళాలు నాలుగు రోజులుగా అవిశ్రాంతంగా పనిచేస్తున్నాయి. పంజాబ్ రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం, పోలీసులు, జిల్లా పరిపాలన అధికారులు, భారత సైన్యం, సరిహద్దు భద్రతా దళం, భారత వైమానిక దళం, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం పెద్దఎత్తున సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయి.

ఒక వీసాకు ఒకే కోర్సు

- ఎఫ్1 వీసా విద్యార్థులకు కొత్త నిబంధనలు

హైదరాబాద్ : అమెరికాలో విద్యను అభ్యసించడం కోసం మంజూరు చేసే ఎఫ్-1 వీసా నిబంధనల్లో మార్పులు చేశారు. ఈ నిబంధనల్లో మార్పులతో భారతీయ విద్యార్థులు కొత్త ఆంక్షలను ఎదుర్కోవలసి ఉంటుంది. ఒకసారి మంజూరైన వీసాతో ఒక కోర్సును మాత్రమే పూర్తిచేయగలరు. మరొక కోర్సును అభ్యసించాలంటే మరొకసారి వీసా కోసం దరఖాస్తు చేసుకోవాల్సిందే. ఈ నిబంధనల్లో మార్పుల ప్రకారం కొత్తగా చేరిన విద్యార్థులు ఇకపై విశ్వవిద్యాయాలను వెంటనే మార్చుకోలేరు. కనీసం ఒక ఏడాది చదువును విజయవంతంగా పూర్తి చేసిన తరువాతే విశ్వవిద్యాలయాలను మార్చుకోవడానికి వీలవుతుంది. వీసా ఆమోదం సమయంలో జాబితాగా ఇచ్చిన విద్యాసంస్థల్లోనే విద్యార్థులు కొనసాగాలి. కొత్తగా మరో విద్యా సంస్థను మార్చుకోవడానికి వీలు లేకుండా నిబంధనలు మార్పు చేశారు. ఈ నిబంధనను వచ్చే 30 నుంచి 60 రోజుల్లో పూర్తిగా అమలు చేస్తారని భావిస్తున్నారు. దీంతో ఆగస్టుల్లో ప్రవేశాలను ఎంచుకునే భారతీయ విద్యార్థులతోపాటు ఇప్పటికే అమెరికాలో చదువుతున్న భారతీయ విద్యార్థులను ఈ కొత్త నిబంధనలు ఎక్కువగా ప్రభావితం చేస్తాయని అంచనా వేస్తున్నారు. ఒకసారి ఎఫ్-1 వీసా వచ్చిన తరువాత మరోసారి కొత్త వీసాకు దరఖాస్తు చేసుకోకుండానే, వరసగా మాస్టర్స్ ప్రోగ్రామ్ వంటి బహుళ డిగ్రీలను పొందే అవకాశాన్ని కూడా నూతన నిబంధనలు ద్వారా దూరం చేశారు. నిబంధనల్లో చేసిన మరో ప్రధాన మార్పు ఏమిటంటే ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ (ఒపిటి) గ్రేస్ పీరియడ్‌ను భారీగా తగ్గించారు. గతంలో ఇది 60 రోజులు ఉండగా, దీన్ని 30 రోజులకు తగ్గించారు. ఈ మార్పులను ఇటీవల ఏళ్లలో విద్యార్థి వీసా విధానంలో చేసిన అత్యంత కఠినమైన మార్పులుగా ఈ రంగానికి చెందిన నిపుణులు భావిస్తున్నారు. హైదరాబాద్‌లోని ప్రముఖ విదేశీ విద్యా సలహాదారు నిషిధర్ రెడ్డి బొర్రా మాట్లాడుతూ 'మనదేశ విద్యార్థుల్లో ఎక్కువ మంది వీసా స్టాంపింగ్ సులభంగా పొందడం కోసం అధిక ఫీజులు వసూలు చేసే విశ్వవిద్యాలయాలకు దరఖాస్తు చేసుకుంటారు. అమెరికాకు వెళ్లిన తరువాత అక్కడ తక్కువ ఫీజులు ఉండే చిన్న విశ్వవిద్యాలయాల్లో చేరతారు. ఇలాంటి అవకాశం కొత్త నిబంధనలతో ఉండదు' అని అన్నారు. ఇప్పుడు జారీ అయ్యే ఎఫ్-1 వీసాలు గరిష్టంగా నాలుగేళ్ల కాలపరిమితితోనే జారీ అవుతాయని తెలిపారు.

జిఎస్‌టి నష్టాలను పూడ్చండి

- కేరళ ఆదాయ నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందించండి
- ప్రధాని తక్షణమే జోక్యం చేసుకోవాలి
- కేంద్రాన్ని కోరిన సిఎం విజయన్

తిరువనంతపురం : కేంద్రం వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) రేటు నిర్మాణాన్ని సవరించినప్పుడు ఆదాయ నష్టాన్ని ఎదుర్కొనే రాష్ట్రాల ఆందోళనలను పరిష్కరించాలనీ, ఈ విషయంలో ప్రధాని మోడీ తక్షణమే జోక్యం చేసుకోవాలని కేరళ సిఎం పినరయి విజయన్ కోరారు. ప్రతిపాదిత జిఎస్‌టి సంస్కరణల్లో భాగంగా కేరళ ఆదాయ నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందించాలని కేంద్రానికి, ప్రధానికి ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ఆందోళనలను ఎత్తి చూపుతూ తాను ఇప్పటికే ప్రధానికి లేఖ రాశానని విజయన్ తెలిపారు. కేంద్రం, రాష్ట్రాల మధ్య 50:50 జిఎస్‌టి ఆదాయాన్ని విభజించటం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలకు కొరత ఏర్పడిందని ముఖ్యమంత్రి విలేకరులతో మాట్లాడుతూ అన్నారు. ప్రతిపాదిత సంస్కరణలు స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థపై అత్యంత దారుణమైన ప్రభావాన్ని చూపుతాయని రాష్ట్ర ఆర్థిక మంత్రి కె.ఎన్ బాలగోపాల్ ఇప్పటికే హెచ్చరించిన విషయం విదితమే. ఇప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని హైలెట్ చేస్తూ విజయన్ పైవిధంగా స్పందించటం గమనార్హం. జిఎస్‌టి సవరణ అమలు చేసిన తర్వాత రాష్ట్ర ఆదాయానికి నష్టం వాటిల్లుతుందని సిఎం ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రాలు ఆదాయం కోల్పోతే పేదలు, అణగారిన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించటంలో ఆటంకాన్ని ఏర్పరుస్తుందనీ, కాబట్టి రాష్ట్రాలకు పరిహారం చెల్లించాలని సిఎం అన్నారు. తక్కువ పన్ను రేట్ల ప్రయోజనాలను వినియోగదారులకు అందించాలని ప్రధానికి రాసిన తాజా లేఖలో విజయన్ పేర్కొన్నారు. "జీఎస్టీ రేటు సవరణ కారణంగా ఆకస్మిక ఆదాయ నష్టం రాష్ట్రాల ఆర్థిక స్థితిని మరింత బలహీనపరుస్తుంది. నష్టాన్ని అంచనా వేయడానికి, భర్తీ చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి" అని ఆయన స్పష్టం చేశారు. తగిన పరిహారాన్ని నిర్ధారించటానికి ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని, ప్రధాని తక్షణం జోక్యం చేసుకోవాలని కోరారు.

కామన్వెల్త్ క్రీడలకు బిడ్‌లు

- పిఎం స్వనిధి గడువు పెంపు
- రూ.12,328 కోట్లతో నాలుగు ప్రధాన రైల్వే ప్రాజెక్టులు
- కేంద్ర మంత్రివర్గం ఆమోదం

ప్రజాశక్తి - న్యూఢిల్లీ బ్యూరో

పిఎం స్వనిధి పథకం గడువు 2030 మార్చి 31 వరకు పొడిగిస్తూ కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన మూడు గంటల పాటు జరిగిన కేంద్ర మంత్రివర్గం పలు నిర్ణయాలు తీసుకుంది. ప్రధానమంత్రి స్వనిధి పథకానికి మొత్తం బడ్జెట్ రూ.7,332 కోట్లని పేర్కొంది. ఈ పథకం కింద 1.15 కోట్లకు పైగా స్ట్రీట్ వెండర్లు (వీధి వ్యాపారులు) ప్రయోజనం పొందుతారు. చిన్న వ్యాపారులకు రుణాలు, ఆర్థిక సహాయం కింద మొదటి రుణం రూ. 15,000, రెండో రుణం రూ. 25,000, మూడో రుణం రూ. 50,000 ఇస్తారు. పిఎం గతి శక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్‌లో భాగంగా తెలంగాణ - కర్ణాటక ఉమ్మడి ప్రాజెక్ట్‌లో భాగంగా తెలంగాణలోని సికింద్రాబాద్ (సనత్ నగర్) - కర్ణాటకలోని వాడి మధ్య మూడో, నాలుగో రైల్వే లైన్ ప్రాజెక్ట్‌కు కేంద్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మొత్తం రూ.5,012 కోట్లతో 173 కిలో మీటర్ల కొత్త లైన్‌కు ఆమోదం తెలిపింది. రూ.12,328 కోట్ల ఖర్చుతో నాలుగు ప్రధాన రైల్వే ప్రాజెక్టులకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

కామన్వెల్త్ క్రీడలకు బిడ్‌లు

కామన్వెల్త్ క్రీడలు-2030 (సిడబ్ల్యూజీ) వేలంలో పాల్గొనేందుకు బిడ్ సమర్పించాలన్న యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

Chola Enter a better life
చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీసు చిరునామా: చోలక్రెస్ట్, సూపర్-బి, సి54& సి55, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గ్యాండీ, చెన్నై-600 032

స్వాధీనతా ప్రకటన (రూల్ 8(1))(స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు **మెసర్స్ చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002, మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3 తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, దిగువ పేర్కొన్న తేదీనాటి డిమాండ్ నోటీసు జారీచేసి, కాలం (సి)లో సూచించిన తేదీన దిగువ కాలం (బి)లో ఎవరి పేర్లైతే పేర్కొన్నవో అట్టి ఋణగ్రహీతలను ఆహ్వానిస్తూ, సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా కాలం (డి)లో పేర్కొనబడిన మొత్తాలు మరియు దానిపై వడ్డీని తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.
ఇందు దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందు దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు సర్వజనులకు ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, దాని క్రింది రూపొందించిన రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తులను క్రింది సంతకందారు **28 ఆగస్టు 2025న స్వాధీనంచేసుకున్నారు.**
సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) క్రింద, పూర్తి బకాయి మొత్తాలను చెల్లించుట ద్వారా సెక్యూర్డ్ అసెట్స్‌ను ఋణగ్రహీతలు విడిపించుకోగలరు.
ప్రత్యేకించి ఇందు పై పేర్కొన్న ఋణగ్రహీతలు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, దిగువ కాలం (ఇ)లో పేర్కొనబడిన ఆస్తులతో లావాదేవీలు జరుపరాదని మరియు ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, కాలం (డి)లో పేర్కొన్న మొత్తాలును దానిపై వడ్డీతోసహా **మెసర్స్ చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**కు చార్జ్‌చేయుట ప్రాతిపదికన ఆస్తితో లావాదేవీలు జరుపవచ్చును.

క్ర. సం.	ఋణగ్రహీతలు పేరు& చిరునామా & ఋణఖాతా నంబరు	డిమాండ్ నోటీసు తేదీ	బకాయి మొత్తాలు	స్థిరాస్తి వివరణ	స్వాధీనతా తేదీ
(a)	(b)	(c)	(d)	(e)	(f)
1.	లోన్ ఖాతా నం.: పిఆర్00025326. 1. మెసర్స్ శ్రీ రామ చంద్ర ట్రేడింగ్ కంపెనీ, 2. శ్రీమతి కునికర్ హేమలత, 3. శ్రీ కునికర్ దుర్గ మల్లేశ్వర రావు.	13.06.2025	13.06.2025 నాటికి రూ. 1,05,40,893/- మరియు దానిపై వడ్డీ.	కృష్ణా జిల్లా, సబ్-రిజిస్ట్రీ విజయవాడ, విజయవాడ జిల్లా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, చిట్టినగర్, టేనోర్‌పేట్, రాయప్ప స్ట్రీట్, ఎన్.టి.ఎస్.నం.40/1ఎ1సి, వార్డు నం.7, బ్లాక్ నం.7, ప్లాట్ నం.248, డోర్ నం.4-4-4, పాత డోర్ నం.2/62, కొత్త అసెస్మెంట్ నం.29152 తో దానిలో గ్రౌండ్& మొదటి అంతస్తుల ఆర్.సి.సి. భవనముతోపాటు రెండు ఐటెంలు కలిగియున్న 213-57 చ.గ.లు (175-57చ.మీ.లు) విస్తీర్ణపు సైటుగల ఆస్తి యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: **మొదటి ఐటెం:** గ్రౌండ్& మొదటి అంతస్తుల ఆర్.సి.సి. భవనము తో 193చ.గ.ల సైటు., తూర్పు: వాసంశెట్టి పాండు రంగారావు యొక్క ప్లాట్ నం.251, దక్షిణం: మానం సత్యనారాయణ యొక్క ప్లాట్ నం.249, పడమర: శంకసుబ్బారావు యొక్క ప్లాట్ నం.246, ఉత్తరం: కునికర్ శ్యామ్ రాజు ఆస్తి & ఉమ్మడి బాట, **రెండవ ఐటెం:** పూర్తిగా 41-14చ.గ.లకుగాను 20-57చ.గ.ల	28.08.2025

ప్రదేశం: కృష్ణా, సం/- అధీకృత అధికారి
తేది: 29.08.2025. మెసర్స్ చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్.

YES BANK
యస్ బ్యాంక్ లిమిటెడ్
క్రాంతి ఆర్కేడ్, డి.నెం.40/1/59, బెంజి సర్కిల్ దగ్గర, విజయవాడ-520010. మొబైల్ నెం.99493 98805

SARFAESI చట్టం నిబంధన 13(2) ప్రకారం నోటీసు ప్రకటన

ఈ క్రింద చెప్పబడిన ఋణగ్రహీత(లు), హామీదారు(లు)/తనఖాదారు(లు) తమ ఋణ ఖాతా అసలు మరియు వడ్డీ చెల్లింపుతో విఫలమైనందున పై బ్యాంకు వారిచే నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఏ)గా గుర్తించబడినవి. కనుక పై చట్టం, నిబంధన 13(2) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం, వీరికి మా వద్ద గల చివరిగా తెలిసిన చిరునామాలతో నోటీసు పంపగా మాకు తిరిగి వచ్చినందున ఈ బహిరంగ ప్రకటన జారీచేయడమైనది.

1. ఋణగ్రహీతలు, సహ-ఋణగ్రహీతలు, తనఖాదారుల పేర్లు: శ్రీ అనిశెట్టి అజయ్‌కుమార్ (ఋణగ్రహీత) మరియు శ్రీమతి కాసారపు సురేఖ (సహ-ఋణగ్రహీత)
ఒప్పందం నెం.: MIC012401380945
ఋణ విధానం&లోన్ అమౌంట్: మార్ట్‌గేజ్ లోన్ సౌకర్యం రూ.13,20,000/- (అక్షరాలా పదమూడు లక్షల ఇరవై వేల రూపాయలు మాత్రమే)
13(2) నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.22.05.2025 నాటికి రూ.13,65,660.00 (అక్షరాలా పదమూడు లక్షల అరవై ఐదు వేల ఆరు వందల అరవై రూపాయలు మాత్రమే)
ఎన్‌పిఏ తేది: 16-మే-2025 నోటీసు తేది: 22-మే-2025
సెక్యూర్డ్ ఆస్తి వివరాలు : ఆంధ్రప్రదేశ్-521151, కంకిపాడు యస్ఆర్ఓ, యన్‌టిఆర్ జిల్లా, కంకిపాడు మండలం, యన్‌టిఆర్ జిల్లా, ఆర్.యస్.నెం. 222/21 లోని 115.5 చ.గ.లు విస్తీర్ణంలోని డి.నెం.2-74 (డాక్యుమెంట్ ప్రకారం), 2-101 (పన్ను రశీదు ప్రకారం) గాల గల ఇల్లు యావదాస్థినకు హద్దులు : మొత్తం భవనమునకు హద్దులు : **ఉత్తరం :** ఈద శాంతమ్మ గారికి చెందిన 3 గజములు బుల్లోక్ కార్ట్ దారి- 77 లింకులు వెడల్పు, **దక్షిణం :** భీమవరపు సత్యనారాయణ రెడ్డి గారికి చెందిన స్థలము లోని ఒక పొడవైన ప్రహరీ గోడ-78 లింకులు వెడల్పు, **తూర్పు :** జిల్లా ప్రజా పరిషత్ రోడ్డు - 29 లింకులు వెడల్పు, **పడమర :** ఈద శాంతమ్మ గారికి చెందిన స్థలము లోని ఒక పొడవైన ప్రహరీ గోడ - 33 లింకులు వెడల్పు.

కనుక పైన చెప్పిన ఋణగ్రహీత(లు) మరియు / లేదా, హామీదారు(లు) తనఖాదారు(లు), పై బ్యాంక్ వారికి బకాయి మొత్తం ఈ ప్రకటన తేదీ నుండి 60 రోజులలోపుగా చెల్లించవలెను. ఒక వేళ పై వ్యక్తులు విఫలమైనచో **SARFAESI** చట్టం యొక్క నిబంధ 13 యొక్క సబ్ సెక్షన్ (4) ప్రకారం, నోటీసు గడువు 60 రోజులు పూర్తి అయిన తరువాత (గడువు ముగిసిన) ఆ తదుపరి చర్యలు తీసికొనబడును.
మరియు, **SARFAESI** చట్టం యొక్క నిబంధ 13(8) ప్రకారం మా బకాయి వసూలు అగునంత వరకు అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు కాస్ట్లు కలిపి అమ్మకం తేదీ ప్రకటన ముందువరకు, ఈ సెక్యూర్డ్ ఆస్తులను ఎట్టి అమ్మకం, బదలాయింపు జరపరాదని మీ దృష్టికి తెలియపరచడమైనది.

తేది: 11-08-2025, ప్రదేశం: విజయవాడ **సం/- అధీకృత అధికారి, యస్ బ్యాంక్ లిమిటెడ్**

హిందూజా లేలాండ్ ఫైనాన్స్
కార్పొరేట్ ఆఫీస్: 27 ఎ, డెవలప్డ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
బ్రాంచ్ ఆఫీస్: డి.నెం.54-20-10/1ఏ, ప్లాట్ నెం.43, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురుగా, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్, విజయవాడ-520008

సెక్యూర్డు అసెట్ యొక్క తదుపరి అమ్మకపు కొరకు బహిరంగ ప్రకటన-టెండరు మరియు వేలం రూల్ 8(5) మరియు 9(1)

దిగువ పేర్కొన్న అధీకృత అధికారి ద్వారా తీసుకున్న స్వాధీనతా అనుసరించి,సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద అతనికి **హిందూజా లేలాండ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క సెక్యూర్డ్ అప్పుల రికవరీ కోసం, క్రింద కాలమ్ నెం.సిలో పేర్కొన్న బకాయి మొత్తానికి మరియు దానిపై మరింత వడ్డీతో పాటు రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతల నుండి చెల్లించాల్సిన ఖర్చు మరియు ఛార్జీలు రికవరీ కొరకు ""ఎక్కడ ఉందో అలాగే", "ఎక్కడ ఉందో అలాగే" మరియు "ఎక్కడ ఉందో అలాగే" లలో భౌతిక స్వాధీనంలో ఉన్న స్థిరాస్తిని కొనుగోలు చేయడానికి దిగువ సంతకందారు సీలుచేసిన కవర్లలో ఆఫర్లను ఆహ్వానిస్తారు, వీటి సంక్షిప్త వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి:

రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/ హామీదారులు (ఎ)	మెసర్స్ శ్రీ జిఆర్‌డి లూబ్రికెంట్స్ - రుణగ్రహీత, శ్రీ సురీందర్ సింగ్ సహాని - సహ-రుణగ్రహీత, మెసర్స్ సామ ట్రేడింగ్ కంపెనీ - సహ-రుణగ్రహీత, శ్రీ గుర్జీత్ సింగ్ సహాని - సహ-రుణగ్రహీత, శ్రీమతి భూపిందర్ కౌర్ సహాని - సహ-రుణగ్రహీత, శ్రీమతి అమన్‌దీప్ కౌర్ సహాని - సహ-రుణగ్రహీత & శ్రీమతి తరంజీ కౌర్ సహాని - సహ-రుణగ్రహీత.
సెక్యూర్డ్ ఆస్తి వివరాలు (బి)	**ఆస్తి -1:** నున్నా గ్రామం మరియు గ్రామ పంచాయతీ, విజయవాడ గ్రామీణ మండలం మరియు కృష్ణ జిల్లాలోని ఎస్ఆర్ఓ నున్నా పరిధిలోని ఆర్ఎస్ నెం.532/2లోని ఎక 1.44 సెంట్లు లేదా 0.5827 హెక్టార్ల విస్తీర్ణంతో ఖాళీ భూమి మరియు దీని **సరిహద్దులు:** తూర్పు: ఉయ్యూరు వెంకయ్య రెడ్డికి చెందిన భూమి, పడమర: డొంకా, ఉత్తరం: యార్కారెడ్డి శ్రీనివాస రెడ్డికి చెందిన భూమి, దక్షిణం: రోడ్డు. **ఆస్తి -2:** నున్నా గ్రామం మరియు గ్రామ పంచాయతీ, విజయవాడ గ్రామీణ మండలం మరియు కృష్ణ జిల్లాలోని ఎస్ఆర్ఓ నున్నా పరిధిలోని ఆర్ఎస్ నెం.532/2లోని ఎక 1.59 సెంట్లు లేదా 0.5827 హెక్టార్ల విస్తీర్ణంతో ఖాళీ భూమి మరియు దీని **సరిహద్దులు:** తూర్పు: ఉయ్యూరు వెంకయ్య రెడ్డికి చెందినది స్థలం, పడమర: వాగు, ఉత్తరం: బొమ్మారెడ్డి నాగేశ్వర రెడ్డికి చెందిన భూమి, దక్షిణం: అవుట నాగిరెడ్డికి చెందిన భూమి.
బకాయి ఉన్న మొత్తం (రూ.లో) (సి)	రుణం-ATVJVI00773 కొరకు **రూ.8,16,19,176/-** (రూపాయలు ఎనిమిది కోట్లు పదహారు లక్షలు పంతొమ్మిది వేల నూట డెబ్బైఆరు మాత్రమే) మరియు రుణం -ATVJVI00772 కొరకు **రూ.8,16,19,176/-** (రూపాయలు ఎనిమిది కోట్లు పదహారు లక్షలు పంతొమ్మిది వేల నూట డెబ్బై ఆరు మాత్రమే)
రిజర్వ్ ధర (ఆర్‌పి) (డి)	**రూ. 4,50,00,000/- (రూపాయలు నాలుగు కోట్ల యాభై లక్షలు మాత్రమే)**
ధరావత్తు (ఇఎమ్‌డి) (ఆర్‌పిలో 10%) (ఇ)	**రూ. 45,00,000/- (రూపాయలు నలభై ఐదు లక్షలు మాత్రమే)**
ఆస్తి తనిఖీ తేదీ మరియు సమయం (ఎఫ్)	**30 సెప్టెంబర్, 2025 సా.5 గంటలకు**
వేలం & టెండర్లు తెరిచే తేదీ & సమయం (జి)	**3 అక్టోబర్, 2025 సా. 5 గంటలకు**

మరియు సెక్యూర్డ్ క్రెడిటర్ - హిందూజా లేలాండ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తిని డిస్పోజ్ నిర్ణయించారు. పైన వివరించిన సెక్యూర్డ్ ఆస్తిని **అక్టోబర్ 3, 2025న** పైన పేర్కొన్న సమయం మరియు షెడ్యూల్ ప్రకారం హిందూజా లేలాండ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం.54-20-10/1ఏ, ప్లాట్ నెం.43, ఎస్‌బిఐబ్యాంక్ ఎదురుగా, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్, విజయవాడ -520008 వద్ద విక్రయించబడుతుందని ఈ అమ్మకపు నోటీసు ఈరోజు ప్రచురించబడింది. ముఖ్యంగా మోర్ట్‌గేజర్ / నోటీసు ముఖ్యంగా ప్రజలకు మరియు సాధారణంగా ప్రజలకు సెక్యూర్డ్ ఆస్తులతో వ్యవహరించవద్దని హెచ్చరిస్తున్నారు మరియు నిర్బంధించబడ్డారు, ఆ చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం మరియు దానితో ఏదైనా లావాదేవీ హిందూజా లేలాండ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క మొత్తాలు మరియు తదుపరి ప్రయోజనాలకు లోబడి ఉంటుంది. తనఖాదారులు /నోటీసుకు మొత్తం బకాయిలను తదుపరి వడ్డీతో **03.10.2025 సా. 5.00 గంటలలోపు** చెల్లించడానికి చివరి అవకాశం ఇవ్వబడింది, లేకుంటే, సెక్యూర్డ్ ఆస్తి షెడ్యూల్ ప్రకారం విక్రయించబడుతుంది.
పైన పేర్కొన్న కాలమ్ నెం.(సి)లో పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తికి సంబంధించిన వివరాలను కింద సంతకం చేసిన వ్యక్తికి తెలిసినంత వరకు మరియు వారి ఉత్తమ సమాచారం మేరకు పేర్కొనబడ్డాయి, అయితే పేర్కొన్న వివరాలలో ఏదైనా లోపం, తప్పు ప్రకటన లేదా లోపానికి వారు బాధ్యత వహించరు. బిడ్డర్లు తమ ఆఫర్‌ను సమర్పించే ముందు ఆస్తుల స్థితి / విలువ / టైటిల్ / కొలతలు మొదలైన వాటి గురించి తమను తాము సంతృప్తి పరచుకోవచ్చు. ఆస్తి యొక్క అన్ని వివరాలు అధీకృత అధికారి అందుకున్న సమాచారం ప్రకారం ఉంటాయి మరియు సమాచారంలో ఏదైనా విచలనానికి అధీకృత అధికారి బాధ్యత వహించరు.
టెండర్స్(లు) /ఆఫరర్(లు) /కాబోయే బిడ్డర్(లు)/కొనుగోలుదారు(లు) తమ ఆఫర్‌ను కెవైసిమరియు పైన పేర్కొన్న ధరావత్తు (ఈఎండి)తో పాటు "ఆస్తి కొనుగోలు కోసం ఆఫర్" అని పైన వ్రాసిన సీలు చేసిన కవరులో సమర్పించాలి. మెస్సర్స్ జిఆర్‌డి ల్యూబ్రికెంట్స్, కాంట్రాక్ట్ నంబర్లు: "ATVJVI00773' & మెస్సర్స్ సహాని సేల్స్ ప్రైవేట్ లిమిటెడ్ "ATVJVI00772". బ్రాంచ్: డోర్ నెం.54-20-10/1ఏ, ప్లాట్ నెం.43, ఎస్‌బిఐబ్యాంక్ ఎదురుగా, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్, విజయవాడ-520008. పైన పేర్కొన్న విధంగా, 03.10.2025న లేదా అంతకు ముందు సా.5 గంటలకు ముందు. టెండర్ మొత్తంలో 10% ఈఎండి (ఈఎండి)ను మెసర్స్ హిందూజా లేలాండ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు DD / PO/ or RTGS (RTGS వివరాలు: హిందూజా లేలాండ్ ఫైనాన్స్ లిమిటెడ్, బ్యాంక్ పేరు: కోటక్ మహీంద్రా బ్యాంక్, ఖాతా: 3011253960, ఐఎఫ్ఎస్‌సి కోడ్-KKBK0000462) ద్వారా ఈఎండిని విజయవాడలో చెల్లించాలి, టెండర్ విజయవంతం కాకపోతే తిరిగి చెల్లించబడుతుంది. తనిఖీ, వేలం నిబంధనలు మరియు షరతులు లేదా టెండర్ల సమర్పణకు సంబంధించి ఏవైనా మరిన్ని వివరణల కోసం, దయచేసి కె.సురేష్‌ను మొబైల్ నెం.9177009932లో సంప్రదించండి. కంపెనీ అధికారి అంగీకరించి, కటాఫ్ సమయానికి ముందు పూర్తి వివరాలతో నమోదు చేసుకున్న టెండర్లను మాత్రమే వేలం కోసం పరిగణిస్తారు.
పైన పేర్కొన్న సందర్భాలలో రెండవసారి అమ్మకపు నోటీసు జారీ చేయబడిన/ప్రచురించబడినప్పుడు, రుణగ్రహీత(లు)/హామీదారు(లు) సర్ఫేసీ చట్టం, 2002 కింద (03/11/2016 నాటి గెజిట్ ఇఫ్ ఇండియా నోటిఫికేషన్‌లో సవరించిన మార్గదర్శకాల ప్రకారం) వేలంతేదీకి ముందు పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించాలని ఇందుమూలంగా 15 రోజుల అమ్మకపు నోటీసు ఇవ్వబడింది. లేని పక్షంలో స్థిరాస్తిని వేలం వేస్తారు మరియు మిగిలిన మొత్తాన్ని వడ్డీ మరియు ఖర్చులతో సహా తిరిగిపొందుతారు. చట్టం ప్రకారం వర్తించే విధంగా రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాంప్ డ్యూటీ మొదలైన రవాణా కోసం చెల్లించాల్సిన ఛార్జీలు/ రుసుములను విజయవంతమైన బిడ్డర్ భరించాలి. అమ్మకపు ధృవీకరణ పత్రం కొనుగోలుదారు/బిడ్డర్ పేరుతో జారీ చేయబడుతుంది మరియు మరే ఇతర పేరుతో జారీ చేయబడదు. అమ్మకపు ధృవీకరణ పత్రం అమలుకు సంబంధించి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు మరియు అన్ని ఇతర సంబంధిత రుసుములు, సుంకాలు, పన్నులు మొదలైన వాటిని కొనుగోలుదారు భరించాలి.
విజయవంతమైన బిడ్డర్/కొనుగోలుదారు సెక్షన్ ప్రకారం అమ్మకపు ఆదాయంపై టిడిఎస్ @1% తగ్గించుకుంటారు. ఆదాయపు పన్ను, 1961 యొక్క 194 (1-ఏ) కింద నమోదుచేసి, ఫారమ్ 26క్యూబిలో చలాన్ సమర్పించడం ద్వారా దానిని డిపాజిట్ చేయండి మరియు టిడిఎస్ సర్టిఫికేట్ యొక్క అసలు రసీదును హిందూజా లేలాండ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు సమర్పించండి (రూ.50.00 లక్షలు మరియు అంతకంటే ఎక్కువ ఆస్తి).
ఎటువంటి కారణాలు చూపకుండానే ఏవైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు అధీకృత అధికారికి ఉంది. ఈ అమ్మకపు నోటీసు మరియు నిబంధనలు %ఒ% షరతులు కూడా వెబ్‌సైట్‌లో (www.hindujaleylandfinance.com) అప్‌లోడ్ చేయబడ్డాయి / ప్రచురించబడ్డాయి.

తేది: 29-08-2025 **అధీకృత అధికారి**
ప్రదేశం: విజయవాడ **హిందూజా లేలాండ్ ఫైనాన్స్ లిమిటెడ్**

TATA
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
నమోదు కార్యాలయం చిరునామా : 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్‌సుల బిజినెస్ పార్క్, గనపత్‌రావు కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబై-400013.
శాఖ చిరునామా : డో.నం: 54-15-4సి/1, 5వ అంతస్తు, అర్‌కె గల్లెరియా, శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీసు రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ భవనం, విజయవాడ-520008

స్థిరాస్తి యొక్క విక్రయం కొరకు నోటీసు
(సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9(1)తో చదువుతూ రూల్ 8(6) క్రింద)
సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) మరియు రూల్ 9(1) తో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు 30 రోజుల ఇ-వేలం నోటీసు

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (టిసిహెచ్‌ఎఫ్‌ఎల్)కి తనఖాగా ఉంచబడిన స్థిరాస్తిని క్రింద వివరించిన స్థిరాస్తిని గురించి సాధారణ ప్రజలుకు మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత లేదా వారి చట్టపరమైన వారసులు/ప్రతినిధులు (రుణగ్రహీతలు)లకు దీని ద్వారా నోటీసు ఇవ్వడింది. టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ యొక్క ఆధీకృత అధికారి తీసుకున్న స్వాధీనం 30.09.2025న దిగువ పేర్కొన్న రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతలు బకాయిలను రికవరీ చేయడానికి "ఎక్కడ ఉందో అలాగే ఉంది" మరియు "ఉన్నట్లే" మరియు "ఏదైనా ఉంది" ఆధారంగా. రిజర్వ్ ధర మరియు బయానా మొత్తం దిగువన పేర్కొనబడ్డాయి. ఏదైనా వాయిదా/విక్రయాలు నిలిపివేయబడినప్పుడు, పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్/ఆస్తి దీని ద్వారా విక్రయించబడుతుందని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. ఇ-వేలం 30.09.2025న మ. 2గం.లకు . ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి యొక్క డిమాండ్ డ్రాఫ్టను కలిగి ఉన్న సీల్డ్ ఎన్వలప్‌ను టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ ఆధీకృత అధికారికి బ్రాంచ్ అడ్రసు: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్, డోర్ నెం. 54.15.4సి/1, 5వ అంతస్తు, ఆర్.కె. గల్లెరియా శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్డు, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008 వద్ద 29.09.2025, సా.5గం.ల లోపు సమర్పించాలి.
క్రింద వివరించిన క్లుప్త వివరాల ప్రకారం సురక్షి ఆస్తి/ స్థిరాస్తి విక్రయం "పరిస్థితి ఉన్న చోటనే" ఉంటుంది.

క్ర. సం.	లోన్ అకౌంట్ నెం.	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు) చట్టపరమైన వారసులు/ న్యాయ ప్రతినిధి/ తనఖాదారు(లు) పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వ్ మొత్తం	బకాయి మొత్తం
2.	9834981	దొడ్డాక నాగ వీరేంద్ర మరియు దొడ్డాక శివనాగ మల్లేశ్వరి, దొడ్డాక శ్రీనివాసరావు	రూ.28,19,787/- (ఇరవై ఎనిమిది లక్షల పంతొమ్మి వేల ఏడు వందల ఎనభై ఏడు రూపాయలు మాత్రమే) 28.09.2023	రూ.37,00,000/- బయానా మొత్తం (ఇఎమ్‌డి) : రూ. 3,70,000/- స్వాధీనతా విధానం : భౌతికం	రూ.39,72,035/- (ముప్పై తొమ్మిది లక్షల డెభై రెండు వేల ముప్పై ఐదు రూపాయలు మాత్రమే) 20.08.2025

స్థిరాస్తి వివరణ : గుంటూరు జిల్లా, తెనాలి రెవెన్యూ జిల్లా ఏరియా, తెనాలి మున్సిపల్ ఎక్స్‌టెన్షన్ ఏరియా, తెనాలి గ్రామం శ్రీ.దొడ్డాక నాగ వీరేంద్ర మీద ఉన్న వైడ్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.505/2017 మింజువలె డో.నం.31-1-4 (ప్లాన్ ప్రకారం వార్డు నం.1, డో.నం.13-1-4, సుల్తానాబాద్) డో.నం.162-2 లోని నిర్మాణాలతో సైట్ మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ పరిధి 168.0 చ.గ.లు. లేదా 140.45 చ.మీ.లు. బయట మొత్తం పరిధి ఎ.లు. 0.77 సెంట్లు. హద్దులు : తూర్పు : ఇతరులకు అమ్మిన ఏలూరు రమాదేవి 48.0 అ.లు., పడమర : గద్దం చంద్రరావు స్థలం 48.0 అ.లు., ఉత్తరం : 21.0 అ.లు. ఉమ్మడి బజారు 31.6 అ.లు., దక్షిణం : దాసరి కృష్ణారావు స్థలం 31.6 అ.లు.

వేలంలో, ప్రజలు తమ బిడ్(ల)ని వ్యక్తిగతంగా సమర్పించడానికి సాధారణంగా ఆహ్వానించబడతారు. ఏ అధికారి లేదా ఇతర వ్యక్తి, ఈ విక్రయానికి సంబంధించి ఏదైనా విధిని నిర్వర్తించకూడదు, అయితే, విక్రయించబడిన స్థిరాస్తిపై ఏదైనా ఆసక్తిని పొందేందుకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వేలం వేయకూడదు, సంపాదించకూడదు లేదా సంపాదించడానికి ప్రయత్నించకూడదు.
సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో సూచించిన షరతులకు లోబడి ఉండవలెను మరియు తదుపరి షరతులు అనుసరించవలెను :
గమనిక : ఇ-వేలం 30.09.2025న మ.2.00గం.ల నుండి 3.00గం.ల మధ్యన ప్రతి 5 నిమిషాల పొడగింపుతో పోర్టల్ http://bankauctions.in/ ద్వారా జరుగుతుంది.
నియమాలు మరియు నిబంధనలు :
1) దిగువ షెడ్యూల్‌లో ప్రత్యేకంగా పేర్కొన్నట్లుగా క్రింది సంతకందారునికి ఉన్నంత సమాచారం మేరకు సరైనవి, కాని క్రింది సంతకందారుడు ఈ ప్రొక్లేమేషన్‌లో ఏదేని పొరపాటు, మిస్‌స్టేట్‌మెంట్ లేదా లోపానికి సమాధానం ఇవ్వరు. మొత్తం బిడ్ లేదా బిడ్డరుదారుకు ఏదేని వివాదాలు తలెత్తితే, ఆ లాట్ మళ్లీ ఒకసారి వేలం కొరకు ఉంచబడును. **2)** ఆస్తిని రిజర్వు ధర కంటే తక్కువ ధరకు విక్రయించబడదు. **3) బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/- (పది వేల రూపాయాలు). 4)** ఆస్తి కొనుగోలు కోసం సమర్పించిన అన్ని బిడ్‌లు పైన పేర్కొన్న విధంగా ఎర్నెస్ట్ మనీతో పాటు "టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" కి అనుకూలంగా ఉండే డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా అందించబడతాయి. చెల్లించవలసిన శాఖ చిరునామా : ఎన్ఆఎఫ్‌టి/ ఆర్‌టిజిఎస్/ ఐఎమ్‌పిఎస్ ద్వారా ఇఎమ్‌డి కోసం, దయచేసి ఆధీకృత అధికారిని సంప్రదించండి. వేలం సఫలీకృతంకాని బిడ్డరుదారులకు డిమాండ్ డ్రాఫ్టులు తిరిగిఇవ్వబడును. **5)** అధిక్యతగల బిడ్డరుదారు బిడ్‌కు చట్టపరంగా అర్హతపొందినగా అన్నివిధాలా కల్పించిన ఏదేని లాట్ కొనుగోలుదారుగా ప్రకటించబడతారు మరియు తదుపరిగా అతని ద్వారా బిడ్ మొత్తం రిజర్వు ధర కంటే తక్కువగా ఉండరాదు. ఆఫర్‌చేసిన ధర సరిగాలేనట్లుగా స్పష్టంగా కనిపిస్తే అత్యధిక బిడ్ యొక్క క్షిణత అనుమతించుట ఆధీకృత అధికారి యొక్క విచక్షణ మేరకు ఉంటుంది. 6) రికార్డు అయిన కారణాల కొరకు అమ్మకమును వాయిదా వేయుట/నిలుపివేయుట అనునది 'ఆధీకృత అధికారి' యొక్క విచక్షణ మేరకు ఉంటుంది. **7)** ఆస్తి యొక్క తనిఖీ **23.09.2025న ఉ.11 గం.ల నుండి సా.5.00గం.ల మధ్యలో** ముందస్తు నియామకంతో చేపట్టవచ్చును. **8)** కొనుగోలుదారుగా ప్రకటించబడు వ్యక్తి, సదరు డిక్లేరేషన్ తరువాత వెంటనే, కొనుగోలుచేసిన మొత్తం/బిడ్‌లో ఇరవై ఐదు శాతంను 24 గం.లలోపు **'ఆధీకృత అధికారి'**కి డిపాజిట్ చేయవలెను మరియు సదరు డిపాజిట్ విషయంలో విఫలమైన యెడల, ఆస్తి వెంటనే ప్రైవేట్ ట్రీటి ద్వారా తాజా వేలం/అమ్మకానికి ఉంచబడుతుంది. 9) పై విధంగా చేసిన ప్రారంభ డిపాజిట్ విషయంలో, కొనుగోలు యొక్క మిగిలిన మొత్తంను ఆస్తి అమ్మకం నిర్ధారణ తేది నుండి 15వ రోజున లేదా ఆలోగా ఆధీకృత అధికారి కొనుగోలుదారు చెల్లించవలెను, లేదా ఒకవేళ 15వ రోజు ఆదివారం లేదా ఇతర సెలవు రోజువస్తే, 15వ రోజు తరువాత మొదటి రోజున చెల్లించవలెను. 10) పైన పేర్కొన్న సమయంలో ఏదైన విఫలం చెందితే, ప్రైవేట్ ట్రీటి ద్వారా ఆస్తిని తాజాగా వేలం/విక్రయం జరుపబడును. డిపాజిట్ టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ద్వారా ఇఎండి సహా వదులుకోవాల్సి ఉంటుంది మరియు విఫలమైన కొనుగోలుదారుడు ఆస్తి దావాలు కోల్పోవలసి ఉంటుంది. **11)** పై పట్టిక ప్రకారం ఆస్తికి సంబంధించిన **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి తెలిసినంత వరకు ఏదేని రుణాభారాలు వివరాలు లేవు. ఆస్తి పన్ను, విద్యుత్ మొదలైన చట్టబద్ధమైన బాధ్యతల ప్రాంతాలతో సహా ఆస్తిపై భారాలకు సంబంధించి వారి స్వంత స్వతంత్ర విచారణలు చేయాలని ఉద్దేశించిన బిడ్డర్ సూచించబడ్డారు. **12) ఏదైనా ఇతర వివరాల కోసం లేదా ఇ-వేలం పై ఆన్ లైన్ శిక్షణ కోసం కాబోయే బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ మెసెర్స్.4క్లోజర్, బ్లాక్ నం.605 ఎ, 6వ అంతస్తు, మైత్రివనం కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట, హైదరాబాద్-500038, ఇ మెయిల్ :** info@bankauctions.in **లేదా మనిష్ బన్సాల్, ఇ మెయిల్ ఐడి :** Manish.bansal@tatacapital.com **ని సంప్రదించవచ్చు.** అధీకృత అధికారి ఫోన్ నెం. 8588983696, దయచేసి మీ ప్రశ్నను వాట్సప్ నెం. 9999078669 లో పంపండి. **13)** 1% టిడిఎస్ వర్తింబడును మరియు గరిష్టంగా ప్రకటించిన బిడ్ మొత్తం మీద అత్యధిక బిడ్డర్ ద్వారా చెల్లించబడుతుంది. యజమాని/రుణగ్రహీత(లు) యొక్క పాన్‌లో అత్యధిక బిడ్డర్ ద్వారా పేమెంట్ చెల్లించాల్సిన అవసరం ఉంటుంది మరియు ఒక చలాన్ కాపీ మా కంపెనీకి దాఖలు చేయాల్సి ఉంటుంది. 14) పై **వివరాలకు సెక్యూర్డ్ క్రెడిటార్'స్ వెబ్‌సైట్** https://surli.cc/ayqjyp **లో పొందుపరిచిన క్రింది లింక్‌ను చూడవచ్చు.**
15. దయచేసి https://www.tatacapital.com/property-disposal.html లింక్‌ని కూడా సందర్శించండి.
దయచేసి గమనించండి- టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ ఈ ఆస్తి అమ్మకం/ వేలం కోసం పేర్కొన్న వేలం భాగస్వామితో పాటు ఏ బ్రోకర్/ఏజెంట్‌ను నిమగ్నం చేయలేదు. ఆసక్తి ఉన్న పార్టీలు ఈ విషయంలో అన్ని సందేహాలు మరియు విచారణల కోసం దిగువ సంతకం చేసిన ఆధీకృత అధికారిని మాత్రమే సంప్రదించాలి.

ప్రదేశం : ఆంధ్రప్రదేశ్ సం/- అధీకృత అధికారి
తేది : 29.08.2025 టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

హోంగార్డుల సమస్యలు పరిష్కరించండి

- సిఎంకు సిపిఐ వినతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉమ్మడి రాష్ట్రంలో హోంగార్డులుగా నియామకం పొందిన ఎపి, తెలంగాణ రాష్ట్రాల స్థానికత కలిగిన వారి సమస్యలను పరిష్కరించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కోరారు. ఈ మేరకు సచివాలయంలో ముఖ్యమంత్రిని గురువారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. తెలంగాణలో ఉన్న ఎపి స్థానికత కలిగిన వారు, ఎపిలో తెలంగాణ స్థానికత కలిగిన వారు హోంగార్డులుగా పని చేస్తుండటంతో వీరి సొంత రాష్ట్రాలకు బదిలీ చేయాలన్నారు. కానిస్టేబుల్స్ సెలక్షన్స్ విషయంలో వీరికి రెండు రాష్ట్రాల్లోను సాంతికేతిక సమస్యలు ఎదురవుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులోకి తీసుకురావాలని సిఎంకు వినతిపత్రం సమర్పించారు.

బిజెపి పాలనలో మైనార్టీలకు రక్షణ లేదు

- పిసిసి చీఫ్ వై.ఎస్ షర్మిల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మతతత్వ బిజెపి పాలనతో మైనార్టీలకు రక్షణ లేదని పిసిసి చీఫ్ వై.ఎస్ షర్మిల తెలిపారు. విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో ఎపిసిసి మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యవర్గ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మైనార్టీల హక్కుల పట్ల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి విలువ లేదన్నారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్‌ల మధ్య చిచ్చుపెట్టడమే బిజెపి సిద్ధాంతమన్నారు. ఆ చిచ్చులో చలి కాచుకొంటుందన్నారు. సిఎఎ, వక్ఫ్ బిల్లు సవరణ, ఆర్టికల్ 370, అయోధ్య రామమందిరం వంటి వివాదాలతో ముస్లింల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశారన్నారు. రాష్ట్రంలో టిపిడి, వైసిపి, జనసేన మూడు బిజెపి పార్టీలేనన్నారు. టిడిపి, జనసేన బహిరంగ పొత్తులో ఉంటే, వైసిపి అధినేత జగన్‌ది అక్రమ పొత్తుగా పేర్కొన్నారు. సెక్యులర్ పార్టీల ముసుగులో మైనార్టీలను టిడిపి, వైసిపిలు మోసం చేస్తున్నాయని తెలిపారు. మైనార్టీల ప్రయోజనాలు దెబ్బతినే అన్ని బిల్లులకు ఈ పార్టీలు మద్దతు ఇస్తున్నట్లు చెప్పారు. చంద్రబాబు, జగన్ ఇద్దరూ మైనార్టీ ద్రోహులేనన్నారు. 45, 50 ఏళ్లకే పెన్షన్లు ఇస్తామని చెప్పి మోసం చేశారని తెలిపారు. ముస్లింలకు ఇస్లామిక్ బ్యాంక్, మైనార్టీ సబ్ ప్లాన్ బురిడీ కొట్టించారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మస్తాన్ వలీ, మైనార్టీ విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ బదిలీ రద్దు చేయాలి

- సమగ్రశిక్షా కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అక్రమ బదిలీ రద్దు చేయాలని, శ్రీకాకుళం సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ (ఎపిసి)ని విధుల నుంచి తొలగించాలని ఎపి సమగ్రశిక్షా కాంట్రాక్టు, అవుసోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. నిబంధనలు ఉల్లంఘించి, స్థానిక రాజకీయ నాయకుల ఒత్తిడితో శ్రీకాకుళం ఎపిసి కెజిబివి మహిళా ప్రిన్సిపాళ్లను అక్రమంగా బదిలీ చేశారని ఫెడరేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి కాంతారవు, యు కళ్యాణి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. స్థానిక నాయకుల వేధింపులపై కెజిబివి మహిళా ప్రిన్సిపాల్ రాతపూర్వక ఫిర్యాదులు, ఆడియో ఆధారాలు సమర్పించినప్పటికీ వాటిని పట్టించు కోలేదని తెలిపారు. ఫిర్యాదు చేసిన ఆమెనే బదిలీ చేయడం అన్యాయమని, ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. సెలవు దినాల్లోనే బదిలీ ఉత్తర్వులు జారీ చేయడం, రాజకీయ ఒత్తిడి ప్రభావాన్ని స్పష్టంగా చూపి స్తోందని పేర్కొన్నారు. అక్రమ బదిలీల వల్ల మానసిక వేదన, వృత్తిపరమైన నష్టం ఎదుర్కొం టున్నారని తెలిపారు. ఈ విషయాలపై తాము రాష్ట్ర అధికారులకు అనేకసార్లు ఫిర్యాదులు చేస్తున్నా స్పందించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రభుత్వం మౌనం వీడి బాధిత మహిళా ప్రిన్సిపాళ్లకు తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, నిరసనలు చేపడతామని హెచ్చరించారు.

టెన్నిస్ క్రీడాకారుడు మెద్వెదేవ్‌కు జరిమానా

న్యూయార్క్: యుఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో రష్యా స్టార్ టెన్నిస్ క్రీడాకారుడు డానియెల్ మెద్వెదేవ్ జరిమానాకు గురయ్యాడు. ఫ్రాన్స్‌కు చెందిన అన్‌సీడెడ్ ఆటగాడు బెంజమిన్ చేతిలో తొలిరౌండ్‌లో అనూహ్యంగా ఓటమిపాలయ్యాడు. దీంతో గ్రౌండ్‌లోనే తన రాకెట్‌ను విరగగొట్టాడు. అతని అనుచిత ప్రవర్తనకు గ్రాండ్‌స్లామ్ నిర్వాహకులు ఏకంగా 42,500 డాలర్ల (భారత కరెన్సీ ప్రకారం దాదాపు రూ. 37లక్షలు) జరిమానా విధించారు. కోర్టులో అనుచిత ప్రవర్తించినందుకు గాను ఈ జరిమానా విధిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బుధవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో మెద్వెదెవ్ 3-6, 5-7, 7-6(7-5), 6-0, 4-6 తేడాతో ఫ్రాన్స్ ప్లేయర్ బెంజమిన్ బోంజి చేతిలో ఓటమి పాలయ్యాడు.

సబెలంక జోరు

మహిళల సింగిల్స్‌లో టాప్‌సీడ్, బెలారస్‌కు చెందిన అర్యానా సబలెంక జోరు కొనసాగుతోంది. గురువారం జరిగిన రెండోరౌండ్ పోటీలో సబలెంక 7-6(7-4), 6-2తో కుడెర్మిటోవా(రష్యా)ను ఓడించి మూడో రౌండ్‌కు చేరింది. మరో పోటీలో అన్‌సీడెడ్ సక్కారి(గ్రీక్) 6-3, 6-1తో బోంజెల్(హంగేరి)ని, అలెగ్జాండ్రోవా(రష్యా) 6-2, 6-2తో వాంగ్(చైనా)ను ఓడించారు. ఇక 21వ సీడ్ నొస్కోవా(చెక్), 2వ సీడ్, ఇగా స్వైటెక్ ప్రత్యర్థులపై గెలిచి మూడోరౌండ్‌కు చేరారు.

ప్రకాశం బ్యారేజి

విఆర్.పురం మండలం రామవరం - అడవి వెంకన్నగూడెం మధ్యలో రహదారిపైకి చేరిన వరద నీరు

ప్రకాశం బ్యారేజికి పెరిగిన వరద ఉధృతి

- మొదటి ప్రమాద హెచ్చరిక

ప్రజాశక్తి- యంత్రాంగం

ప్రకాశం బ్యారేజికి వరద ఉధృతి మళ్లీ పెరిగింది. దీంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో గత రెండ్రోజులుగా పులిచింతల ఎగువ, దిగువ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలతో పాటు ఖమ్మం, కృష్ణా జిల్లాల్లోని ప్రకాశం బ్యారేజి ఎగువ ప్రాంతంలో క్యాచ్ మెంట్ ఏరియాలో కురిసిన భారీ వర్షాలతో గురువారం వరద ఉధృతి బాగా పెరిగింది. పులిచింతల నుంచి 2.42 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల చేస్తుండగా మరో రెండు లక్షలకు పైగా ఎగువ ప్రాంతం నుంచి వరద ప్రవాహం వస్తుండడంతో ప్రకాశం బ్యారేజికి 4.42 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. వచ్చిన నీటిని వచ్చినట్టు సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజికి ఉన్న 70 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. పులిచింతలకు ఎగువ నుంచి 2.41 లక్షల క్యూసెక్కులు వస్తుండగా దిగువకు 2.42 లక్షల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. పులిచింతల నుంచి వచ్చే ప్రవాహంతో పాటు ఖమ్మం, కృష్ణా జిల్లాల నుంచి వచ్చే వరద నీటితో కలిపి ప్రకాశం బ్యారేజికి 4.42 లక్షల క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది.

శ్రీశైలానికి మళ్లీ పెరిగిన నీటి ప్రవాహం

ఎగువ పరివాహక ప్రాంతాల నుండి నీటి ప్రవాహంతో క్రమంగా శ్రీశైలానికి మళ్లీ వరదపోటు పెరిగింది. ఎగువ జూరాల నుండి విద్యుత్ ఉత్పాదన ద్వారా 35,016 క్యూసెక్కులు, గేట్ల ద్వారా 1,48,323 క్యూసెక్కులు, సుంకేసుల నుండి 11,238 క్యూసెక్కులతోపాటు జలాశయానికి 1,94,577 క్యూసెక్కుల నీరు చేరుతున్నాయి. తొమ్మిది గేట్లను పది అడుగుల మేర ఎత్తి దిగువకు 2,23,119 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

తెలంగాణ పరిధిలోని ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో గడిచిన 24 గంటలలో 39,292 క్యూసెక్కుల నీటితో 16.801 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను, కుడిగట్టు జలవిద్యుత్ కేంద్రంలో 26,455 క్యూసెక్కుల నీటితో 13.296 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తూ దిగువ నాగార్జునసాగర్‌కు 65,620 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మొత్తం జలాశయం నుండి దిగువ సాగర్‌కు 2,88,739 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు.

గోదావరి, శబరి ఉగ్రరూపం

ఎడతెరిపిలేని వర్షాలకు తోడు ఎగువ నుంచి వస్తున్న వరద ఉధృతితో గోదావరి, శబరి నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఒక్కసారిగా వరద పెరగడంతో పోలవరం ముంపు మండలాలైన విఆర్ పురం, కూనవరం, ఎటపాక, చింతూరు వాసుల్లో భయాందోళన నెలకొంది. భద్రాచలం వద్ద గురువారం ఉదయం 28 అడుగులుగా ఉన్న గోదావరి వేగంగా పెరుగుతూ సాయంత్రానికి 38.5 అడుగుల నీటిమట్టానికి చేరుకుంది. శుక్రవారం ఉదయానికి రెండో ప్రమాద హెచ్చరిక (48 అడుగులు)కు చేరువ కావొచ్చని సిడబ్ల్యుసి అధికారులు అంచనా వేస్తున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. మరోవైపు చింతూరు వద్ద శబరి ప్రవాహం పెరిగి 37 అడుగులకు చేరుకుంది. సోకిలేరు, చంద్రవంక, కుమ్మూరు, కొయగురు వాగులు కూడా పొంగి ప్రవహిస్తున్నాయి. ఆంధ్ర - ఒడిశా రహదారి మూసుకుపోయింది. వాహనాలు చింతూరు మండలంలోని రోడ్లపై భారీగా నిలిచిపోయాయి. విఆర్ పురం మండలంలోని రామవరం, అడివి వెంకన్నగూడెం, చింతరేగుపల్లి, కన్నాయిగూడెం, శ్రీరామగిరి గ్రామాలు మునిగే ప్రమాదం ఉందని గ్రామస్తులు భీతిల్లుతున్నారు. ప్రభుత్వం తక్షణమే పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి బరకాలు, కిరోసిన్, బియ్యం ఇతర నిత్యవసర సరుకులు అందించాలని డిమాండ్ చేస్తున్నారు. ఎటపాక మండలంలోని మురుమూరు, నందిగామ, తోటపల్లి, నెల్లిపాకల్లో వరద పోటెత్తింది.

పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే నుంచి ఏడు లక్షలకుపైగా క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మరోసారి వరద పోటెత్తడంతో కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని పోలవరం నిర్వాసితులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వరద ఉధృతి పెరిగితే గ్రామాలను ఖాళీ చేసే పరిస్థితి ఏర్పడనుంది. ఈ సీజన్‌లో గోదావరికి వరద రావడం మూడోసారి కావడంతో విలీన మండలాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిర్వాసితులకు పరిహారం ఇచ్చి, పునరావాసం కల్పించకపోవడం వల్లే ఇటువంటి పరిస్థితి ఏర్పడిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

భావ ప్రకటన స్వేచ్ఛను ప్రజలకోసం ఉపయోగించాలి

- ప్రముఖ విశ్లేషకులు తుంగా లక్ష్మీనారాయణ
- అమరావతిపై తప్పుడు ప్రచారం : ఆలపాటి సురేష్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో జరుగుతున్న అనేక అంశాలపై విశ్లేషణ అనేది ప్రజలకోసం, అభివృద్ధి కోసం వినియోగించాలని, వ్యక్తిగత కక్షల కోసం భావ ప్రకటనా స్వేచ్ఛను వినియోగించుకోకూడదని ప్రముఖ విశ్లేషకులు తుంగా లక్ష్మీనారాయణ అన్నారు. సిఆర్ మీడియా అకాడమీ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన అమరావతిపై అబద్ధపు ప్రచారం - భావ ప్రకటనా స్వేచ్ఛ అనే అంశంపై విజయవాడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వరదలు వచ్చిన సమయంలో నీరు రావడం సహజమని అన్నారు. అన్ని ప్రధాన నగరాలూ ముంపునకు గురవుతున్నాయని, హుద్ హుద్ తుపాను వచ్చిన సమయంలో విశాఖ కూడా అతలాకుతలం అయిందని అన్నారు. అమరావతిలో కొండవీటివాగు ముంపు పెద్ద సమస్య కాదని, వాటిని మళ్లించే మార్గాలు చాలా ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే అమరావతిలో పడే వర్షాలు ప్రకృతి సిద్ధంగా ఉంటున్నాయని, వాటిని నిల్వచేసుకుని వినిగియోంచుకునేదిశగా ఆలోచన చేయాలని కోరారు. కృష్ణానదిపై ప్రాజెక్టులు కట్టుకుని నీటిని వినియోగించుకోవాలని తెలిపారు. మాజీ న్యాయమూర్తి సునీల్ చౌదరి మాట్లాడుతూ పత్రికరంగంలో గతంలో ఉన్న విలువలు నశించిపోయాయని అన్నారు. వార్త ద్వారా సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా కాకుండా చైతన్యం కలిగించేలా ఉండాలని అన్నారు. మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ మాట్లాడుతూ అమరావతి విషయంలో సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం జరుగుతోందని వివరించారు. ప్రముఖ చరిత్రకారులు పాపినేని సాయి మాట్లాడుతూ అమరావతికి వేల సంవత్సరాల చరిత్ర ఉందని అన్నారు. అమరావతి ప్రాంత రైతు జొన్నలగడ్డ కిరణ్ మాట్లాడుతూ అమరావతి అక్కడ రైతులది కాదని, మొత్తం రాష్ట్ర ప్రజలదని అన్నారు. సభలో అమరావతి జెఎసి నాయకులు తిరుపతిరావు, రైతులు పత్రికా రంగ ప్రముఖులు పాల్గొన్నారు.

వచ్చే నెల మొదటి వారంలో 25 వేల మెట్రిక్ టన్నుల యూరియా

- మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వచ్చే నెల మొదటి వారంలో మరో 25 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరాకు కేంద్రం హామీ ఇచ్చిందని వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు తెలిపారు. కొద్ది రోజుల కిందట పంపిన 10,350 మెట్రిక్ టన్నుల యూరియా గురువారం గంగవరం పోర్ట్‌కు చేరుకుంటుందని మంత్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇండియా పొటాష్ లిమిటెడ్ (ఐపిఎల్) కంపెనీ నుంచి ఈ యూరియా గంగవరం పోర్ట్‌లో దిగుమతి కానుందన్నారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లోని వ్యవసాయ పంటల సాగు పరిస్థితి, వాటి దశలను బట్టీ యూరియా అవసరాలను శాస్త్రీయంగా బేరీజు వేసుకుని ప్రణాళిక బద్ధంగా అత్యంత అవసరం ఉన్న ప్రాంతాలకు తక్షణమే యూరియాను సరఫరా చేయాలని వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీరావును మంత్రి ఆదేశించారు. రైతులు యూరియా విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

ఈ ఖరీఫ్ సీజన్‌కి యూరియా పుష్కలంగా లభిస్తుందని తెలిపారు. వచ్చే రబీ సీజన్‌కు ముందస్తుగా కొనుగోలు చేయాల్సిన వసరం లేదని రైతులు విజ్ఞప్తి చేశారు. పంట తక్షణ అవసరాలకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని సూచించారు.

పవన్ కల్యాణ్‌పై సుగాలి ప్రీతి తల్లి ఆగ్రహం

జనసేన కార్యాలయం ముందు ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని ప్రకటన

ప్రజాశక్తి- విజయవాడ

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంపైనా, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌పైనా సుగాలి ప్రీతి తల్లి పార్వతి ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజనులు అంటే ఓటుకు మాత్రమే పనికొస్తారా? లోకేష్ రెడ్ బుక్‌లో సుగాలి ప్రీతి హంతకుల పేర్లు ఉన్నాయా? అని ప్రశ్నించారు. గురువారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ 'నా కూతుర్ని అతి కిరాతకంగా అత్యాచారం చేసి హత్య చేశారు. ఎనిమిది సంవత్సరాలుగా న్యాయం కోసం పోరాడుతున్నాను. న్యాయం చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి అయిన తర్వాత ఈ కేసును పవన్ కల్యాణ్ గాలికి వదిలేశారు. మొదటి సంతకం సుగాలి ప్రీతి ఫైల్‌పైనే అని అన్నారు. ప్రభుత్వం వచ్చి 14 నెలలు అయినా ఒక్క మాట కూడా మాట్లాడలేదు. అసెంబ్లీ సమావేశాల్లో నా కూతురు కేసుపై చర్చించాలి. కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి సిబిఐ విచారణ జరిపించాలి. సేనతో సేనాని అంటున్నారు. నా కూతురుకి మాత్రం న్యాయం చేయలేకపోయారు. రాష్ట్ర హోంశాఖ మంత్రి అనితకు శ్రీకాంత్ పెరవలిపై ఉన్న దృష్టి నా కూతురు విషయంలో లేదు. ఎమ్మెల్సీ అనంతబాబు విషయంలో ఉన్న ఆత్రుత నా కూతురు విషయంలో లేదు. గిరిజనులు అంటే ఓటుకు మాత్రమే పనికొస్తారా? ఎందుకు ఇప్పటి వరకు న్యాయం చేయలేకపోయారని మంత్రి అనితను అడుగుతున్నాను. గవర్నర్ అపాయింట్‌మెంట్ తీసుకొని నాకు జరిగిన అన్యాయాన్ని తెలియజేస్తాను. సుగాలి ప్రీతికి జరిగిన అన్యాయంపై డిజిటల్ క్యాంపెయిన్ చేస్తాం. నిరాహార దీక్షకు కూడా పూనుకుంటాం. ఎనిమిది సంవత్సరాలు అవిటితనంతో పోరాటం చేస్తుంటే ప్రభుత్వం స్పందించదా? లోకేష్ రెడ్ బుక్‌లో సుగాలి ప్రీతి హంతకుల పేర్లు ఉన్నాయా? ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గుర్తున్న పేరు... అధికారంలోకి వచ్చాక ఎందుకు గుర్తులేదు? జనసేన రాష్ట్ర కార్యాలయం వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేపడతాం' అని పార్వతి అన్నారు.

బదిలీలు నిర్వహించండి

- ఎంఇవో-1 అసోసియేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మండల విద్యాశాఖ అధికారి(ఎంఇవో)-1లకు సాధారణ బదిలీలు వెంటనే చేపట్టాలని ఎంఇవో-1 అసోసియేషన్ కోరింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజుకు అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ సింహాచలం గురువారం లేఖ రాశారు. 2017 నుంచి మెజార్టీ ఎంఇవోలకు బదిలీలు లేవని, ఒకే చోట పనిచేస్తూ అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 679 మంది బదిలీల కోసం ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఎంఇవోలకు అంతర్ జిల్లా బదిలీలకు అనుమతించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సాధారణ బదిలీలు నిర్వహించిన అనంతరం అంతర్ జిల్లా బదిలీలు చేపట్టాలని కోరారు.

ఇవీల్లో వెనుకబాటే

- పదేళ్లలో 50 వేల నుంచి 20 లక్షలకే పెరుగుదల
- అందులో ద్విచక్ర వాహనాలే అధికం
- కార్లు 1.5 లక్షలు మాత్రమే అమ్మకాలు
- ఈ-ట్రక్ అమ్మకాలు శూన్యం
- గ్లోబల్ స్థాయిలో పోటీపడలేకపోతున్న భారత్
- లెక్కలు చెప్పిన లీఆయోగ్

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఇంధన ధరలను తగ్గించుకునేందుకు తెరపైకి తీసుకువచ్చిన విద్యుత్ వాహనాల కొనుగోళ్లు దేశంలో ఊపందుకోవడం లేదు. ఇతర దేశాల్లో అత్యంత వేగంగా విద్యుత్ వాహనాల కొనుగోళ్లు జరుగుతున్నప్పటికీ భారత్‌లో మాత్రం వేగం కనిపించడం లేదు. దేశ వ్యాప్తంగా ఇప్పటి వరకు కేవలం 1.5 లక్షల కార్లు మాత్రమే అమ్ముడుపోగా, మొత్తం వాహనాల సంఖ్య 20 లక్షలుగా మాత్రమే ఉండడం గమనార్హం. ఇక భారీ వాహనాలైతే వేళ్లపై లెక్క పెట్టవచ్చును. తాజాగా లీఆయోగ్ వెల్లడించిన గణాంకాలు ఈ విషయాన్ని తెలిపాయి. గత కొన్నేళ్లుగా పెట్రోల్, డీజిల్ ధరలు గణనీయంగా పెరుగుతుండడంతో ప్రజల జీవనంపై భారం పడుతోంది. నిత్యావసర సరుకుల ధరలు కూడా ఏటా పెరుగుతూనే ఉన్నాయి. ఇది కూడా సామాన్యులపై భారానికి కారణమవుతోంది. ఇదే సమయంలో ఇంధన వాహనాల కారణంగా వాయు కాలుష్యం కూడా విపరీతంగా పెరుగుతున్నట్లు గుర్తించారు. అందుకే గత కొన్నేళ్లుగా విద్యుత్ వాహనాల కొనుగోళ్లను ప్రోత్సహించాలని కేంద్రం నిర్ణయించింది. దీనికోసం విదేశాల నుంచి వాహన ఉత్పత్తి సంస్థలను కూడా ఆహ్వానిస్తున్నారు. అయితే ఆశించిన మేరకు వాహన ఉత్పత్తి లేకపోవడం, ఉత్పత్తి అయిన వాహనాలను కూడా కొనుగోలు చేసేందుకు జనం ఆసక్తి చూపడం లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతొంది.

.2016 సంవత్సరంలో కేవలం 50 వేల విద్యుత్ వాహనాల స్టాక్ రికార్డు కాగా, ప్రపంచ వ్యాప్తంగా 24 లక్షల వాహనాల స్టాక్ ఉన్నట్లు గుర్తించారు. అదే 2024లో దేశంలో 54 లక్షల వాహనాలు స్టాక్ ఉన్నట్లు గుర్తించగా, ప్రపంచ వ్యాప్తంగా ఆరు కోట్లకుపైగా స్టాక్ ఉన్నట్లు తేలింది. 2020లో కేవలం కోటి వాహనాల స్టాక్ ఉండగా, నాలుగేళ్లలోనే ఈ స్టాక్ ఏకంగా ఆరు కోట్లు దాటిపోవడం విశేషం.

ఇక వినియోగం విషయానికి వస్తే 2016లో 50 వేల వాహనాల కొనుగోళ్లు ఉన్నట్లు తేలగా, ఇప్పుడు 20 లక్షలకు మాత్రమే ఈ కొనుగోళ్లు చేరుకున్నాయి. అది కూడా ముంబాయి, ఢిల్లీ, బెంగళూరు వంటి మహా నగరాల్లోనే ఎక్కువగా కొనుగోళ్లు ఉన్నాయని చెబుతున్నారు.

చైతన్యం లేకనే

విద్యుత్ వాహనాల కొనుగోళ్లపై ప్రజల్లో ఆశించిన చైతన్యం లేకపోవడం వల్లనే ఈ పరిస్థితి నెలకొన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఖర్చులు తగ్గడం, కాలుష్యం నివారించడం వంటి అంశాలను ప్రజల్లో చేరవేడంలో వైఫల్యం కనిపిస్తోంది. ఇదే సమయంలో బ్యాటరీ కాలపరిమితి అయిపోయిన తరువాత కొత్త బ్యాటరీ ఖరీదు ఎక్కువగా ఉండడం, కొత్తవి కూడా త్వరగా చెడిపోతుండడం వంటివి కూడా ప్రజల్లో ఆశక్తి తగ్గించేందుకు కారణాలు ఉన్నట్లు చెబుతున్నారు.

వాహనాల కొనుగోళ్ల వివరాలు (వేలల్లో)	
4 చక్రాలవి	1.58 లక్షలు
ద్వి, త్రిచక్ర	19 లక్షలు
బస్సులు	3.74 వేలు
ట్రక్కులు	జీరో

చిన్నారుల అక్రమ రవాణా కేసుల్ని ఆరు నెలల్లో పరిష్కరించాలి

- హైకోర్టు సర్క్యులర్ జారీ

ప్రజాశక్తి, అమరావతి

చిన్నారుల అక్రమ రవాణా కేసుల్లో విచారణను ఆరు మాసాల్లో పూర్తి చేయాలని దిగువ కోర్టులకు హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్రంలోని అన్నీ కోర్టుల న్యాయాధికారులకు ఉత్తర్వులు జారీ చేసింది. చిన్నారుల అక్రమ రవాణా కేసుల్లో రోజూ వారీ పద్ధతిన విచారణ జరపాలంది. ఈ తరహా కేసులు ఎన్ని ఉన్నాయో విచారణ ఏ దశలో ఉన్నాయో పట్టిక రూపంలో అందజేయాలని హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ పార్థసారథి పేరిట సర్క్యులర్ వెలువడింది. పింకీ వర్సెస్ స్టేట్ ఆఫ్ యూపీ కేసులో సుప్రీంకోర్టు గత ఏప్రిల్ 15న జారీ చేసిన మార్గదర్శకాలను అమలు చేయాలంది. చిన్నారుల అక్రమ రవాణా కేసుల్లో విచారణను ఆరు నెలల్లో పూర్తి చేయాలని దేశంలోని అన్నీ కింది కోర్టులను సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతో సర్క్యులర్ జారీ అయ్యింది.

వైఎస్ విగ్రహానికి బదులు మరొకరి విగ్రహ కార్యక్రమంపై స్టే

ప్రజాశక్తి, అమరావతి

వైఎస్ రాజశేఖరరెడ్డి ఉద్యానవన విశ్వవిద్యాలయంలో ఆయన ద్యాన ముద్రలో ఉన్న కాంస్య విగ్రహ ఏర్పాటుకు విరాళాలు తీసుకుని, ఇప్పుడు మరొకరి విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని సవాలు చేస్తూ మాజీ డిప్యూటీ సీఎం, వైసీపీ నేత కొట్టు సత్యనారాయణ దాఖలు చేసిన పిటిషన్‌ను గురువారం హైకోర్టు విచారించింది. వైఎస్ విగ్రహానికి బదులు స్థానిక రైతు, అతని భార్య విగ్రహం ఏర్పాటు కార్యక్రమం అమలును నిలిపివేస్తూ స్టే ఆదేశాలను జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయాలని వర్సిటీ అధికారులను ఆదేశించింది. విచారణను 4 వారాలకి వాయిదా వేస్తూ జస్టిస్ కొనకంటి శ్రీనివాసరెడ్డి గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. పశ్చిమ గోదావరి జిల్లా వెంకటరామన్న గూడెంలోని ఈ వర్సిటీలో 66 అడుగుల వైఎస్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు వర్సిటీ అధికారులు తన నుంచి రూ.4 లక్షలను విరాళంగా తీసుకున్నారని పిటిషనర్ చెప్పారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో పనులు ఆపేశారని, స్థానిక రైతు, అతని భార్య విగ్రహాన్ని ఏర్పాటు కూడా చేసేశారని, ప్రారంభోత్సవం జరగాల్సి ఉందన్నారు. దీనిపై ప్రభుత్వం కౌంటర్ దాఖలుకు 4 వారాల సమయం ఇచ్చిన హైకోర్టు విగ్రహాల ప్రారంభోత్సవంపై స్టే విధించింది.

దక్షిణమధ్య రైల్వే

Follow us on @SCRailwayindia Details of the Tender Notices of S.C Railway can be seen on our website : www.scr.indianrailways.gov.in

నెం.బి/సి.210/హాల్ట్/బిజెడ్ఎ/03/2025 తేది.21.08.2025.
ప్రకటన నోటిఫికేషన్ నెం.03/2025 (హాల్టులు)

PUB/1039

భారత రాష్ట్రపతి తరపున, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, సౌత్ సెంట్రల్ రైల్వే, విజయవాడ డివిజన్, విజయవాడ వారు 18 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న భారతీయ పౌరులు / జాతీయుల నుండి సీల్డ్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. విజయవాడలోని కింది హాల్ట్ స్టేషన్లలో కమిషన్ ప్రాతిపదికన డివిజన్, ప్రారంభంలో 05 సంవత్సరాల కాలానికి అన్-రిజర్వ్ టిక్కెట్లను జారీ చేయడానికి. నిబంధనలు &షరతులు మరియు అర్హత ప్రమాణాలు దరఖాస్తు ఫారమ్‌లో అందుబాటులో ఉన్నాయి.

క్ర.సం.	హాల్ట్ స్టేషన్ పేరు
1	చెరుకువాడ (సికెవి)
2	రాపర్ల (ఆర్‌పిఆర్ఎల్)
3	వడ్లమన్నాడు (విఎండి)

ప్రకటన నోటీసు మరియు దరఖాస్తు ఫారమ్ సౌత్ సెంట్రల్ రైల్వే వెబ్‌సైట్ అనగా www.scr.indianrailways.gov.in లో అందుబాటులో ఉన్నాయి.

పూర్తిచేసిన దరఖాస్తు ఫారాలు ఈ కార్యాలయం చేరాల్సిన తేదీ.	29-08-2025 ఉ.10:00 గంటల నుండి
దరఖాస్తులు సమర్పించడానికి చివరి తేదీ.	19-09-2025 (శుక్రవారం) మ.15:30 గంటల వరకు
దరఖాస్తులు సమర్పించాల్సిన ప్రదేశం	సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కార్యాలయం, నార్త్ బ్లాక్, డిఆర్ఎమ్స్, ఆఫీస్ కాంపౌండ్, సౌత్ సెంట్రల్‌రైల్వే, విజయవాడ-520 001.

గమనిక: దరఖాస్తు ఫారాలను పై వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

A1290 సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, విజయవాడ

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality

మంగళగిరి బ్రాంచి, రిజిష్టర్డ్ కార్యాలయం : 29/1, డి.నెం.ఎఫ్-427 & 428, అంకమ్మ ప్లాజా, 1వ అంతస్తు, 8వ వార్డు, తెనాలి రోడ్డు, ఫోన్ : 7625079244, ల్యాండ్‌లైన్: 08645-234589.

E-mail: mangalagiri@canfinhomes.com CIN: L85110KA1987PLC008699.

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం ప్రకటన

[Under Provision to Rule 8(6) of Security Interest (Enforcement) Rules]

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) సదుపాయము క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్స్‌కు తనఖా/ఛార్జ్ పెట్టిన క్రింద తెలిపిన స్థిరాస్తిని కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్, మంగళగిరి బ్రాంచి యొక్క అధీకృత అధికారి భౌతికంగా స్వాధీనము చేసుకొని ది.03-10-2025 తేదిన "ఎక్కడ ఎలా ఉన్నదో, ఏది ఎలా ఉన్నదో మరియు ఏదైతే ఎలా ఉన్నదో అది అలానే" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారిచే శ్రీ తాటుకూరి శ్రీకాంత్ కుమార్ మరియు దేవరపల్లి సురేష్ కుమార్ (హామీదారు) వార్లను ది. 28-08-2025 నాటికి రూ.20,36,896/- (అక్షరాలా ఇరవై లక్షల ముప్పై ఆరు వేల ఎనిమిది వందల తొంభై ఆరు రూపాయలు మాత్రమే) వసూలు కొరకు, తదుపరి వడ్డీ మరియు ఇతర అన్ని ఛార్జీలతో సహా.

రిజర్వు ధర: రూ.19,00,000/- (అక్షరాలా పంతొమ్మిది లక్షల రూపాయలు మాత్రమే) మరియు ధరావత్తు సొమ్ము ధర: రూ.1,90,000/- (అక్షరాలా ఒక్క లక్ష తొంభై వేల రూపాయలు మాత్రమే) గా నిర్ణయించడమైనది.

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్-ఎ: కంకిపాడు గ్రామం & గ్రామ పంచాయతీ, ఆర్ఎస్ నెం. 43/1 & 43/2 లో మొత్తం 240 చదరపు గజాలు లేదా 200.66 చ.మీ.ల విస్తీర్ణం గల స్థలంలో తాటుకూరి టవర్స్ మొదటి అంతస్తులో విస్తీర్ణం 403.86 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా, 180 చదరపు అడుగుల కామన్ ఏరియా మరియు 20 చదరపు అడుగుల పార్కింగ్ ఏరియాతో పాటు 20 చదరపు గజాలు లేదా 16.72 చ.మీ.ల అవిభక్త మరియు అనిశ్చితపు వాటా గల ఫ్లాట్ నెం. 102 కు హద్దులు: తూర్పు: బజారు, పడమర: విన్నకోట ప్రభాకర రావు గారి ఆస్తి, ఉత్తరం: కురిపి మంగతాయారు గారి ఆస్తి, దక్షిణం: భట్టా నాగేశ్వర రావు గారి ఆస్తి.

షెడ్యూల్-బి (ఫ్లాట్ హద్దులు): తూర్పు: కామన్ కారిడార్, పడమర: ఖాళీ స్థలం, ఉత్తరం: ఖాళీ స్థలం, దక్షిణం: ఫ్లాట్ నెం. 101 ఆస్తి. తెలిసిన భారాలు: లేవు.

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనలను అధికారిక వెబ్‌సైట్ కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వద్ద లభించును. (https//:www.canfinhomes.com/searchAuction.aspx) ను రిఫర్ చేయండి. ఈ-వేలంలో పాల్గొనడానికి లింకు కొరకు www.bankeauctionwizard.com

తేది: 28-08-2025 అధీకృత అధికారి
ప్రదేశము: మంగళగిరి కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality

మంగళగిరి బ్రాంచి, రిజిష్టర్డ్ కార్యాలయం : 29/1, డి.నెం.ఎఫ్-427 & 428, అంకమ్మ ప్లాజా, 1వ అంతస్తు, 8వ వార్డు, తెనాలి రోడ్డు, ఫోన్ : 7625079244, ల్యాండ్‌లైన్: 08645-234589.

E-mail: mangalagiri@canfinhomes.com CIN: L85110KA1987PLC008699.

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం ప్రకటన

[Under Provision to Rule 8(6) of Security Interest (Enforcement) Rules]

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) సదుపాయము క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్స్‌కు తనఖా/ఛార్జ్ పెట్టిన క్రింద తెలిపిన స్థిరాస్తిని కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్, మంగళగిరి బ్రాంచి యొక్క అధీకృత అధికారి భౌతికంగా స్వాధీనము చేసుకొని ది.03-10-2025 తేదిన "ఎక్కడ ఎలా ఉన్నదో, ఏది ఎలా ఉన్నదో మరియు ఏదైతే ఎలా ఉన్నదో అది అలానే" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారిచే శ్రీ మేగవతు హనుమాన్ నాయక్ మరియు కాకి విజయలక్ష్మి వార్లను ది. 28-08-2025 నాటికి రూ.30,41,676/- (అక్షరాలా ముప్పై లక్షల నలభై ఒక్క వేల ఆరు వందల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే) వసూలు కొరకు, తదుపరి వడ్డీ మరియు ఇతర అన్ని ఛార్జీలతో సహా.

రిజర్వు ధర: రూ.22,50,000/- (అక్షరాలా ఇరవై రెండు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే) మరియు ధరావత్తు సొమ్ము ధర: రూ.2,25,000/- (అక్షరాలా రెండు లక్షల ఇరవై ఏదు వేల రూపాయలు మాత్రమే) గా నిర్ణయించడమైనది.

స్థిరాస్తి వివరములు

ఐటమ్ నెం.1-భూమి: విజయవాడ రూరల్, గొల్లపూడి, ఆర్.నెం.541/1లో విస్తీర్ణం 104 చ.గ.లలో అవిభక్త వాటా గల 26 చ.గ.లకు హద్దులు: తూర్పు: ఉమ్మడి నడక స్థలం, పడమర: 6 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: చలవాది భాస్కరరావు గారి ద్వారా కొనుగోలు చేసిన స్థలం, దక్షిణం: తోట హరిబాబు గారి ఆస్తి.

ఐటమ్ నెం.2- ఫ్లాట్: వినిత రెసిడెన్సి మొదటి అంతస్తులో ప్లింత్ ఏరియా మరియు కామన్ ఏరియా 900 చ.అ.లు మరియు పార్కింగ్ ఏరియా 20 చ.అ.లు గల ఫ్లాట్ నెం.01.

షెడ్యూల్-బి: (ఫ్లాట్ హద్దులు) తూర్పు: కామన్ కారిడార్, పడమర: ఖాళీ స్థలం, ఉత్తరం: కామన్ కారిడార్, దక్షిణం: కామన్ కారిడార్. తెలిసిన భారాలు: లేవు.

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనలను అధికారిక వెబ్‌సైట్ కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వద్ద లభించును. (https//:www.canfinhomes.com/searchAuction.aspx) ను రిఫర్ చేయండి. ఈ-వేలంలో పాల్గొనడానికి లింకు కొరకు www.bankeauctionwizard.com

తేది: 28-08-2025 అధీకృత అధికారి
ప్రదేశము: మంగళగిరి కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, సమైక్యతకు కృషి...

- చైనా రక్షణ మంత్రిత్వ శాఖ ప్రతినిధి వెల్లడి
- భారత్, చైనా దౌత్య సంబంధాలకు 75 ఏళ్లు

బీజింగ్ : భారత్, చైనా సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, సమైక్యతకు ఉమ్మడిగా కృషి చేయాలని చైనా రక్షణ మంత్రిత్వ శాఖ ప్రతినిధి కల్నల్ జాంగ్ జియావో తెలిపారు. గురువారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత ప్రధాని మోడీ ఈ నెల 31వ తేదీన చైనా పర్యటన సందర్భంగా ఇరు దేశాల మధ్య ఐక్యత నెలకొంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నెల ప్రారంభంలో సరిహద్దు సమస్యపై జరిగిన ప్రత్యేక ప్రతినిధుల 24వ రౌండ్ చర్చల్లో 10 అంశాలపై అంగీకారం కుదిరిందని, ఉభయ దేశాలు సరిహద్దు నిర్వహణ, నియంత్రణ యంత్రాల ఉపయోగంలో పరస్పరం సహకరించుకుంటాయని పునరుద్ఘాటించారు. ఈ చర్చల్లో రెండు దేశాల ప్రతినిధులు సమస్యల పరిష్కారానికి సానుకూలంగా వ్యవహరించారన్నారు. భారత్, చైనాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 75 సంవత్సరాలైన విషయాన్ని గుర్తుచేశారు. రెండు దేశాల ప్రభుత్వాలు ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరుచుకుని, శాంతియుత సహజీవనం, అభివృద్ధి, పరస్పర విజయాలకు కృషి చేయాలని అన్నారు.

కార్పొరేట్ లాభాల కోసమే స్మార్ట్ మీటర్లు

- వీటితో ప్రజలపై పెను భారం
- ప్రజా వ్యతిరేక విద్యుత్ సంస్కరణలపై పోరాటం : బషీర్‌బాగ్ అమరవీరుల సంస్మరణ సభలో బివి రాఘవులు

ప్రజాశక్తి - న్యూఢిల్లీ బ్యూరో

కార్పొరేట్ లాభాల కోసమే స్మార్ట్ మీటర్లు తీసుకొస్తున్నారని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు విమర్శించారు. స్మార్ట్ మీటర్లతో ప్రజలపై పెనుభారం పడనుందన్నారు. బషీర్‌బాగ్ అమరవీరుల స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విద్యుత్ సంస్కరణలపై పోరాటాన్ని నిర్మించాలన్నారు. గురువారం నాడిక్కడ హరికిషన్ సింగ్ సుర్జీత్ భవన్‌లో బషీర్‌బాగ్ కాల్పుల ఘటన అమరులకు సిపిఎం నేతలు నివాళులర్పించారు. అమరవీరులు బాలస్వామి, రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి చిత్ర పటాలకు పూలమాలలు వేసి, వారి త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం బివి రాఘవులు మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు షరతుల ఒత్తిడితో ప్రజా వ్యతిరేక విద్యుత్ రంగ సంస్కరణలను విధించడానికి ప్రయత్నించిన చంద్రబాబు ప్రభుత్వ తీరును నిరసిస్తూ విద్యుత్ ఉద్యమం పెల్లుబుకిందని చెప్పారు. ప్రజల ప్రతిఘటనను అణచివేసే క్రమంలో బషీర్‌బాగ్‌లో కాల్పులకు పూనుకుని, తన క్రూరత్వాన్ని చంద్రబాబు ప్రభుత్వం చాటుకుందని గుర్తుచేశారు. నయా ఉదారవాద సంస్కరణలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరిగిన పెద్ద ప్రతిఘటనలో ఈ ఉద్యమం ఎలా భాగమైందో గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఢిల్లీ రైతు ఉద్యమాన్ని సైతం వివరించారు. వ్యవసాయాన్ని కార్పొరేటీకరణ చేసేందుకు తీసుకువచ్చిన చట్టాలను మోడీ ప్రభుత్వం ఉపసంహరించుకునేలా చేసిన లక్షలాది మంది రైతుల పోరాటాలను ప్రశంసించారు. నేడు విద్యుత్ రంగంలో స్మార్ట్ మీటర్లను విధించడంతో కార్పొరేట్ ఆధారిత ఎజెండాను తిరిగి ప్రవేశపెడుతున్నారని, అందువల్ల ప్రజలపై మరింత భారం పడుతుందని వివరించారు. బషీర్ బాగ్ అమరవీరుల నుంచి స్ఫూర్తి పొందుతూ సామాజిక న్యాయం, విద్యుత్, ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాటాల్లో సిపిఎం తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తుందని తెలిపారు. మాజీ ఎంపీ, సిపిఎం సీనియర్ నేత పి. మధు మాట్లాడుతూ ప్రజల హక్కుల పరిరక్షణలో అమరవీరుల త్యాగాన్ని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్. అరుణ్‌కుమార్, పార్టీ నాయకులు ఎం. సాయిబాబు, ఎఐఎడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, తెలుగు రాష్ట్రాల నాయకులు వై వెంకటేశ్వరరావు, ఎన్. నర్సింహారెడ్డి, పి. మురళీకృష్ణ, రామరాజు, స్వరూపరాణి, సోమయ్య, దయాకర్ రెడ్డి, సిఐటియు నాయకులు క్లింట్ పాల్గొన్నారు.

న్యూఢిల్లీలో నిర్వహించిన బషీర్‌బాగ్ అమరవీరుల సంస్మరణ సభలో నివాళులర్పిస్తున్న బివి రాఘవులు, మధు, ఇతర నాయకులు

బిల్లును సమీక్షించేందుకు గవర్నర్ న్యాయమూర్తా?

- సుప్రీంలో తమిళనాడు వాదనలు
- రాష్ట్రాలకు ఆ హక్కులే లేవన్న కేంద్రం
- రాష్ట్రపతి ప్రస్తావనపై కొనసాగుతున్న విచారణ

న్యూఢిల్లీ : గవర్నర్ న్యాయమూర్తి మాదిరిగా వ్యవహరించలేరని, బిల్లును సమీక్షించలేరని, బిల్లులేవైనా రాజ్యాంగ నిబంధనలను అతిక్రమిస్తున్నాయా? లేదా? కేంద్ర చట్టాలకు వ్యతిరేకంగా వున్నాయా? అని చూసేందుకు న్యాయస్థానాలు ఉన్నాయని తమిళనాడు ప్రభుత్వం తరపున వాదనలు వినిపిస్తున్న సీనియర్ న్యాయవాది డాక్టర్ అభిషేక్ మను సింఘ్వి సుప్రీంకోర్టులో వాదించారు. బిల్లులకు ఆమోదం తెలిపే విషయమై గవర్నర్, రాష్ట్రపతికి కాల పరిమితి విధించవచ్చా అంటూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసిన ప్రస్తావనపై కొనసాగుతున్న విచారణలో భాగంగా ఆయన తమిళనాడు తరపున గురువారం వాదనలు వినిపించారు. బిల్లుకు ఆమోదం తెలియచేయకుండా తన వద్దనే అట్టిపెట్టుకోవడం, అసెంబ్లీకి తిప్పి పంపించడమనేది పరస్పరం ముడిపడిన అంశాలని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీకి బిల్లులను తిప్పి పంపకుండా గవర్నర్ తన వద్దనే అట్టిపెట్టుకోలేరని ఆయన వాదించారు. మొదటిసారి బిల్లును తిప్పి పంపిన తర్వాత అసెంబ్లీ అదే బిల్లును ఎలాంటి సవరణలు లేకుండా మళ్లీ ఆమోదించి పంపితే, ఆ బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం గవర్నర్ తన వద్ద రిజర్వ్ చేసుకోగలరా? అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ అధ్యక్షతన గల ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ప్రశ్నించింది. దానిపై సింఘ్వి మాట్లాడుతూ, బిల్లులో అభ్యంతరకరమైన అంశమేదైనా వుంటే దానికి సంబంధించి గవర్నర్‌కు చేయగలిగిందేమీ లేదు. అయినప్పటికీ ఒకవేళ బిల్లు అభ్యంతరకరమని ఆయన భావించిన పక్షంలో తన వద్దకు మొదటిసారి వచ్చిన సమయంలోనే 200వ అధికరణలోని ప్రధాన భాగంలో గల మూడు అవకాశాలను ఉపయోగించుకుంటూ ఆయన ఆ బిల్లును రాష్ట్రపతికి పంపేందుకు రిజర్వ్ చేసుకోవాలని సింఘ్వి చెప్పారు. కానీ రెండోసారి వచ్చినప్పుడు గవర్నర్ అలా రిజర్వ్ చేసుకోలేరు, ఒకవేళ అటువంటి పరస్పర విరుద్ధమైన బిల్లు చట్టంగా మారితే, దానిపై నిర్ణయించాల్సింది కోర్టు అని చెప్పారు. ఒకవేళ ఆ బిల్లును రాష్ట్రపతి కోసం రిజర్వ్ చేసినప్పటికీ, మంత్రిమండలి సలహాలు, సూచనల మేరకే ఆయన వ్యవహరించాల్సి వుంటుందని అన్నారు.

బిల్లు ఫాల్స్ త్రూ అంటే వాస్తవంగా అర్థం ఏమిటని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. దానిపై సింఘ్వి స్పందిస్తూ, గవర్నర్ తనకు గల రెండో అవకాశాన్ని ఉపయోగించుకుని బిల్లుకు ఆమోదం తెలియచేయకుండా, తన వద్దనే అట్టిపెట్టుకుని, ఆ తర్వాత తిరిగి అసెంబ్లీకి పంపినప్పుడు ఈ పదాన్ని ఉపయోగిస్తారని చెప్పారు. అసెంబ్లీ బిల్లును తిప్పి పంపకపోతే, ఇక ఆ బిల్లు మురిగిపోయినట్లేనని అన్నారు. ఆ సమయంలో జస్టిస్ నరసింహ జోక్యం చేసుకుంటూ, ఇక్కడ 'ఫాల్స్ త్రూ' అనే పదాలు సరైనవి కావని, ఆ పదాలను ఉపయోగించడం వల్ల గందరగోళం సృష్టించబడుతుందన్నారు. బిల్లు ల్యాప్స్ అవుతుంది (మురిగిపోతుంది) అనడం కరక్టని వ్యాఖ్యానించారు.

మనీ బిల్లును విడిగా లేదా ప్రత్యేక కేటగిరీగా 200వ అధికరణ భావించడం లేదని, గవర్నర్ మనీ బిల్లుకు కూడా ఆమోదం తెలియజేయకుండా తన వద్దనే అట్టిపెట్టుకోవచ్చని సీనియర్ న్యాయవాదులు హరీష్ సాల్వే, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా చేసిన వాదనపై కూడా డాక్టర్ సింఘ్వి స్పందించారు. మనీ బిల్లును విత్‌హెల్డ్‌లో పెట్టవచ్చని తానెప్పుడూ అనలేదని తుషార్ మెహతా అభ్యంతరం వ్యక్తంచేశారు. నిజానికి రాష్ట్ర స్థాయిలో గవర్నర్ సిఫార్సుతోనే ఫైనాన్షియల్ బిల్లును సభలో ప్రవేశపెట్టగలమని 207 అధికరణ పేర్కొంటున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, సాల్వే చేసిన వాదనను మెహతా సమర్థించారని సింఘ్వి చెప్పారు.

రాష్ట్రాలకు ఆ హక్కులు లేవు : కేంద్రం

అసెంబ్లీలు ఆమోదించిన బిల్లుల విషయంలో రాష్ట్రపతి, గవర్నర్ చర్యలను ప్రశ్నిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీం కోర్టులో రిట్ పిటిషన్లు దాఖలు చేయలేవని కేంద్రం గురువారం సుప్రీంకోర్టులో పేర్కొంది. కేంద్రం తరపున వాదనలు వినిపిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ, అలా రిట్ పిటిషన్లు దాఖలు చేయడం ప్రాథమిక హక్కుల ఉల్లంఘనే అవుతుందని స్పష్టం చేశారు. ఇలా ప్రాథమిక హక్కులు ఉల్లంఘించినందుకు రాజ్యాంగంలోని 32వ అధికరణ కింద రాష్ట్రాలు రిట్ పిటిషన్లు దాఖలు చేయవచ్చా? లేదా? అని సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని రాష్ట్రపతి తెలుసుకోవాలనుకున్నారని అన్నారు. రాజ్యాంగంలోని 361వ అధికరణ పరిధిపై కూడా సుప్రీం అభిప్రాయాన్ని రాష్ట్రపతి తెలుసుకోవాలనుకుంటున్నారని చెప్పారు.

రాజ్యాంగమే నా సందేశం

- ఉపరాష్ట్రపతి అభ్యర్థి బి. సుదర్శన్ రెడ్డి
- నిరంకుశ, ఫాసిస్ట్ శక్తులపై పోరాటం : ఎం.ఎ బేబీ
- సిపిఎం నేతలతో భేటీ

ప్రజాశక్తి - న్యూఢిల్లీ బ్యూరో

'నేను 52 ఏళ్లగా రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి పోరాడుతున్నాను. రాజ్యాంగమే నా సందేశం. నా గురించి నేను చెప్పుకోవడానికి ఇంకేమీ లేదు' అని ప్రతిపక్ష ఇండియా బ్లాక్ ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి రాజ్యాంగ ప్రతిని పట్టుకుని అన్నారు. ఢిల్లీలో ఆయన హరికిషన్ సింగ్ సుర్జీత్ భవన్‌లో సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ, పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు, ఆర్.అరుణ్ కుమార్‌లతో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతిగా పోటీ చేస్తున్న తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. సిపిఎం నేతలు తమ పార్టీ మద్దతును ప్రకటించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ తనకు మద్దతు తెలిపినందుకు సిపిఎం నేతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. భారత రాజ్యాంగాన్ని రక్షించడానికి అన్ని విధాలా ప్రయత్నిస్తానని అన్నారు. సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ మాట్లాడుతూ భారతదేశం గొప్ప ఆలోచనను, రాజ్యాంగ విలువలను కాపాడటమే జస్టిస్ సుదర్శన్ రెడ్డి పోరాటమని అన్నారు. నిరంకుశ, ఫాసిస్ట్ శక్తులపై పోరాటం రాజకీయ, సైద్ధాంతిక, సాంస్కృతిక ప్రతిఘటన అని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం హయాంలో ప్రజాస్వామ్య, పార్లమెంటరీ విలువలు తుంగలో తొక్కబడుతున్నాయని విమర్శించారు. ప్రతిపక్ష గొంతుక అయిన పుచ్చలపల్లి సుందరయ్య, ఎకె గోపాలన్ లోక్‌సభలో మాట్లాడినప్పుడు నెహ్రూ, ఇతర నేతలు శ్రద్ధగా విన్నారని బేబీ గుర్తు చేశారు. వామపక్షాల మద్దతు ఉన్న యుపిఎ ప్రభుత్వానికి "రూపకర్త"గా సుర్జీత్‌ను గుర్తు చేసుకున్నారు. "అధికార, ఫాసిస్ట్ శక్తులకు" వ్యతిరేకంగా పోరాటంలో సుర్జీత్ చాలా ముఖ్యమైన పాత్ర పోషించారని తెలిపారు. "ఈ రోజు మన దేశం నిరంకుశ పాలనను ఎదుర్కొంటోంది. ఇది ఇటీవల నయా ఫాసిస్ట్ ధోరణులను తీసుకుంటుంది. ఇది చాలా ముఖ్యమైన రాజకీయ, సైద్ధాంతిక, సాంస్కృతిక పోరాటం. ప్రతిపక్షమంతా కలిసి వస్తున్నాం. జస్టిస్ రెడ్డి రచనలు, వారసత్వం అందరికీ తెలిసిందే" అని ఆయన అన్నారు.

సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ, పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు, ఆర్.అరుణ్ కుమార్‌లతో ఇండియా బ్లాక్ ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి.

సిపిఐ నేతలతో సమావేశం

అనంతరం సిపిఐ ప్రధాన కార్యాలయం అజయ్ భవన్‌ను సందర్శించిన సుదర్శన్ రెడ్డి, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి డి.రాజా సహా నాయకులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో సుదర్శన్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ ఎంపి మల్లు రవి ఉన్నారు. ఈ నెల 21న సుదర్శన్ రెడ్డి చెన్నై వెళ్లి తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్, డిఎంకె ఎంపీల మద్దతు కోరారు. ఈ నెల 22న సుదర్శన్ రెడ్డి లక్నో వెళ్లి, అక్కడ ఆయన సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, ఇతర ప్రతిపక్ష నాయకులను కలిసి మద్దతు కోరారు.

ప్రైవేటు కంపెనీలకు ఐదు ఇస్రో సాంకేతికతలు

బెంగళూరు : ఇస్రో అభివృద్ధిపరిచిన ఐదు సాంకేతిక పరిజ్ఞానాలను ఐదు భారత కంపెనీలకు బదిలీ చేయడానికి ఇన్-స్పేస్ (ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్) వెసులుబాటు కల్పించింది. రోదసీ రంగానికి సంబంధించి ప్రైవేటు సంస్థల కార్యకలాపాలను చూసే ఏక గవాక్ష సంస్థ ఇన్ స్పేస్. దీంతో ఇప్పటివరకు ఇలా బదిలీ చేసిన వాటి సంఖ్య 98కి చేరింది. బయో మెడికల్ ఉపయోగాలకు, సౌరఫలకాల బాండింగ్‌కు, పారిశ్రామిక ప్రయోజనాలకు ఇవి ఉపయోగపడతాయి. ఈ బదిలీల వల్ల భారత పరిశ్రమల సామర్థ్యం, విశ్వాసం పెరుగుతుందని ఇన్ స్పేస్ పేర్కొంది. దిగుమతులకు బదులుగా వీటిల్లో కొన్ని సాంకేతికతలు ఉపయోగపడతాయని తెలిపింది. పరిశ్రమల రంగం వీటిని విస్తృతంగా ఉపయోగించినపుడే వీటి నిజమైన ప్రభావం తెలుస్తుందని వ్యాఖ్యానించింది. ఇస్రో,న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్‌లతో కలిసి ఇన్‌స్పేస్ ఈ పయనంలో బలమైన భాగస్వామిగా వుందని ఇన్‌స్పేస్ చైర్మన్ డాక్టర్ పవన్ గోయంకా వ్యాఖ్యానించారు.

ముసాయిదా జాబితాపై 1.95 లక్షల ఫిర్యాదులు

న్యూఢిల్లీ : బీహార్‌లో విడుదల చేసిన ముసాయిదా ఓటరు జాబితాపై ఓటర్లను చేర్చడం, తొలగించడం కోసం ఇప్పటి వరకూ వ్యక్తుల నుంచి 1.95 లక్షల ఫిర్యాదుల వచ్చాయని, వీటిలో 25 వేల ఫిర్యాదులను పరిష్కరించామని ఎన్నికల కమిషన్ తెలిపింది. 1.95 లక్షల ఫిర్యాదుల్లో ఎన్ని ఫిర్యాదులు ఓటర్లను చేర్చడం కోసం వచ్చాయి, ఎన్ని ఫిర్యాదులు తొలగించడంపై వచ్చాయనే వివరాలను ఇసి వెల్లడించలేదు. గురువారం ఇసి తెలిపిన వివరాల ప్రకారం సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ 79, ఆర్‌జెడి మూడు ఫిర్యాదులు దాఖలు చేశాయి. ఫిర్యాదులు దాఖలుకు ఇంకా నాలుగు రోజులు మాత్రమే మిగిలి ఉంది. ఇంకా బిజెపి, కాంగ్రెస్ సహా ఏ జాతీయ పార్టీ ఇప్పటి వరకూ ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, ఆరోపణలు చేయలేదు. వివిధ కారణాలతో ముసాయిదా జాబితా నుంచి తొలగించిన 60 లక్షలకు పైగా ఓటర్ల పేర్లతో పోలిస్తే వచ్చిన 1.95 లక్షల ఫిర్యాదులు చాలా స్వల్పమని ఎన్నికల సంఘం అధికారి ఒకరు తెలిపారు. రాష్ట్రంలోని మొత్తం 7.24 కోట్ల మంది ఓటర్లలో 99.11 శాతం మంది ఇప్పటికే అవసరమైన పత్రాలను సమర్పించారని తెలిపారు. బీహార్‌లో ఎస్‌ఐఆర్‌లో భాగంగా ఈ నెల 1న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించారు. ఓటర్ల జాబితాలో చేర్చాలనే కోరుకునే వ్యక్తుల నుంచి ఎన్నికల కమిషన్ అడిగిన 11 పత్రాలు లేదా ఆధార్‌ను అంగీకరించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

జర్నలిస్టు అభిసార్ శర్మకు నాలుగు వారాల సుప్రీం రక్షణ

న్యూఢిల్లీ : అస్సాం పోలీసులు నమోదు చేసిన ఎఫ్‌ఐఆర్ నుంచి జర్నలిస్టు అభిసార్ శర్మకు సుప్రీంకోర్టు రక్షణ కల్పించింది. నాలుగు వారాల పాటు అరెస్టు, ముందస్తు చర్యలు తీసుకోకుండా పోలీసులను నిలువరించింది. ఈ ఎఫ్‌ఐఆర్‌పై అస్సాం హైకోర్టును ఆశ్రయించాలని సూచించింది. అస్సాం పోలీసులు తనపై సెక్షన్ 152 (దేశద్రోహం), ఇతర సెక్షన్ల కింద ఎఫ్‌ఐఆర్‌ను నమోదు చేయడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును జర్నలిస్టు శర్మ ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ ఎంఎం సుందరేష్, ఎన్ కోటీశ్వర్‌సింగ్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. పిటిషనర్ తరుపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ వాదనలు వినిపించారు. సెక్షన్ 152ను పోలీసులు యథేచ్ఛగా, ఎవరిపైనైనా ప్రయోగిస్తున్నారని తెలిపారు. దీనికి ధర్మసనం స్పందిస్తూ 'మీకు మేం నాలుగు వారాల పాటు రక్షణ కల్పిస్తున్నాం. మీరు ఈ ఎఫ్‌ఐఆర్‌కు వ్యతిరేకంగా హైకోర్టును ఆశ్రయించండి' అని తెలిపింది. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ మత రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించినందుకు అభిసార్‌పై ఆ రాష్ట్ర పోలీసులు కేసు నమోదు చేశారు. ఎబివిపి సభ్యుడు అలోక్ బారువా ఫిర్యాదు మేరకు ఈ నెల 21న ఈ కేసు నమోదైంది.

చైనా విజయోత్సవాల మిలిటరీ పరేడ్‌కు హాజరుకానున్న కిమ్, పుతిన్

బీజింగ్: సెప్టెంబర్ 3న చైనా విజయోత్సవాల మిలిటరీ పరేడ్‌కు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జాంగ్ ఉన్ హాజరుకానున్నారు. అదేరోజు బీజింగ్‌లో నిర్వహించనున్న 80వ విజయోత్సవ కార్యక్రమంలోనూ వీరిద్దరూ పాల్గొంటారు. ఈ సమావేశంలో 26మంది విదేశీ నాయకులు పాల్గొంటున్నారు. ఇటీవలికాలంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇతర దేశాలపై భారీగా సుంకాలను విధించడంతో ఇతర దేశాలనుంచి చైనా విజయోత్సవాల మిలిటరీ పరేడ్‌కు భారీగా మద్దతు లభిస్తోంది.

యుజిసి ఎల్‌ఒసిఎఫ్ ముసాయిదా కాపీలు దగ్ధం

- ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యాన వివిధ ప్రాంతాల్లో ర్యాలీలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) విడుదల చేసిన అభ్యాస ఫలితాల ఆధారిత పాఠ్య ప్రణాళిక ముసాయిదా (ఎల్‌ఒసిఎఫ్) కాపీలను ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యాన వివిధ ప్రాంతాల్లో దగ్ధం చేశారు. ఆ ముసాయిదాకు వ్యతిరేకంగా దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నిరసన ప్రదర్శనలు జరిగాయి. ఎస్‌ఎఫ్‌ఐ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం దేశవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ సెంట్రల్ విశ్వవిద్యాలయం, పాండిచ్చేరి సెంట్రల్ విశ్వవిద్యాలయం, హిమాచల్‌ప్రదేశ్ విశ్వవిద్యాలయం, కలకత్తా విశ్వవిద్యాలయం, ప్రెసిడెన్సీ విశ్వవిద్యాలయంతోపాటు దేశంలోని ప్రధాన విశ్వవిద్యాలయాలలో నిరసన ప్రదర్శనలు జరిగాయి. ఎస్‌ఎఫ్‌ఐ ప్రధాన కార్యదర్శి సృజన్ భట్టాచార్య గుజరాత్, హైదరాబాద్ సెంట్రల్ విశ్వవిద్యాలయంలో జరిగిన నిరసనల్లో పాల్గొన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ అఖిల భారత అధ్యక్షుడు ఆదర్శ్ ఎం సాజి పాండిచ్చేరి విశ్వవిద్యాలయం, పశ్చిమ బెంగాల్‌లోని కలకత్తాలో జరిగిన నిరసన ప్రదర్శనలలో పాల్గొన్నారు. యుజిసి విడుదల చేసిన ఎల్‌ఒసిఎఫ్ ముసాయిదా బిజెపి ప్రభుత్వం ప్రతిపాదించిన విధ్వంసక నూతన విద్యా విధానం (ఎన్‌ఇపి)లో పెద్ద రాజకీయాల్లో భాగమని విమర్శించారు. ఎస్‌ఎఫ్‌ఐ అశాస్త్రీయ ఎల్‌ఒసిఎఫ్, విధ్వంసక ఎన్‌ఇపిలకు వ్యతిరేకంగా నిరసనలను కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. యువతను మతతత్వంలోకి నెట్టడానికి, వారి శాస్త్రీయ దృక్పథాన్ని విచ్ఛిన్నం చేసే ఏ ప్రయత్నానికైనా దేశవ్యాప్తంగా తీవ్ర ప్రతిఘటనలు ఎదురవుతాయని స్పష్టం చేశారు. దేశంలో విద్య విధ్వంసానికి వ్యతిరేకంగా విద్యార్థి సమాజం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

తక్షణమే ఆహార నెట్‌వర్క్‌ను పునరుద్ధరించాలి

- గాజాలో యుఎన్‌డబ్ల్యుఎఫ్‌పి చీఫ్ పర్యటన
- క్షేత్రస్థాయిలో పరిస్థితుల పరిశీలన

గాజా : సుదీర్ఘంగా కొనసాగుతున్న దాడులు, హింస, ఆహారం, నీరు, ఇంధనం, మందులకు తీవ్రంగా కొరత ఏర్పడడం, ఒకచోట అంటూ స్థిర నివాసం లేకపోవడం... ఇవన్నీ కలిసి గాజాలో పరిస్థితులను అత్యంత అధ్వానమైన స్థితికి చేర్చాయి. ఆహార సరఫరాను ఇజ్రాయిల్ అడ్డుకోవడం వల్ల గాజాలో క్షామం నెలకొందని ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. ఇక అక్కడి ప్రజలు, మౌలిక వసతులు ఏవీ ఎంత మాత్రమూ సహకరించే పరిస్థితులు కనిపించడం లేదు. ఒక్కమాటలో చెప్పాలంటే గాజాలో పరిస్థితులు చాలా దారుణంగా వున్నాయి.

గాజాలోని వ్యవస్థను ఇజ్రాయిల్ ధ్వంసం చేసింది : డబ్ల్యుఎఫ్‌పి చీఫ్

మానవతా సాయం అందకుండా ఇజ్రాయిల్ ఒక పద్ధతి ప్రకారం గాజాలోని వ్యవస్థను ధ్వంసం చేస్తోందని ఐక్యరాజ్య సమితి ప్రపంచ ఆహార కార్యక్రమం (డబ్ల్యుఎఫ్‌పి) చీఫ్ సిండీ మెక్ కెయిన్ విమర్శించారు. కరువు బారిన పడిన గాజా 'బ్రేకింగ్ పాయింట్'కు వచ్చేసిందని ఆమె వ్యాఖ్యానించారు. గాజావ్యాప్తంగా గల 200 ఆహార పంపిణీ కేంద్రాలు, కమ్యూనిటీ కిచెన్‌లు, బేకరీల నెట్‌వర్క్‌ను అత్యవసరంగా పునరుద్ధరించాల్సిన ఆవశ్యకత వుందని ఆమె స్పష్టం చేశారు. ఎలాంటి పరిష్కార చర్యలు తీసుకోకుండా ఇలాగే అధ్వానంగా వదిలివేస్తే పూర్తిగా వ్యవస్థ కుప్పకూలిపోయే ప్రమాదముందని ఆమె హెచ్చరించారు. డబ్ల్యుఎఫ్‌పి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అయిన మెక్ కెయిన్ గాజాలోని ఖాన్ యూనిస్, డేర్ అల్ బాలాహ్ నగరాల్లో పర్యటించారు. పిల్లలను జీవంతో వుంచడానికి యథాశక్తి కృషి చేస్తున్న న్యూట్రిషన్ క్లినిక్‌ను ఆమె సందర్శించారు. తమ పిల్లలకు రోజుకు ఇంత తిండి పెట్టడానికి పోరాటం చేస్తున్న తల్లులతో ఆమె మాట్లాడారు. క్షేత్రస్థాయిలో అక్కడ నెలకొన్న పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. గాజా ప్రజలు, ఆ ప్రాంతం ఇక ఎంతమాత్రమూ ఈ దారుణాలను భరించే స్థితిలో లేరని మెక్ కెయిన్ పేర్కొన్నారు. ప్రజల్లో నిరాశా నిస్పృహలు పెరిగిపోయాయన్నారు. ఇక్కడ ప్రత్యక్షంగా తిరిగి కళ్లారా పరిస్థితులను చూశానని ఆమె చెప్పారు. ఆ ప్రజల ప్రాణాలు నిలబెట్టాలంటే ఈ చర్యలు తప్పనిసరని అన్నారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. గాజాలో ఐక్యరాజ్య సమితి క్షామం నెలకొందని ప్రకటించి వారం కూడా కాకమునుపే ఆమె పర్యటించారు. ఆహార సాయం పెంచాలని కోరేందుకు ఇజ్రాయిల్ ప్రధాని బెంజామిన్ నెతన్యాహుతో ఆమె భేటీ అయ్యారు. పాలస్తీనా ప్రధాని మహ్మద్ ముస్తఫాను కూడా రమల్లాలో కలిశారు. తక్షణమే కావాల్సింది కాల్పుల విరమణ అని ఆమె స్పష్టం చేశారు.

గాజాను సందర్శించిన డబ్ల్యుఎఫ్‌పి సిండీ మెక్ కయిన్

కరువు రక్కసికి మరో ఆరుగురు బలి

గత 24గంటల్లో కరువు, పోషకాహార లోపంతో మరో ఆరుగురు పాలస్తీనియన్లు మరణించారని గాజా ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. వీరిలో ఇద్దరు చిన్నారులు కూడా వున్నారు. దీంతో ఇప్పటివరకు ఆకలితో మరణించిన వారి సంఖ్య 317కి చేరగా, వారిలో 121మంది చిన్నారులే వుండడం తీవ్ర ఆందోళనకరం.

దాడుల్లో మరో 24 మంది మృతి

మరోవైపు ఇజ్రాయిల్ మారణహోమాన్ని కొనసాగిస్తోంది. గత 24గంటల్లో 24మంది చనిపోయారు. ఈ నెల ప్రారంభంలో ఇజ్రాయిల్ సైనిక పదాతిదళం చేపట్టిన ఆపరేషన్లతో గాజాలోని దక్షిణ ప్రాంతంలో ఎక్కడా సక్రమంగా నిలిచిన భవనం కనిపించడం లేదని గాజా పౌర రక్షణ దళాలు తెలిపాయి. 1500కిపైగా భవనాలు నేలమట్టమయ్యాయి.

అంతర్జాతీయ సమాజానికి సిగ్గుచేటు : కతార్

ఇజ్రాయిల్ చర్యలతో గాజాలో ఇంత తీవ్రస్థాయిలో కరువు తాండవిస్తున్నా, పరిష్కరించేందుకు ఎలాంటిచర్యలు చేపట్టకుండా చేతులు కట్టుకుని కూర్చోవడం అంతర్జాతీయ సమాజానికి సిగ్గుచేటైన విషయమని కతార్ విదేశాంగ మంత్రి షేక్ మహ్మద్ బిన్ అబ్దుల్రహ్మాన్ విమర్శించారు.

డిఎస్సీ నియామక ప్రక్రియలో గందరగోళం

(మొదటి పేజీ తరువాయి)

నమోదు చేసుకొని అర్హత కూడా సాధించారు. అయితే యూనివర్సిటీలు చేసిన పనికి అభ్యర్థులు నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొంది. డిఎస్సికి కటాఫ్ తేదీని 2025 మే 15వ తేదిగా పేర్కొన్నారు. కొన్ని యూనివర్సిటీలు ఈ కటాఫ్ తేదీ తరువాత పరీక్షలు నిర్వహించి అభ్యర్థుల జీవితాలతో ఆడుకుంటున్నాయి. గుంటూరు జిల్లా తాడికొండకు చెందిన ఉండవల్లి విజయసింహా అంబేద్కర్ యూనివర్సిటీలో బిఇడి 2022-24 విద్యాసంవత్సరం పూర్తిచేశారు. ఆ యూనివర్సిటీకి చివరి సంవత్సరం పరీక్షలను ఈ ఏడాది మేలో నిర్వహించి సర్టిఫికేట్లను జులైలో అందజేసింది.

గుంటూరు జిల్లాలో స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టోడీస్‌లో 39వ ర్యాంకు సాధించిన విజయసింహా గురువారం సర్టిఫికేట్ల వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. అయితే యూనివర్సిటీ జులైలో ఉత్తీర్ణత అని సర్టిఫికేట్ ఇవ్వడంతో అతను తన ఉద్యోగాన్ని కోల్పోయే పరిస్థితి వచ్చింది.

సెలక్షన్ లిస్ట్ విడుదల చేయాలి: పిడిఎఫ్ ఎమ్మెల్సీ గోపిమూర్తి

డిఎస్సి-2025 సెలక్షన్ జాబితా విడుదల చేయాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ బి గోపిమూర్తి డిమాండ్ చేశారు. ఆన్‌లైన్‌లో కాల్‌లెటర్లు పంపడం వల్ల అర్హత సాధించిన వారికి కాల్ లెటర్లు వెళ్లలేదని అపోహలు ఉన్నాయని తెలిపారు. వివిధ రిజర్వ్‌డ్ కేటగిరీ వారు ఓపెన్‌లో సెలెక్ట్ అయిన వారిని కూడా రిజర్వ్‌డ్ కేటగిరిలో చూపించారని అంటున్నారని తెలిపారు. కాబట్టి సెలక్షన్ లిస్ట్‌తో పాటు కేటగిరీ వారీగా కటాఫ్ మార్కులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. డిఎస్సి దరఖాస్తు చివరి తేదీ నాటికి అర్హతలు సాధించి సర్టిఫికేట్లు వచ్చిన వారికి కూడా సెలక్షన్ జాబితాలో చేర్చాలని కోరారు.

ట్రంప్ టారిఫ్‌లతో విలవిల

(మొదటి పేజీ తరువాయి)

పడిపోనుందని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ అంచనా వేసింది. రత్నాలు, ఆభరణాలపై విధించిన 50 శాతం సుంకాలతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26లో ఈ పరిశ్రమ ఆదాయం 28-30 శాతం మేర క్షీణించి 12.50 బిలియన్ డాలర్లకు పరిమితం కావొచ్చని విశ్లేషించింది. ఇంతక్రితం ఏడాది ఈ రంగం ఆదాయం 16 బిలియన్ డాలర్లుగా ఉంది. ఈ పరిశ్రమలో ఇప్పటికే తక్కువ మార్జిన్లు ఉన్నాయని.. అధిక టారిఫ్‌లు మరింత దెబ్బతీయనున్నాయని హెచ్చరించింది. భారతీయ పాలిష్డ్ డైమాండ్ పరిశ్రమ ఆదాయంలో 80 శాతం ఎగుమతుల నుంచే వస్తోందని.. అందులోనూ అమెరికా కీలక మార్కెట్‌గా ఉందని తెలిపింది.

బంగ్లాదేశ్‌తోనూ పోటీ పడలేము : ఎఇపిసి

భారత్‌పై అమెరికా మోపిన అధిక టారిఫ్‌ల వల్ల బంగ్లాదేశ్, వియత్నాం లాంటి చిన్న దేశల ఉత్పత్తులతో పోటీ పడలేని పరిస్థితి నెలకొందనిపారిశ్రామిక వేత్తల సంఘం ఎఇపిసి ఆందోళన వ్యక్తం చేసింది. తమ క్లయింట్లు ఇతర దేశాల వైపు మొగ్గు చూపుతున్నారని, ఈ పరిస్థితి చిన్న తరహా వ్యాపారాలకు ఉపాధి నష్టాలు, ఫ్యాక్టరీ మూసివేతలు, ఆర్థిక సంక్షోభానికి దారితీయవచ్చని ఎఇపిసి హెచ్చరించింది.

6 శాతం దిగువకు జిడిపి.. : నొమురా

యుఎస్ చర్యలతో భారత జిడిపి అంచనాలు మించి పడిపోనుందని ఆర్థిక సంస్థలు హెచ్చరిస్తున్నాయి.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశ జిడిపి ఏకంగా 5.8 శాతానికే పరిమితం కావొచ్చని జపాన్‌కు చెందిన ఫైనాన్సియల్ సంస్థ నొమురా విశ్లేషించింది.ఇంతక్రితం ఈ అంచనా 6.2 శాతంగా ఉంది. ఆర్‌బిఐ ఏకంగా 6.5 శాతం వృద్ధిని అంచనా వేసింది. దీంతో పోల్చితే నొమురా అంచనాలు తీవ్ర ఆందోళన కలిగించే విధంగా ఉన్నాయి.

ఉద్యోగాలపై ప్రభావం ఇలా...

అధిక టారిఫ్‌లు ఇలాగే కొనసాగితే లక్షలాది ఉద్యోగాలు ఊడిపోవచ్చని వివిధ ఏజెన్సీలు అంచనా వేశాయి. ఒక్క టెక్స్‌టైల్ రంగంలోనే లక్ష నుంచి 1.50 లక్షల ఉద్యోగాలు పోవచ్చని విశ్లేషిస్తున్నాయి. అదే జరిగితే ఆయా కుటుంబాలపై పరోక్షంగా ఆధారపడిన ఇతర రంగాలు తీవ్ర ప్రభావితం కానున్నాయి.

తెలంగాణలో వర్షబీభత్సం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలు పైఅంతస్తుల్లోకి వెళ్లి తలదాచుకున్నారు. కామారెడ్డి-హైదరాబాద్ 44వ జాతీయ రహదారి వరద తాకిడికి పలుచోట్ల కోతకు గురవడంతో హైవేపై దాదాపు 20 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. కామారెడ్డి-భిక్కనూర్ మార్గంలో పట్టాల కింద గండిపడడంతో పలు రైళ్లను రద్దు చేశారు. మరికొన్నింటిని దారి మళ్లించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సరంపల్లిలోని గిరిజన గురుకుల పాఠశాలలోకి నీరు చేరడంతో సుమారు 300 మంది విద్యార్థులను సురక్షితంగా తరలించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని నర్మాల ప్రాజెక్టు వద్ద వరదలో చిక్కుకున్న ఏడుగురు పశువుల కాపర్లను ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం, జిల్లా యంత్రాంగం సమన్వయంతో రక్షించాయి. ఎస్సారెస్పీ, కడెం ప్రాజెక్టుల నుంచి వస్తోన్న వరదతో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పొంగిపొర్లుతోంది. ఈ ప్రాజెక్టులోకి రికార్డు స్థాయిలో ఎనిమిది లక్షల క్యూసెక్కులకుపైగా ఇన్‌ఫ్లో వస్తుండగా, గేట్లు ఎత్తి అదే స్థాయిలో దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. మధ్య మానేరు, దిగువ మానేరు, ఎగువ మానేరు ప్రాజెక్టులు కూడా పూర్తి స్థాయి నీటిమట్టానికి చేరుకున్నాయి.

ప్రభుత్వం ఆదుకోవాలి : సిపిఎం

వరదల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లినందున మెదక్ జిల్లాకు వెంటనే రూ.500 కోట్ల నిధులను తక్షణ సహాయం కింద విడుదల చేయాలని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. జిల్లా కార్యదర్శి కడారి నర్సమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.అడివయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.మల్లేశం, కె.మల్లేశంతోపాటు నాయకులు దూప్‌సింగ్ తండా, పోచారం డ్యామ్, పునరావాస కేంద్రాలను సందర్శించారు. వరదల్లో కొట్టుకుపోయిన రోడ్లు, కల్వర్టులు, మునిగిన ఊర్లు, పొలాలను పరిశీలించారు. చనిపోయిన వ్యక్తుల కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ సహాయం చేయాలని, రోడ్లు, కాల్వలు, ఇళ్లు, ఇతర దెబ్బతిన్న వాటిని పునరుద్ధరించాలని, పంట నష్టపరిహారం చెల్లించాలని కోరారు.

జీవన సౌరభం

విజయం కోసం ప్రయత్నించడమే జీవితం కాకూడదు. విలువల కోసం జీవించడమే జీవిత లక్ష్యం కావాలి.

మీ కోసం

తులసి ఆకులు నీళ్లలో వేసుకొని ప్రతిరోజూ తాగుతుంటే గొంతు ఇన్ఫెక్షన్ తగ్గుతుంది.

తుంటరి పక్షులు

చంద్రవంక సీమలోన
గున్నమావి తోట ఉంది
తోటపక్క తియ్యనైన
సెలయేరు పారుతోంది

అందమైన పక్షులన్నీ
అటకిచేరుకున్నవి
కిలకిలరావాలతో
సందడెంతో చేసినవి

కోయిలమ్మ కొత్త పాట
తియ్యతియ్యగ పాడింది
చిలకమ్మ మొగ్గలేసి
కనువిందు చేసినది

గోరువంక గెంతులేసి
వయ్యారంగా నడిచింది
గువ్వపిట్ట కొమ్మపట్టి
ఊయల వలె ఊగింది

పిట్టలన్నీ సరదాగా
ఆటలెన్నో ఆడుతుండ
తుంటరి పక్షులు కొన్ని
కాయలన్నీ తెంపినవి

పచ్చిలేదు పండులేదు
కొరికి పారవేసినవి
చెట్టునున్న కాయలన్నీ
చెట్టుకింద పడినవి

మరికొన్ని పువ్వులను
ఇంకొన్ని కొమ్మలను
పట్టుబట్టి పాడుచేసి
నష్టం కలిగించినవి

అప్పుడొచ్చి తోటమాలి
ములుగర్రతో కొట్టాడు
ఏ పాపం ఎరుగని
గువ్వ నేలకొరిగింది

ఒక్కసారి పక్షులన్నీ
కెవ్వుమని అరచాయి
ఒక్క పట్టుగా ఎగిరి
తోటను వదిలెల్లాయి

తుంటరిపక్షి ఒక్కటున్నా
అందరికీ చెడ్డ పేరు
అవి చేసే పనులకు
ఆపదలు దరిచేరు

ఎప్పుడూ కాయలు తిన్నా
రైతు కోపగించలేదు.
తోటనంతా పాడుచేస్తే
ఎందుకూరుకుంటాడు?

స్నేహం చేసేటప్పుడే
మంచిచెడు చూడాలి
తప్పులు చేసేవారికి
దూరంగా మెలగాలి

- కూచిమంచి నాగేంద్ర,
91821 27880.



సరైన పదాలు రాయండి

పిల్లలూ, ఇక్కడ కొన్ని పండ్ల బొమ్మలు ఇచ్చాం. పక్కనే ఉన్న గళ్లల్లో ఆంగ్లంలో వాటిని ఏమంటారో రాయండి. క్లూ ఆధారంగా రాయాలి మరి!

నేను గీసిన బొమ్మ

మనోజ్ఞ మహాదేవి,
ఇంటర్ ప్రథమ సంవత్సరం,
శ్రీచైతన్యకాలేజీ.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

క్రీడా రాజధానిగా ఆంధ్రప్రదేశ్...

నేడు జాతీయ క్రీడా దినోత్సవం

'రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. 2029లో అమరావతిలో జాతీయ క్రీడలను నిర్వహించాలని సిఎం నారా చంద్రబాబునాయుడు ఆలోచనకు తగట్టుగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నాం. ఖేల్ ఇండియా యూత్, ఖేల్ యూనివర్శిటీ క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. 2022 నుంచి 2024 వరకూ క్రీడల నిమిత్తం ఉన్న బకాయిలు రూ.14కోట్లు చెల్లింపులు చేశాం. పెండింగ్ ప్రోత్సాహకాలు కూడా ఇచ్చేస్తున్నాం. గురువారంనాడు మరో రూ.4 కోట్లు బకాయిలు విడుదల చేశాం' ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఛైర్మన్ **అనిమిని రవినాయుడు** చెప్పారు. శుక్రవారంనాడు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఆయన ప్రజాశక్తితో సంభాషించారు. మిగతా వివరాలు ఆయన మాటల్లోనే...

రాష్ట్రంలో క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. అన్ని రకాల క్రీడలకు అవసరమైన ప్రోత్సాహం ప్రభుత్వపరంగా లభిస్తుంది. మౌలిక సదుపాయాల కల్పనతో క్రీడారంగానికి ప్రోత్సాహం అందించేందుకు పెద్దఎత్తున చర్యలు తీసుకుంటున్నాం. క్రీడాకారుల్లో నూతనోత్సాహాన్ని నింపేలా కూటమి ప్రభుత్వం రాబోయే ఐదేళ్లకు కొత్త క్రీడా విధానం రూపొందించింది. జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి దేశంలోనే ఇప్పటివరకు హరియాణా అత్యధికంగా నగదు ప్రోత్సాహకాలు అందిస్తోంది. అంతకంటే ధీటుగా ఒలింపిక్స్‌లో బంగారు పతకం సాధించిన వారికి రూ.7 కోట్ల భారీ నజరానా అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. క్రీడల్లో మెరుగైన శిక్షణ కోసం హైదరాబాద్, బెంగుళూరు వెళ్లే అవసరం లేకుండా రాష్ట్రంలోనే అకాడమీలు, శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా శాప్ చర్యలు తీసుకుంటోంది. గతంలో ఉన్న క్రీడా రిజర్వేషన్‌ను 2 నుంచి 3 శాతానికి పెంచటంతో ప్రస్తుత మెగా డిఎస్సీలో 421 మంది ఉపాధ్యాయ ఉద్యోగాలు వచ్చాయి. 40 ఏళ్లుగా నిరీక్షిస్తున్న క్రీడాకారులకు మేలు చేకూర్చేలా ఇన్సెంటివ్స్ వంటివి కూడా అందజేస్తున్నాం. క్రీడా రిజర్వేషన్ పెంచటంతో అన్ని విభాగాల్లో క్రీడాకారులకు ఉద్యోగాలు పెరుగుతున్నాయి.

స్టేడియాల నిర్మాణానికి ప్రాధాన్యం

క్రీడా రంగాన్ని గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయటంతో క్రీడాకారుల్లో నిరాశ నిస్పృహలు నెలకొన్నాయి. గతంలో టిడిపి ప్రభుత్వం హయాంలో పలు స్టేడియాలు, క్రీడా ప్రాంగణాల నిర్మాణం చేపడితే గత ప్రభుత్వం అన్ని పనులు నిలిపేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెండింగ్‌లో ఉన్న స్టేడియాలు, క్రీడా ప్రాంగణాలు, క్రీడా వికాస కేంద్రాల నిర్మాణాలను పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చేందుకు కృషిచేస్తోంది. గత ప్రభుత్వంలో నిలిచిపోయిన 35 క్రీడా వికాసకేంద్రాల పూర్తికి రూ.23 కోట్లను సిఎం నారా చంద్రబాబునాయుడు మంజూరు చేశారు. గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయటం ద్వారా యువతను ఆటల వైపు మొగ్గుచూపేలా చేస్తున్నాం. ఎన్ఆర్ఐలు, పారిశ్రామిక వేత్తలను కూడా క్రీడా ప్రాంగణాల నిర్మాణానికి ముందుకు రావాల్సిందిగా కోరుతున్నాం. 2017లో రూపొందించిన క్రీడా పాలసీ 2022లో ముగిసినా గత వైసీపీ ప్రభుత్వం కొత్త పాలసీ రూపకల్పనపై చొరవ చూపలేదు. నూతన క్రీడా పాలసీ రూపొందించాం. క్రీడా ప్రాంగణాల నిర్మాణంతో పాటు గత ఐదేళ్లలో నిర్లక్ష్యానికి గురైన వాటిని మళ్లీ నిర్వహణలోకి తీసుకొచ్చేలా కార్యాచరణతో ముందుకు సాగుతున్నాం. క్రీడలు, క్రీడాకారులకు ప్రోత్సాహాలు అందించటం ద్వారా రాష్ట్రానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు వచ్చేలా కృషిచేస్తున్నాం. తిరుపతి, అమరావతి, విశాఖ పట్టణాలను క్రీడా హబ్‌లుగా మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ మూడు ప్రాంతాల్లో అన్ని క్రీడల నిర్వహణకు సకల సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నాం. గత ప్రభుత్వం నిలిపేసిన ప్రాజెక్ట్ గాండీవ, ప్రాజెక్ట్ పాంచజన్య, ప్రాజెక్ట్ విజయ, డే బోర్డర్స్, స్పోర్ట్స్ నర్సరీస్ కార్యక్రమాలను తిరిగి పునరుద్ధరించాం. అన్ని స్టేడియాల్లో సోలార్ ప్యానళ్ల ఏర్పాటు చేసి విద్యుత్ సదుపాయం ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహిస్తున్నాం. 2019కి ముందు టీడీపీ ప్రభుత్వంలో క్రీడా అకాడమీల ఏర్పాటుకు స్థలాలు పొందిన వారితో సంప్రదిపులు జరిపి వెంటనే వాటి ఏర్పాటు పూర్తి అయ్యేలా చూస్తున్నాం.

క్రీడానగరంగా అమరావతి

అమరావతిలో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో క్రీడా నగరం (స్పోర్ట్స్ సిటీ) స్థాపించి జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఆంధ్రప్రదేశ్‌ను గమ్యస్థానంగా ప్రభుత్వం తీర్చిదిద్దనుంది. 2029 నాటికి ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో రాష్ట్రాన్ని క్రీడా రాజధాని (కేపిటల్ సిటీ)గా, క్రీడల్లో నైపుణ్యం, కొత్త ఆవిష్కరణలకు ప్రపంచంలోనే ముఖ్య కేంద్రంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కాకినాడ, గుంటూరు, విశాఖపట్నంలో కేంద్ర ప్రభుత్వం సాయంతో జాతీయ స్థాయి అత్యుత్తమ శిక్షణ కేంద్రాలను అందుబాటులోకి తేనుంది. అమరావతి, విశాఖపట్నం, తిరుపతిలో ఇండోర్; అవుట్‌డోర్ స్టేడియాలు ఏర్పాటు చేయనుంది. క్రీడా నగరంగా అమరావతిని తీర్చిదిద్దేందుకు అవసరమైన కృషిచేస్తున్నాం.

క్రీడా పాలసీలో ముఖ్యాంశాలు ఇవే...

కొత్త క్రీడా విధానం-2024-29ని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది.

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులకు దేశంలో మరే రాష్ట్రంలోనూ లేనంత భారీ నజరానాలు అందించడం. ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ప్రోత్సహించడం. రాష్ట్రం నుంచి ప్రపంచ స్థాయి క్రీడాకారుల తయారీకి అత్యాధునిక శిక్షణ అందించడం. మౌలిక సదుపాయాలు కల్పించటమే లక్ష్యం. ఆంధ్రప్రదేశ్ వేదికగా అంతర్జాతీయ, జాతీయ క్రీడా పోటీలు పెద్దఎత్తున నిర్వహించి ప్రపంచ దృష్టిని ఆకర్షించడం. అందరికీ ఆటలు నిర్వహించడంతోపాటు ప్రజల్లో క్రీడలపై ఆసక్తి పెంచి వారి జీవనశైలిలో మార్పు తీసుకురావడం.

ఒలింపిక్స్‌లో పతకాలు సాధిస్తే రూ.7 కోట్లు

ఒలింపిక్స్ క్రీడల్లో పతకాలు సాధించిన వారికి గరిష్ఠంగా రూ.7 కోట్లు, కనిష్ఠంగా రూ.3 కోట్లు. పోటీల్లో పాల్గొన్నవారికి రూ.15 లక్షలు.

ఆసియా క్రీడల్లో పతకాలు సాధిస్తే గరిష్ఠంగా రూ.4 కోట్లు, కనిష్ఠంగా రూ.కోటి. పోటీల్లో పాల్గొన్న వారికి రూ.10 లక్షలు.

నాలుగేళ్లకోసారి నిర్వహించే కామన్‌వెల్త్ క్రీడల్లో పాల్గొని పతకాలు సాధిస్తే గరిష్ఠంగా రూ.50 లక్షలు, కనిష్ఠంగా రూ.25 లక్షలు. పోటీల్లో పాల్గొంటే రూ.5 లక్షలు.

భారత ఒలింపిక్ అసోసియేషన్, అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ, కామన్‌వెల్త్ క్రీడా సమాఖ్య.. ఇలా ప్రఖ్యాత క్రీడా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే పోటీల్లో పతకాలు సాధిస్తే ప్రభుత్వశాఖల్లో గ్రూప్ - 1, 2, 3 స్థాయి ఉద్యోగాలు. ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉద్యోగ నియామకాల్లో ఇప్పటివరకు ఉన్న రిజర్వేషన్ 2 నుంచి 3 శాతానికి పెంపు.

- జాతీయ, సౌత్ జోన్ క్రీడల్లో ఆడే ఆటగాళ్లకు స్లీపర్ క్లాస్ రైలు టిక్కెట్ లేదా నాన్ ఎసి బస్ టిక్కెట్ ఛార్జీలు ప్రయాణపు భత్యం.
- టోర్నమెంట్ నిర్వహించే సంస్థ ఆహార ఏర్పాట్లు చేయకపోతే.. మ్యాచ్ జరిగే ముందు రోజు నుంచి రూ.400 చొప్పున అందిస్తారు. కిట్ అలవెన్స్‌గా సీనియర్లకు రూ.5000, జూనియర్లు, సబ్ జూనియర్లకు రూ.3000

జాతీయ స్థాయి ఆటల్లో శిక్షణ శిబిరాలకు 14 రోజుల నుంచి 21 రోజులు వెళ్లినప్పుడు స్లీపర్ క్లాస్ రైలు టిక్కెట్, నాన్ ఎసి బస్ టికెట్ల ఛార్జీలను ప్రయాణపు భత్యం. శిక్షణ కాలంలో రోజుకు రూ.400 చొప్పున చెల్లింపు.క్యాంపు సమయం మొత్తానికి కలిపి రూ.500 వైద్య ఖర్చులు.

సంభాషణ :యడవల్లి శ్రీనివాసరావు

మీ సమస్యలేంటి?

పత్రాలు సమర్పించండి : తెలంగాణా సిఎం నుంచి కార్మికులకు వర్తమానం

తెలుగు సినిమా పరిశ్రమ (టిఎఫ్ఐ)లో పనిచేస్తున్న కార్మికులతో తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి త్వరలో భేటీ కానున్నారు. ఇప్పటికే నిర్మాతల మండలి ప్రతినిధులు ఇటీవల రేవంత్‌ను స్వయంగా కలిసిన విషయం తెలిసిందే. ఇదే సమయంలో త్వరలో వర్కర్లతో కూడా భేటీ అవుతానని నిర్మాతలతో సిఎం రేవంత్ తెలిపారు. ఈనెల 4 నుంచి 21వ తేదీ వరకూ 19 రోజులపాటు తెలుగు ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చిత్ర పరిశ్రమలోని 24 క్రాఫ్ట్‌ల పరిధిలో పనిచేసే కార్మికులు 30 శాతం వేతన అగ్రిమెంట్ కోసం ఆందోళనలు చేపట్టారు. సిఎం రేవంత్, తెలంగాణా కార్మికశాఖ జోక్యంతో నిర్మాతలు-కార్మిక నేతలతో సంయుక్త సమావేశం ఏర్పాటుచేసి ఈనెల 21న 30 శాతం వేతన సవరణకు బదులుగా 22.5 శాతం ఇచ్చేందుకు అంగీకారం కుదిరిన విషయం విదితమే. కార్మికుల పక్షాన ఫెడరేషన్ నేతలు దానికి ఒప్పుకోకపోతే మిగిలిన పెండింగ్ అంశాలపై త్వరలో కమిటీ ఏర్పాటుచేసి సామరస్యంగా పరిష్కరిస్తామని కార్మికశాఖ అసిస్టెంట్ కమిషనర్ గంగాధర్ హామీ ఇచ్చారు. ఇప్పటికే కమిటీ కూర్పుకు కసరత్తు జరుగుతోంది. దానిలో భాగంగా తెలంగాణా ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వర్కర్స్ నుంచి ప్రాతినిధ్యం వహించే 13 సంఘాల నాయకులు, ఫెడరేషన్ నేతలకు వర్తమానం వచ్చింది. 'మీ మీ సంఘాల పరిధిలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు ఏమిటి?. పరిష్కారానికి ఏవేమీ చేయాలి? మార్గాలు ఏమేమి ఉన్నాయి?. నిర్మాతల నుంచి మీరేమీ కోరుకుంటున్నారు? అగ్రిమెంట్ ప్రకారం మీకెంత వేతనాలు రావాలి. ఎంత వస్తున్నాయి. పెంచిన మొత్తాలు అంగీకారమేనా? అంటూ లేఖలో ఉంది. 'మీ సమస్యలు-పరిష్కారాలు ఎలా? అనేది తెలియజేయండి' అంటూ సిఎంఒ కార్యాలయం నుంచి వర్తమానం అందటంతో కార్మిక నేతలంతా సమాధానాలు పంపే క్రమంలో బిజిబిజీగా ఉన్నారు. కార్మిక నేతల నుంచి వర్తమానాలు స్వీకరించిన తర్వాత అపాయింట్‌మెంట్‌ను సిఎం రేవంత్ ఇస్తారు.

'టూరిస్ట్ ఫ్యామిలీ' దర్శకుడు హీరోగా..

'టూరిస్ట్ ఫ్యామిలీ' దర్శకుడు అభిషన్ జీవింత్ హీరోగా నటించబోతున్నారు. రజనీకాంత్ కుమార్తె సౌందర్య ఈ సినిమాను ప్రారంభించారు. జియోన్ ఫిలిమ్స్, ఎం.ఆర్.పి. ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి ఆమె ఈ సినిమా నిర్మిస్తున్నారు. అనస్వర రాజన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. 'టూరిస్ట్ ఫ్యామిలీ'కి దర్శకత్వ శాఖలో పనిచేసిన మదన్ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. సీన్ రోల్డన్ ఈ మూవీకి సంగీతం అందిస్తున్నారు.

ఆస్కార్ రేసులో పా. రంజిత్ చిత్రం

తమిళ దర్శకుడు, నిర్మాత పా. రంజిత్ సహ నిర్మాతగా వ్యవహరించిన 'పాపా బుకా' చిత్రం ఆస్కార్‌కి నామినేట్ అయ్యింది. ఈ సినిమాను మూడు జాతీయ అవార్డులు అందుకున్న మలయాళ దర్శకుడు బిజుకుమార్ తెరకెక్కించారు. అక్షయ్ కుమార్ పరిజా, ప్రకాశ్ బరే, నోయెలెన్ తౌలాతో కలిసి పా. రంజిత్ నిర్మించారు. పపువా న్యూ గినీ అనే దేశం స్వాతంత్ర్యం పొంది 50 సంవత్సరాలు అయ్యింది. ఆ దేశం నుండి ఆస్కార్‌కు ఎంపికైన సినిమా ఇదే! ఈ చిత్రం ఫీచర్ ఫిల్మ్ కేటగిరిలో చోటు దక్కించుకున్న విషయాన్ని తెలియచేస్తూ పా. రంజిత్ హర్షం వ్యక్తం చేశారు. రెండో ప్రపంచ యుద్ధంలో పపువా న్యూ గినీలో పోరాడిన భారతీయ సైనికుల గురించి తీసిన సినిమా ఇది. ఇందులో ఆ దేశ నటీనటులతో పాటు భారతీయులైన రీతాభరి చక్రవర్తి, ప్రకాశ్ బరే కూడా నటించారు. ఈ మూవీ సెప్టెంబర్ 19న విడుదల కాబోతోంది.

'మిరాయ్' ట్రైలర్ విడుదల

తేజ సజ్జా ప్రధాన పాత్రలో కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో 'మిరాయ్' చిత్రం తెరకెక్కుతోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థపై టీజీ విశ్వ ప్రసాద్ పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమా భారీగా నిర్మిస్తున్నారు. దాదాపు 8 భాషల్లో 2డీ, 3డీ ఫార్మాట్లలో సెప్టెంబర్ 12న ఈ సినిమాను విడుదల చేస్తున్నారు. తాజాగా గురువారం ఈ సినిమా ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. మంచు మనోజ్, రితికా నాయక్, శ్రియా శరన్, జగపతిబాబు కీలకపాత్రల్లో కనిపించనున్నారు.

విశాఖలో కబడ్డీ కూత

నేటినుంచి ప్రొ కబడ్డీ సీజన్-12 ప్రారంభం
తెలుగు టైటాన్స్ × తమిళ్ తలైవాస్ మధ్య తొలి మ్యాచ్

విశాఖపట్నం: ప్రొ కబడ్డీ లీగ్(పికెఎల్)-2025 సీజన్‌కు రంగం సిద్ధమైంది. విశాఖ వేదికగా తొలిసారి కబడ్డీ పోటీలు జరగనుండగా.. జాతీయ క్రీడా దినోత్సవం (ఆగస్టు 29) రోజే ఈ పోటీలు మన రాష్ట్రంలో జరగడం మరో విశేషం. 12 జట్ల మధ్య సరికొత్త ఫార్మాట్‌లో పికెఎల్ టైటిల్ సంగ్రామం జరగనుంది. ఈవెంట్‌కు అన్నీ ఏర్పాట్లు పూర్తయ్యాయి. 12వ సీజన్ ప్రారంభానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తదితరులు హాజరుకానున్నారు. శుక్రవారం ఆరంభ మ్యాచ్‌లో తమిళ్ తలైవాస్‌తో తెలుగు టైటాన్స్ ఢీ కొట్టనుంది. రెండో మ్యాచ్‌లో బెంగళూరు బుల్స్, పుణెరి పల్టాన్ జట్లు పోటీపడనున్నాయి. ఈ మ్యాచ్‌లు విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్‌లో జరగనున్నాయి. క్రీడాదినోత్సవం రోజు ఈ పోటీలు ప్రారంభం కానుండడంతో ఎక్కువమంది క్రీడాకారులు, అభిమానులు హాజరుకానున్నారు. గురువారం జరిగిన టైటిల్ ఆవిష్కరణ ఈ కార్యక్రమానికి మషాల్ స్పోర్ట్స్ బిజినెస్ హెడ్, ప్రొ కబడ్డీ లీగ్ ఛైర్మన్ అనుపమ్ గోస్వామి, తెలుగు టైటాన్స్ కెప్టెన్ విజయ్ మాలిక్, తమిళ్ తలైవాస్ కెప్టెన్ పవన్ సెహ్రావత్ సహా మొత్తం 12 జట్ల కెప్టెన్లు హాజరయ్యారు. అనుపమ్ గోస్వామి మాట్లాడుతూ.. 'మరో సీజన్‌తో తిరిగి రావడం మాకు చాలా ఆనందంగా ఉంది. అభిమానులను ఆటకు మరింత చేరువ చేసేలా రూపొందించిన సరికొత్త ఫార్మాట్‌తో తిరిగి వస్తున్నాం. ప్రతి మ్యాచ్‌కు ప్రాధాన్యం పెరగడంతో ఈ సీజన్‌లో పోటీ తీవ్రత అధికం కానుంది. విరామం తర్వాత అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న వైజాగ్‌కు లీగ్ తిరిగి రావడం సంతోషంగా ఉంది' అని తెలిపారు.

విశాఖలో జరిగే కబడ్డీ పోటీల షెడ్యూల్..

ఆగస్టు 29(శుక్ర) :	తెలుగు టైటాన్స్ × తమిళ్ తలైవాస్	రా.8.00గంIIలకు
	బెంగళూరు బుల్స్ × పుణేరి పల్టన్స్	రా.9.00గంIIలకు
30(శని) :	తెలుగు టైటాన్స్ × యుపి యోధా	రా.8.00గంIIలకు
	యు ముంబ × గుజరాత్ జెయింట్స్	రా.9.00గంIIలకు
31(ఆది) :	తమిళ్ తలైవాస్ × యు ముంబ	రా.8.00గంIIలకు
	బెంగాల్ వారియర్స్ × హర్యానా స్టీలర్స్	రా.8.00గంIIలకు
సెప్టెంబర్ 1:	పట్న పైరెట్స్ × యుపి యోధాస్	రా.8.00గంIIలకు
	పుణేరి పల్టన్స్ × గుజరాత్ జెయింట్స్	రా.9.00గంIIలకు
2(మంగళ) :	దబాంగ్ ఢిల్లీ × బెంగళూరు బుల్స్	రా.8.00గంIIలకు
	జైపూర్ పింక్‌ప్యాంథర్స్ క్ష్మీ పట్నా పైరెట్స్	రా.9.00గంIIలకు
3(బుధ) :	పుణేరి పల్టన్స్ × బెంగాల్ వారియర్స్	రా.8.00గంIIలకు
	హర్యానా స్టీలర్స్ × యు ముంబ	రా.9.00గంIIలకు
4(గురు) :	జైపూర్ పింక్ ప్యాంథర్స్ × తెలుగు టైటాన్స్	రా.8.00గంIIలకు
	పుణేరి పల్టన్స్ × దబాంగ్ ఢిల్ల	రా.9.00గంIIలకు
5(శుక్ర) :	యు ముంబ × బెంగళూరు బుల్స్	రా.8.00గంIIలకు
	హర్యానా స్టీలర్స్ × యుపి యోధాస్	రా.9.00గంIIలకు
6(శని) :	పట్నా పైరెట్స్ × బెంగళూరు బుల్స్	రా.8.00గంIIలకు
	తమిళ్ తైలవాస్ × గుజరాత్ జెయింట్స్	రా.9.00గంIIలకు
7(ఆది) :	బెంగాల్ వారియర్స్ × తెలుగు టైటాన్స్	రా.8.00గంIIలకు
	దబాంగ్ ఢిల్లీ × జైపూర్ పింక్ ప్యాంథర్స్	రా.8.00గంIIలకు
8(సోమ) :	హర్యానా స్టీలర్స్ × బెంగళూరు బుల్స్	రా.8.00గంIIలకు
	పుణేరి పల్టన్స్ × పట్నా పైరెట్స్	రా.9.00గంIIలకు
9(మంగళ) :	దబాంగ్ ఢిల్లీ క్ష్మీ బెంగాల్ వారియర్స్	రా.8.00గంIIలకు
	గుజరాత్ జెయింట్స్ × జైపూర్ పింక్ ప్యాంథర్స్	రా.9.00గంIIలకు
10(బుధ):	యు ముంబ × తెలుగు టైటాన్స్	రా.8.00గంIIలకు
	యుపి యోధాస్ × పుణేరి పల్టన్స్	రా.9.00గంIIలకు
11(గురు) :	యు ముంబ × పట్నా పైరెట్స్	రా.8.00గంIIలకు
	దబాంగ్ ఢిల్లీ × గుజరాత్ జెయింట్స్	రా.9.00గంIIలకు

సింధు సంచలనం

రెండో ర్యాంకర్‌కు ఝలక్
బిడబ్ల్యుఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్

పారిస్: బిడబ్ల్యుఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో పివి సింధు సంచలనం నమోదు చేసింది. ఏకంగా 2వ ర్యాంకర్‌కు ఝలక్ ఇచ్చి క్వార్టర్‌ఫైనల్లోకి దూసుకెళ్లింది. తొలి రెండు రౌండ్లలో పోరాడి గెలుపొందిన తెలుగు తేజం ఈసారి రెండోసీడ్‌ను అలవోకగా చిత్తు చేసింది. గురువారం జరిగిన ప్రి క్వార్టర్‌ఫైనల్లో సింధు 21-19, 21-15తో కేవలం 48నిమిషాల్లోనే చైనాకు చెందిన వాంగ్-జి-యుని మట్టికరిపించి క్వార్టర్ ఫైనల్లో అడుగుపెట్టింది. మాజీ ఛాంపియన్ అయిన సింధు బీడబ్ల్యూఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో జోరు చూపిస్తోంది. తొలి రౌండ్‌లో బల్గేరియాకు చెందిన కలోయనా నల్బంతోవాను ఓడించిన సింధు ఆ తర్వాతి రౌండ్‌లో మలేషియా షట్లర్ కరుపథెవన్‌ను ఇంటికి పంపింది. కీలకమైన ప్రీ క్వార్టర్స్‌లోనూ చెలరేగిన భారత స్టార్ రెండో సీడ్ వాంగ్ జీకి షాకిచ్చింది. ఇక మిక్స్‌డ్ డబుల్స్‌లో ధృవ్ కపిల, తానీసా కాస్ట్రో జంట కూడా క్వార్టర్‌ఫైనల్లోకి దూసుకెళ్లింది. గురువారం జరిగిన మూడుసెట్ల హోరాహోరీ పోరులో ధృవ్ కపిల-తానీసా 19-21, 21-12, 21-15తో హాంకాంగ్ జంటను చిత్తుచేసింది. ఇక పురుషుల డబుల్స్‌లో 9వ సీడ్ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జంట 6వ సీడ్ చైనా జంటతో ప్రి క్వార్టర్స్‌లో తలపడాల్సి ఉంది.

మూడోరౌండ్‌కు అల్కరాజ్, షెల్టన్

యుఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ

న్యూయార్క్: యుఎస్ ఓపెన్ పురుషుల సింగిల్స్‌లో స్పెయిన్ యువ సంచలనం, 2వ సీడ్ కార్లోస్ అల్కరాజ్ హవా కొనసాగుతోంది. గురువారం జరిగిన రెండోరౌండ్ పోటీలో అల్కరాజ్ 6-1, 6-0, 6-3తో వరుససెట్లలో అన్‌సీడెడ్, ఇటలీకి చెందిన బెలూచిని చిత్తుచేశాడు. ఇక 6వ సీట్ అమెరికాకు చెందిన షెల్టన్ 6-4, 6-2, 6-4తో స్పెయిన్‌కు చెందిన కారెనోను ఓడించాడు. ఇక ఐదుసెట్ల హోరాహోరీ పోరులో డెన్మార్క్‌కు చెందిన 11వ సీడ్ రూనే అనూహ్యంగా ఓటమిపాలయ్యాడు. హోరాహోరీగా సాగిన ఈ గేమ్‌లో రూనే 6-7(5-7), 6-2, 3-6, 6-4, 5-7తో అన్‌సీడెడ్, జర్మనీకి చెందిన స్ట్రఫ్ చేతిలో పరాజయాన్ని చవిచూశాడు. ఇక 16వ సీడ్ మెన్సిక్ 7-6(7-2), 6-7(5-7), 6-3, 4-6, 6-7(7-10)తో బ్లాంచే(ఫ్రాన్స్) చేతిలో ఓడాడు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68